అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 29-7-2023

సంపుటి : 9 | సంచిక : 209 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు వెల : 6.50



ముదిగొండ వీరులారా..! పోరాడే జెండాలో తారలారా..!

భూపోరాట అమరుల 16వ వర్ధంతి

వివరాలు 6లో..



ఉగ్ర గోదావరి



కన్నీళ్లు...

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు పెనువిషాదాన్ని మిగిల్చాయి.. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. వేలాది మంది పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారు. వరదల్లో చిక్కుకున్న వారిలో పలువురి ఆచూకీ తెలియటం లేదు. వారి కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ ప్రత్యేక బృందాలు, పోలీసులు, అధికారులు గాలిస్తున్నారు. వరదలతో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 17 మంది మృతిచెందినట్టు అధికారిక సమాచారం. ములుగు జిల్లాలో 8 మంది, హనుమకొండ, ఉమ్మడి ఖమ్మంలో ముగ్గురు చొప్పున, మహబూబాబాద్‌లో ఇద్దరు, భూపాలపల్లి జిల్లాలో ఒకరు చనిపోయారని అధికారులు తెలిపారు. 9 మంది గల్లంతయ్యారు. అయితే, శుక్రవారం వర్షం తగ్గినా.. వరద ముప్పు మాత్రం ఇంకా తొలగిపోలేదు.. అనేక గ్రామాలు, పట్టణాలు నీటిలోనే ఉన్నాయి. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల నుంచి ప్రవాహం కొనసాగుతోంది. ఇండ్లు మునిగి సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలు కన్నీటిపర్యంతమ వుతున్నారు. రోడ్లన్నీ ధ్వంసమయ్యాయి. మొరంచపల్లి వాసుల కన్నీటి రోదన తీర్చేవారే లేకపోయారు. నిజామాబాద్ జిల్లాలో పంట పొలాల్లో పెద్దఎత్తున ఇసుక మేటలు వేసింది. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నేతలు, కార్యకర్తలు వరద ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వరద బీభత్సానికి 17 మంది మృతి
9 మంది గల్లంతు

- వర్షం తగ్గినా.. వీడని వరద ముప్పు
- పెను విషాదాన్ని, నష్టాన్ని మిగిల్చిన వర్షాలు
- ఇంకా నీటిలోనే పలు గ్రామాలు, పట్టణాలు
- నిరాశ్రయులైన వేలాది మంది
- 52 అడుగులకు చేరిన గోదావరి
- ఇసుక మేటలతో నిండిన పంట పొలాలు
- అధికారులు, ప్రజాప్రతినిధుల పరిశీలన
- కేంద్రబృందం కడెం ప్రాజెక్టు పరిశీలన

నవతెలంగాణ- విలేకరులు

మంచిర్యాల జిల్లాలో గోదావరిపై నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో మంచిర్యాల పట్టణం జలదిగ్బంధనంలో చిక్కుకుంది. పలు కాలనీలు నీట మునిగాయి. 48గేట్లు తెరవడంతో జిల్లా కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు జలమయయ్యాయి. నదీ సమీపంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రం నీట మునిగింది. మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు రాంనగర్, ఎన్టీఆర్‌కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను నిలదీశారు. కుమురంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని తుంపల్లి మొరంవాగులో జారిపడిన పడిన బాలుడు కౌశిక్(11)ను రక్షించే క్రమంలో నీటిలో దిగిన గారె మోహన్(40) కూడా గల్లంతయ్యారు. వారిద్దరి కోసం గ్రామస్తులు గాలిస్తున్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని పస్తాల గ్రామం జలదిగ్బంధమైంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం రాత్రి ఏడు గంటలకు 52 అడుగులకు చేరుకుంది. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ప్రవాహం పెరగటంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 13,61,708 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ 20 గేట్లను పైకి ఎత్తి 22714 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పాల్వంచ మండంలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ గేట్లను మూసేశారు. దుమ్ముగూడెంలో పునరావస కేంద్రాలను సీపీఐ(ఎం) మండల నాయకులు పరిశీలించారు. టేకులపల్లిలో ప్రెగల్లపాడు, తూర్పుగూడెం బ్రిడ్జిపై నుంచి రాకపోకలు బంద్ చేశారు. బూర్గంపాడులో పునరావాస కేంద్రాలను విప్‌...3లో

హైదరాబాద్ జంట జలాశయాలకు వరద

హైదరాబాద్ జంట జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జలమండలి అధికారులు 8 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి 2,750 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి వదులుతున్నారు. ఉస్మాన్‌సాగర్ (గండిపేట్) రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1788.10 అడుగులు ఉంది. ఉస్మాన్‌సాగర్ నుంచి నీటిని వదులుతుండటంతో ముసారంబాగ్ బ్రిడ్జి వద్ద మూసీ వరద ఉధృంగా ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

తీరని 'మొరంచపల్లి' రోదన..

- మేమెట్లా బతికేదని కన్నీరు మున్నీరు 3లో..
- సర్వం కోల్పోయి దీనావస్థలో గ్రామస్థులు

ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు

31న మంత్రి వర్గ సమావేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఆగస్టు 3 నుంచి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఈ నెల 31న (సోమవారం) మధ్యాహ్నం 2గంటల నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి వర్గ సమావేశాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. దాదాపు 40 నుంచి 50 అంశాల మీద రాష్ట్ర మంత్రి వర్గం చర్చించనున్నది. భారీ నుంచి ...13లో



చర్చ లేదు...ఓటింగ్ లేదు

అరగంటలో మూడు బిల్లులు ఆమోదం

- ఇది రాజ్యాంగ, చట్ట విరుద్ధం : లోక్‌సభలో ప్రతిపక్షాలు
- ఉభయసభల్లో విపక్షాల ఆందోళన



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్‌లో నిమిషాల్లోనే బిల్లులు ఆమోదించారు. బిల్లులపై ఎటువంటి చర్చ , ఓటింగ్ లేకుండానే లోక్‌సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే మూడు బిల్లులను ఆమోదించారు. శుక్రవారం అరగంటలోనే ఈ బిల్లులు సభ ముందుకు తీసుకురావడం ఆమోదించుకోవడం జరిగిపోయింది. ఇది రాజ్యాంగ వ్యతిరేకం, చట్ట విరుద్ధమనే ప్రతిపక్షాల విమర్శలు, ప్రతిపక్షాల ఆందోళనలతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది.లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళనను చేపట్టాయి. ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ 1978 మే 10న పెట్టిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ అనుమతించిన వెంటనే చర్చ జరిగిందని గుర్తు చేశారు. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి బదులిస్తూ అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, పది రోజుల్లో అవిశ్వాసంపై ఎప్పుడైనా చర్చించవచ్చన్నారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల ఎంపీలు తమ నినాదాలను హోరెత్తించడంతో సభ ప్రారంభమైన నాలుగు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన కొనసాగించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లును చర్చకు పెట్టారు. కేవలం ఇద్దరు (బీజేపీ, వైసీపీ) ఎంపీలు మాత్రమే మాట్లాడిన తరువాత, కేంద్ర మంత్రి సమాధానం ఇవ్వడం, బిల్లు ఆమోదించినట్టు ప్యానల్ స్పీకర్ రాజేంద్ర అగర్వాల్ ప్రకటించడం నిమిషాల్లోనే జరిగి పోయింది. అనంతరం కేంద్ర మంత్రి మనుసుఖ్ మాండవీయా నేషనల్ నర్సింగ్ అండ్ ...13లో

బీజేపీ దేశానికే ప్రమాదం

మతోన్మాద శక్తులను తరిమికొట్టండి

- మణిపూర్ ఘటన అమానుషం
- వరద బాధిత రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



నవతెలంగాణ-జనగామ

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండటం దేశానికే ప్రమాదకరమని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే ఏసీ రెడ్డి నర్సింహారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభకు హాజరైన బీవీ రాఘవులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అత్యంత దుర్మార్గమైన మణిపూర్ ఘటనకు బీజేపీనే బాధ్యత వహించి, ఆ రాష్ట్ర సీఎంను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, పార్లమెంటు సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని విమర్శించారు. మణిపూర్‌లో హిందూత్వం పేరుతో బీజేపీ గిరిజన తెగల మధ్య ఘర్షణలు ...13లో

వెయ్యి గ్రామాల్లో గంగదేవిపల్లి మోడల్

గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌లోనే సచివాలయం, కొత్త కలెక్టరేట్లు

- ఐజీబీసీ సమావేశంలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని వెయ్యి గ్రామాల్లో గంగదేవిపల్లి గ్రీన్ మోడల్ అమలు చేస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు. దేశంలో మొట్టమొదటి గ్రీన్ బిల్డింగ్, గ్రీన్‌హోమ్, గ్రీన్ ఎయిర్‌పోర్టు లాంటివి తెలంగాణకు గర్వకారణమని అన్నారు. రాష్ట్ర సచివాలయం, జిల్లా కలెక్టరేట్లను గ్రీన్ బిల్డింగ్ ...13లో

పీఆర్సీ కమిటీకి వేళాయే?

ఈసారి ఐఆర్ ప్రకటించే అవకాశం

- ఎన్నికల తర్వాతే ఫిట్‌మెంట్
- పకడ్బందీగా ఈహెచ్‌ఎస్ అమలు
- ప్రభుత్వ సమాలోచన
- 31న మంత్రివర్గంపై ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆశలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కమిటీని త్వరలోనే ఏర్పాటు చేసే అవకాశమున్నది. ఇందుకోసం సీనియర్ ఐఏఎస్ అధికారులు, మాజీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇప్పటికే పలువురి పేర్లను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. అయితే నవంబర్ లేదా డిసెంబర్‌లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. పీఆర్సీ కమిటీ వేసినా నివేదిక రావడానికి ఆలస్యమవుతుంది. దీంతో ఈసారి మధ్యంతర భృతి (ఐఆర్) ఇవ్వాలని ప్రభుత్వం సమాలోచన చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. అంటే 2018 తెలంగాణ మొదటి పీఆర్సీలో ఐఆర్ ప్రకటించకుండానే నేరుగా ప్రభుత్వం ఫిట్‌మెంట్‌ను అమలు చేసింది. ఇప్పుడు అలా కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో ఉన్న అసంతృప్తిని పోగొట్టే చర్యలకు పూనుకుంటున్నది. అందులో భాగంగానే ఐఆర్ ప్రకటించి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నది. ఐఆర్ ఎంత ఇస్తే, ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందన్న లెక్కలను ఆర్థిక శాఖ అధికారులు ఇప్పటికే రూపొందించినట్టు ...6లో

ఆగస్టు 25,26 తేదీల్లో ఇండియా కూటమి భేటీ

ముంబయి వేదికగా సమావేశం

వివరాలు 13లో..

కృత్రిమ మేధతో మహిళా ఉద్యోగులకే ప్రమాదం

మెకెన్సీ అండ్ కో రిపోర్ట్ 13లో..

ఉపాధి నిధుల కోతపై అభ్యంతరం

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పార్లమెంటరీ ప్యానెల్

వివరాలు 13లో..



ఏదైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తాం. కోర్టు పూర్వాపరాలు అన్నీ పరిశీలించాక తీర్పును వెలువరించి, దానికి కట్టుబడి ఉండాలని ఆదేశిస్తుంది. దానిపై కక్షిదారుడు బహుసంతోషంగా ఉంటాడు. తనకు న్యాయం జరిగిందని సంబురపడతాడు. కానీ ఆ కోర్టు తీర్పును సదరు సంస్థ అమలు చేయకుండా తాత్సారం చేస్తుంటే, ఆ తీర్పు కాపీని పట్టుకొని యాజమాన్యం చుట్టూ కాళ్లరిగేలా తిరగడం, అప్పటికీ పరిష్కారం కాకుంటే కోర్టు ధిక్కరణ వ్యాజ్యం వేయడం మినహా కక్షిదారుడికి మరో మార్గం లేదు.

కోర్టు ఆర్డర్లా...ఐతే ఏంటి?

న్యాయస్థానాల ప్రతిష్టను దిగజారుస్తున్న ఆర్టీసీ యాజమాన్యం


- మంత్రివర్గమన్నా నిర్ణయం తీసుకుంటుందా?

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాలయాపనే లక్ష్యంగా పెట్టుకున్న యాజమాన్యానికి బాధితుల కష్టాలేవీ పట్టవు. ఈ కోర్టు కాకుంటే, పై కోర్టుకు వెళ్తాం అనే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే, ఇక న్యాయస్థానాల ఆదేశాలకు విలువెక్కడ? ఈ లక్షణాలన్నీ టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యానికి అక్షరాలా వర్తిస్తాయి. ఇక్కడ కక్షిదారులు, బాధితులు ఆర్టీసీ కార్మికులు. సహజంగా ఏ సంస్థ అయినా తమ కార్మికులు సంతోషంగా ఉంటే, మరింత మెరుగైన ఫలితాలు రాబడతారనే విశ్వాసంతో ఉంటాయి. కానీ టీఎస్‌ఆర్టీసీ యాజమాన్య తీరు అందుకు పూర్తి భిన్నం. కార్మికుల్ని ఎంత కాల్చుకుతింటే...వాళ్లంతట వాళ్లు సంస్థను వదిలేసి వెళ్లిపోతే, తమకు అంత లాభం అన్న రీతిలో ఆర్టీసీ యాజమాన్యం వ్యవహరిస్తున్నది. అప్పనంగా ప్రభుత్వ ప్రజా రవాణా వ్యవస్థను ప్రయివేటుకు అప్పగించి, చేతులు దులుపుకోవాలని భావిస్తున్నది. ఆర్టీసీ విషయంలో ప్రభుత్వ మౌఖిక ఆదేశాలు, యాజమాన్య చర్యలు దీన్ని బలపరుస్తూనే ఉన్నాయి.

సీసీఎస్ విషయంలో...

కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం చివరకు వారి కష్టార్జితాన్ని కూడా దోపిడీ చేసేసింది. టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ క్రెడిట్ కో అపరేటివ్ సొసైటీ (సీసీఎస్) పూర్తిగా కార్మికులకు సంబంధించిన రుణ పరపతి సంస్థ. కార్మికుల జీతంలో నుంచి సొసైటీ సొమ్మును కట్ చేసి ఏ నెలకు ఆ నెల ఆ మొత్తాన్ని సీసీఎస్‌కు ఆర్టీసీ యాజమాన్యం అందించాలి. ఈ విధంగా ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల వేతనాల్లోంచి ప్రతినెలా రూ.18 కోట్లు కట్ చేస్తున్నది. రెండేండ్లుగా ఇలా కట్ చేసిన సొమ్మును సీసీఎస్‌కు చెల్లించకుండా, సొంతానికి వాడేసుకుంది. ఫలితంగా ఇప్పుడు సీసీఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా ...6లో



నవతెలంగాణ

ఏపీ విద్యార్థులకు 15శాతం కోటా రద్దు చేయండి

- వైద్యారోగ్యశాఖ మంత్రికి జూడా విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పీజీ కౌన్సెలింగ్ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఇచ్చే 15శాతం కోటాను రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్(టీజూడా) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును శుక్రవారం కలిసి విన్నవించింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వం తెలంగాణ విద్యార్థులకు 15శాతం కోటాను రద్దుచేస్తూ ఉత్తర్వులను జారీచేసిందని, అదే తరహాలో తెలంగాణలోనూ 2 జూన్ 2014 వరకు అందుబాటులో ఉన్న పీజీ సీట్లకే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకుంటే 200 పీజీ సీట్లు రాష్ట్రం విద్యార్థులకు దక్కుతాయని తెలిపింది. ఈ విషయంపై వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీతో మాట్లాడి ఉత్తర్వులు ఇచ్చేవిధంగా చొరవ తీసుకోవాలని కోరింది. మంత్రిని కలిసిన వారిలో టీజూడా అధ్యక్షులు డాక్టర్ కౌశిక్‌కుమార్ పింజరాల, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్కే అఖిల్, ముఖ్య సలహాదారులు డాక్టర్ రాజీవ్‌నాయక్, డాక్టర్ పి.శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

శ్రామిక మహిళలు సంఘటితం కావాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై శ్రామిక మహిళలు సంఘటిత పోరాటాల్లోకి రావాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రామిక మహిళల రాష్ట్ర స్థాయి శిక్షణాశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు కుల, మత, ప్రాంతీయ ఉన్మాదాలను రెచ్చగొడ్తూ మహిళలపై ముఖ్యంగా హింసను ప్రేరేపిస్తున్నాయన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనూ అణచివేయాలని చూస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యలకు తీవ్ర ప్రతిఘటన ఇవ్వాలని శ్రామిక మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కాసు మాధవి, తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రుతుపవనాల ప్రేరేపిత విపత్తులను నియంత్రించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్రం వరద నీటిలో మునిగిపోతున్నా సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో వరదలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగాయని తెలిపారు. వరంగల్‌ను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. డల్లాస్‌గా అభివృద్ధి చేస్తానని, అలాగే ఆదాయంతో సంబంధం లేకుండా వరంగల్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల వార్షిక నిధిని అందజేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

వెదిరె చల్మారెడ్డికి కోదండరాం నివాళి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మలిదశ ఉద్యమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మెన్‌గా గల్లీ నుంచి ఢిల్లీ దాకా స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వెదిరె చల్మారెడ్డి అనారోగ్యంతో మరణించారు. రాగన్నగూడలోని ఆయన స్వగృహానికెళ్లి టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం నివాళులు అర్పించారు.

తీరని 'మోరంచపల్లి' రోదన..

సర్వం కోల్పోయి దీనావస్థలో గ్రామస్థులు

మేమెట్లా బతికేదని కన్నీరు మున్నీరు

నవతెలంగాణ -భూపాలపల్లి

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మోరంచపల్లికి వరద తగ్గుముఖం పట్టినా.. ఆ గ్రామస్తులు ఇంకా భయంలోనే ఉన్నారు. నష్టపోయిన పంటలు, చనిపోయిన పశువులను చూసి గ్రామ జనం విలవిలలాడుతున్నారు. నడవడానికి వీలు లేకుండా రోడ్లు ఛిద్రమయ్యాయి. గాఢ నిద్రలో ఉన్న ఊరిని నీరు కబలించిన తీరు చూసిన ప్రతి ఒక్కరూ కంటితడి పెట్టుకుంటున్నారు. కొట్టుకుపోయిన వారి జాడ తెలియదు. సర్వం కోల్పోయి రోడ్డుపై నిలుచున్నారు. భవిష్యత్‌ను తలచుకుని దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్న గ్రామస్తులను ఓదార్చే సాహసం కూడా చేయలేని స్థితి నెలకొంది. ఆ గ్రామంలో అడుగు పెట్టిన ప్రతి ఒక్కరూ చలించిపోతున్న పరిస్థితి.



బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు కురిసిన కుండపోత వర్షం జిల్లాను అతలాకుతలం చేసింది. మోరంచపల్లి గ్రామంలో 280 కుటుంబాలు ఉన్నాయి. జనాభా సుమారు 1500 మంది ఉన్నారు. వారంతా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. పాడి పంటలతోనే అనుబంధం పెనవేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో బుధవారం రాత్రి కురిసిన వర్ష బీభత్సానికి వాగులు, వంకలు గోదావరిని తలపించాయి. వరద నీటితో గ్రామాలు జలమయం అయ్యాయి. పలు చెరువు కట్టలు తెగిపోయి మోరంచపల్లి గ్రామం పూర్తిగా వరదనీటితో నిండిపోయింది. నలుగురు వరదనీటిలో కొట్టుకుపోగా ఇంకా వారి ఆచూకీ లభ్యం కాలేదు. అలాగే గణపసముద్రం చెరువు, గణపురం మండలంలోని చెరువులు గురువారం తెల్లవారు జామున మత్తడి పడగా వరద నీరంతా మోరంచవాగులో కలిసింది. మోరంచ పల్లె వద్ద సుమారు రెండు కిలోమీటర్ల వెడల్పుతో వరద నీరు ప్రవహించింది. గమనించిన గ్రామస్తులు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన గొర్రె ఓదిరెడ్డి, గొర్రె వజ్రమ్మ గంగడి సరోజన, గడ్డం మహాలక్ష్మీ వరద నీటిలో కొట్టుకుపోయారు. గ్రామంలోని 280 ఇండ్లలోని సుమారు వెయ్యిమంది భవనాలపైకి, సజ్జలు ఎక్కి వర్షానికి తడుచుకుంటూ బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఉదయం సహాయక చర్యలతో సురక్షిత ప్రాంతాలకు తరలించినప్పటికీ వారి కన్నీటి వేదన తీరకుండా ఉంది. గ్రామంలో మొత్తం వంద పశువులు కొట్టుకుపోగా పాకలో కట్టేసిన సుమారు 159 గేదెలు నాలుగు ఎడ్లు, వందల కొద్ది కోళ్లు మృత్యువాతపడ్డాయి.

దాదాపు 12 గంటలకు పైగా..

బుధవారం తెల్లవారుజాము నుండి వచ్చిన వరదలు దాదాపు 12 గంటలకు పైగా గ్రామాన్ని ముంచెత్తాయి. తగ్గుముఖం పట్టిన తరువాత గమనిస్తే గ్రామస్థుల ఇండ్లలో మిగిలింది వరద బురదే తప్ప మరేమి లేదు. బియ్యం, దుస్తులు, ధాన్యం, విత్తనాలు, ఎరువులు, బంగారం ఇలా అన్నింటిని ఊడ్చేసుకుని పోయాయి వరదలు. అన్ని పోయాయి... మేముండి ఏం చేస్తామంటూ ఆ పల్లె జనం పెడుతున్న కన్నీరు.. ప్రతి గుండెను కదిలిస్తోంది. కొంతమందికి నిలువ నీడ కూడా లేకుండా పోయింది. వరద మిగిల్చిన విషాదపు ఆనవాళ్లను తొలగించుకోవాలంటే రోజుల తరబడి శ్రమించక తప్పని పరిస్థితి నెలకొంది.

మహిళల ఆర్తనాదాలు.. ఆవేదనలు

గ్రామంలోని మహిళల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారిపోయింది. ప్రకృతి బీభత్సం వల్ల కలిగిన నష్టాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. శుక్రవారం గ్రామ స్థితిగతులను పరిశీలిం చేందుకు ఎవరు వెళ్లినా చేతులు పట్టుకుని విలపిస్తున్న గ్రామ మహిళలను ఓదార్చడం ఎవరి తరమూ కావడం లేదు.

కొట్టుకుపోయిన జాతీయ రహదారి

మోరంచపల్లి వాగు వరద ఉధృతిలో జాతీయ రహదారిపై వేసిన వంతెన కూడా కొట్టుకుపోయింది. కొంత భాగం రోడ్డు కూడా దెబ్బతిన్నది. దాంతో భూపాలపల్లి, పరకాల రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నప్పటికీ భారీ వాహనాలు మాత్రం వెంటనే నడిచే అవకాశం కనిపించడం లేదు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు యుద్ధ ప్రాతిపాదికన పనులు చేపట్టినప్పటికీ ఇంకా పూర్తి కాలేదు.

ప్రాణాలతో బయటపడ్డాం :జూలకంటి రాధమ్మ

గాఢ నిద్రలో ఉన్నాం.. తెల్లవారుజామున ఇంటి ఎదురుగా నివాసం ఉండే రాజు అనే పిల్లవాడు అమ్మ.. అమ్మ.. అంటూ పిలవగానే మెలకువ వచ్చింది. వరదొస్తుంది బయటికి రండి బయటికి రండి అంటూ అరుస్తున్నాడు. అప్పుడు తలుపు తీసేందుకు ప్రయత్నిస్తుంటే వరద లోపలికి వచ్చి తలుపులు రాలేదు. అప్పటికే మమ్మల్ని పిలిచిన రాజు మీతో ఉంటే నేను కూడా మునిగిపోతాను అంటూ వెనుతిరిగి వెళ్ళిపోయాడు. దిక్కుతోచని స్థితిలో తలుపులు తీసుకొని నా కొడుకు, నేను గోడ పట్టుకొని బయటకు వెళ్లడంతో ప్రాణాలతో బయటపడ్డాం. కానీ అన్ని కోల్పోయిన మాకు ఎలా బతకాలో అర్థం కావడం లేదు అంటూ బోరున విలపించింది.

కిరాణా సామాను తడిసిపోయింది.. సర్వం కోల్పోయాం.. దొడ్డ ప్రేమలీల రామచందర్ రెడ్డి

గ్రామంలో చిన్న కిరాణం షాపు పెట్టుకొని బతుకుతున్నాం. తెల్లవారుజామున మూడున్నర గంటలకు ఇండ్లకు నీరు రావడంతో లేచి చూసేసరికి ఇల్లంతా వరద నీరు చేరింది. ఏమి చేయాలో తోచక నా భర్త, నేను బిక్కుబిక్కుమంటూ భయపడ్డాం. పక్కింటి వారు పిలవడంతో ఇంటి వెనకాల ఉన్న తలుపు దగ్గరికి వెళ్ళగా వారు అటు నుంచి చీర వేసి మమ్మల్ని బయటికి లాగారు. ఇంట్లో ఉన్న ధాన్యం బియ్యంతో పాటు, కిరాణా సామానుతో మొత్తం ఐదు లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు తెలిపింది.

వరద తగ్గుముఖం

- రామన్నగూడెం వద్ద
- కొనసాగుతున్న గోదావరి వరద
- ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా
- ఆహారపొట్లాల పంపిణీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద తగ్గుముఖం పట్టింది. శుక్రవారం వర్షం కురవకపోవడంతో వరంగల్, హన్మకొండ నగర వాసులు ఊపిరిపీల్చుకున్నారు. ములుగు జిల్లా ఏటూర్‌నాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి వరద ఉధృతి తగ్గలేదు. 16.23 మీటర్ల మేరకు గోదావరిలో వరద వుంది. మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది. వరదలో చిక్కుకున్న కొండాయి, మల్యాల గ్రామాలకు హెలికాప్టర్ ద్వారా ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ గ్రామాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ రెండు గ్రామాలకు చెందిన సుమారు 250 మందిని చిన్నబోయినిపల్లికి తరలించి పునరావాసం కల్పించారు. ములుగు జిల్లాలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదైంది. జిల్లాలో 70 సెంటిమీటర్ల వర్షపాతం నమోదవడం తొలిసారి అని అధికారులు చెబుతున్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడటంతో అటవీ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఈ క్రమంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అక్కడికి తరలించారు. ములుగు జిల్లాలో జలదిగ్బంధంలో చిక్కుకున్న ఆయా గ్రామస్తులను 27 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి తరలించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.. అన్ని రకాలుగా నష్టపోయిన వారికి రూ.25 వేల ఆర్థిక సాయం అందచేయాలని నిర్ణయించింది. ముంపుకు గురైన ప్రాంతాలను శుక్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపి మాలోత్ కవిత, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, స్పెషలాఫీసర్ కృష్ణ ఆదిత్య, గౌతమ్ సందర్శించారు. భూపాలపల్లి జిల్లా కర్కపల్లి, మోరంచపల్లి గ్రామాలను మంత్రి సత్యవతి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు.

వరదముంపులోనే వరంగల్ కాలనీలు

వరంగల్ నగరంలో బిఆర్‌నగర్ వరదముంపుకు గురైంది. ఆ కాలనీలోని ప్రజలను సురక్షిత ప్రాంతానికి అధికారులు తరలించారు. వరంగల్ ఉర్సులోని ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీ, మెడికేర్ ఆసుపత్రిలోకి వరద చేరడంతో సిబ్బందిని అధికారులు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. హన్మకొండలోని కాకతీయ కాలనీ, యాదవనగర్ వరద ముంపుకు గురయ్యాయి. ఈ కాలనీలలో 24 గంటలు కరెంటు లేక కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నార్లాపూర్ గ్రామాన్ని సందర్శించి ఎవరూ అధైర్య పడొద్దని,తాను అండగా వుంటానని భరోసా ఇచ్చారు

భారీ వర్షాలతో రూ.20 కోట్ల నష్టం

భారీ వర్షాలతో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో 20 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని సిఎండి ఎ. గోపాల్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆయనొక ప్రకటన విడుదల చేశారు. హన్మకొండలో భారీ వర్షాలకు నీటమునిగిన గోపాల్‌పూర్ తదితర సబ్‌స్టేషన్‌లను సిఎండి శుక్రవారం సందర్శించారు. కాకతీయ కాలనీలో తెగిపడిన లైన్‌లను పరిశీలించారు. హన్మకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలతో వేలాది విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వందలాది కిలోమీటర్ల లైన్‌లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు ఇద్దరు స్పెషలాఫీసర్లను నియమించి త్వరితగతిన పనులు పూర్తి చేసి విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆదేశించినట్టు చెప్పారు.

– సీఎండీ ఎ గోపాల్‌రావు

జంపన్నవాగులో 8 మృతదేహాలు లభ్యం



నవ తెలంగాణ - ఏటూరు నాగారం ఐడీఏ

ములుగు జిల్లా ఏటూర్‌నాగారం జంపన్న వాగు శాంతించడంతో వరద ముంపు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు రోజులుగా కొండాయి, మల్యాల గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధంలో ఉండగా కొంతమంది మల్యాలకు తరలివెళ్లి అడవిలో తలదాచుకున్నారు. మరికొంతమంది పక్క భవనాలు ఎక్కి రాత్రంతా ఆపన్న హస్తం కోసం ఎదురు చూశారు. జలదిగ్బంధంలో చిక్కుకొని సురక్షిత ప్రాంతానికి వెళ్లేందుకు గురువారం సుమారు 15 మంది కల్వర్టును దాటి వెళ్తుండగా ఒక్కసారిగా వరద వారిని తోసేయడంతో వారంతా గల్లంతయ్యారు. శుక్రవారం జంపన్న వాగు తగ్గుముఖం కట్టడంతో శుక్రవారం సాయంత్రానికి ఎనిమిది మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిలో దెబ్బకట్ల సమ్మక్క, మహమ్మద్ అజ్జు, షరీఫ్, మహబూబ్ ఖాన్, మజీద్ ఖాన్, రషీద్, కరీమా, లాల్ బీ ఉన్నారు. మిగతా ఏడుగురి కోసం బృందాలు గాలిస్తున్నాయి. వరద ఉధృతి తగ్గితే తప్ప మృతదేహాలు దొరికే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు. జంపన్న వాగు వరద ఉధృతికి పూర్తిగా జలమయమైన గ్రామాలు ఇప్పుడిప్పుడే వరద నుంచి తేరుకుంటున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలను వేగవంతం చేశాయి. గర్భిణీలు, రోగులు, పూర్తిగా ఆరోగ్యం క్షీణించిన వారిని ముందస్తుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క సహాయక బృందాల సహాయంతో కొండాయి గ్రామంలోకి చేరుకుని గిరిజనుల దీన పరిస్థితి చూసి కన్నీరు పెట్టుకున్నారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలను ఓదార్చారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్ కుమార్, ఎస్ఐ ప్రసాద్ కొండాయి, మల్యాలకు చేరుకొని ప్రజలను పలకరించారు. కొంతమంది పరిస్థితి క్షీణించడంతో వారిని పునరావాసకేంద్రాలకు తరలించారు. ఆహారపు పొట్లాలను అందించారు.

అప్రమత్తంగా ఉండండి

- అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు
- వర్షాలపై ఆరా తీసినట్టు సీఎమ్ఓ ప్రకటన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కుండపోతగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఆదేశించారు. భారీ వర్షాలు, రక్షణ, పునరావాసం, సహాయకచర్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై శుక్రవారంనాడాయన ఆరా తీశారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సమన్వయం చేసుకోవాలని సూచనలు చేశారు. వర్షం ముప్పు నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించిన ప్రజలకు వైద్యం, వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వరద ముంపు తగ్గి కుదుట పడుతున్న ప్రాంతాల్లో అంటు వ్యాధుల నిరోధానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార పొట్లాలు, తాగు నీరు, మందులను హెలికాప్టర్ ద్వారా అందించారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తెగిన చెరువులు, రహదారులు, బ్రిడ్జీలను పరిశీలించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం జిల్లా మున్నేరు వాగు తగ్గుముఖం పట్టే వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో పరిస్థితులపై మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. జిహెచ్ఎంసి పరిధిలో సహాయక కార్యక్రమాలను కొనసాగించాలని మంత్రి కే తారకరామారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

కమ్మేసిన ఇసుక మేటలు

33,429 ఎకరాల్లో పంట నష్టం



నవతెలంగాణ-నిజామాబాద్

వారం వ్యవధిలో కురిసిన వర్షాలు.. రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 24035 మంది రైతులకు చెందిన 33.429 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయాధికారులు లెక్క తేల్చారు. అయితే, అనధికారికంగా మరింత నష్టం వాటిల్లినట్టు రైతులు వాపోతున్నారు. భారీ వర్షాలతో పంటపొలాలు నీటమునిగాయి. నిజామాబాద్ కమ్మర్‌పల్లి, వేల్పూర్, ఏర్గట్ల, మోర్తాడ్ తదితర మండలాల్లో పొలాల్లో ఇసుక, మట్టి మేటలు వేశాయి. ఎకరం పొలంలో సుమారు 15-20 ట్రాక్టర్‌ల ఇసుక మేటలు వేసినట్టు రైతులు వాపోతున్నారు. పంట నష్టానికి తోడు.. ఇసుకను తొలగించేందుకు ట్రాక్టర్‌కు రూ.1000 వరకు ఖర్చవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇలా ఎకరాకు సుమారు రూ.20 వేల వరకు అవుతుందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

వరద బాధిత ప్రాంతాల్లో ముమ్మరంగా శానిటేషన్ పనులు

- సీఎస్ శాంతి కుమారి ఆదేశం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారీ వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా వరద బాధిత ప్రాంతాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల ప్రభావం ఉన్న జిల్లాల్లో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత్త చర్యలపై కలెక్టర్లతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ అంజనీ కుమార్, నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, ఆర్థిక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి, జలమండలి ఎండీ దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సీఎస్ మాట్లాడుతూ ఇప్పటివరకు వరద బాధిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, జిల్లా యంత్రాగం మొత్తం చేసిన సమిష్టి కృషితో ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగారని అభినందించారు. మరో 24 గంటల పాటు ఇదే రకమైన సహాయ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిచాలని కలెక్టర్లను కోరారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో బాధితులకు మౌలిక సదుపాయాల ఏర్పాటు, సరిపడా ఆహారం, మంచినీరును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సహాయ చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అక్కడే కొనసాగించాలని స్పష్టం చేశారు.

ఉమ్మడి పౌరస్మృతిపై పొంతన లేని వాదనలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలంటున్న కేంద్రం వాదన.. చెప్పే సమాధానాలకు పొంతన లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. 'ఉమ్మడి పౌరస్మృతి-వివాదాలు' అంశంపై హైదరాబాద్ ఈసీఐఎల్ కమలానగర్‌లోని సీపీఐ(ఎం) ఆఫీసులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. మోడీ ప్రధానమంత్రి అయ్యాక 21వ లా కమిషన్ ఏర్పాటు చేసిన సమయంలో ఇప్పుడు ఉమ్మడి పౌరస్మృతి అవసరం లేదని, అది కావాలని కూడా కోరుకోనవసరం లేదని నివేదిక ఇచ్చినట్టు తెలిపారు. కానీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ ఎజెండా అమలు కోసం వారికి అనుకూలంగా 22వ లా కమిషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దేశంలో అన్ని మతాల వారికి వ్యక్తిగత అంశాల చట్టం ఉందని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయం, ఆచారాన్ని బట్టి వ్యక్తిగత అంశాల చట్టాలు రూపొందించుకున్నట్టు తెలిపారు. ఆర్థిక అసమానతలు లేకుండా ఉండాలని రాజ్యాంగంలో ఉందని, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లయినా ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. దీనిపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మాట్లాడవన్నారు. బహు భార్యత్వం అవుతుందనేది బీజేపీ నాయకుల మరో వాదన అన్నారు. ముస్లింలు, ఆదివాసీల్లోనే కాదు బహుభార్యత్వం అనేది అన్ని మతాల్లోనూ ఉందన్నారు. పేదరికంలో ఉన్న చిన్న కుటుంబాల్లోనే అవగాహనాలోపంతో ఎక్కువ మంది పిల్లలను కంటున్నారని తెలిపారు. ఎక్కువగా గిరిజనులు, ఆదివాసీలే కడుపేద తరగతులుగా ఉన్నారని, వీరి ఆర్థిక స్థితిని మెరుగుపరిస్తే ఎక్కువ మంది పిల్లలను కనే పరిస్థితి ఉండదని చెప్పారు. ఉమ్మడి పౌరస్మృతిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయన్నాయని కేంద్ర ప్రభుత్వం గగ్గోలు పెడుతోందని, కానీ ఈ చట్టాన్ని అమలు చేస్తే ప్రజల్లో అసమానతలు, భావోద్వేగాలు పెరుగుతాయని అన్నారు. ఇప్పటికే స్పెషల్ మ్యారేజ్ యాక్ట్, వరకట్న నిషేధిత యాక్ట్, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, గృహహింస వేధింపు చట్టాలు పర్సనల్ లా నుంచి వచ్చినవే అన్నారు. అన్ని మతాలు, చట్టాల్లో మార్పులు వస్తున్నాయన్నారు. సీపీఐ(ఎం)గా హిందూ పర్సనల్ లాలో పురుషులను, మహిళలను సమానంగా చూసేలా చట్టం తీసుకురావాలని కోరుతున్నామన్నారు. అన్ని మతాల పర్సనల్ లాలో కూడా ఇలాగే చేస్తే ఎలాంటి చట్టాలు తేవాల్సిన అవసరం లేదన్నారు.

కేరళ ప్రభుత్వం అక్కడి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే చట్టాలను తీసుకొచ్చి ఎలాంటి గొడవలు లేకుండా చేసినట్టు తెలిపారు. కేంద్రం కూడా కేరళ ప్రభుత్వం లాగా చేస్తే చట్టాల్లో ఎలాంటి మార్పులూ అవసరం లేదన్నారు. ఈ ఉమ్మడి పౌరస్మృతి అనేది రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసమే అని, అప్పటి వరకు దీన్ని సాగదీసి మళ్లీ అధికారంలోకి రావాలనేది బీజేపీ ఎత్తుగడలో భాగమని విమర్శించారు. బీజేపీ కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మరొకసారి బీజేపీ అధికారంలోకి వస్తే మనకు కూడా శ్రీలంక, పాకిస్థాన్ లాంటి పరిస్థితులు వస్తాయని వివరించారు. దీన్ని ప్రజలు గమనించి బీజేపీ, దాని మిత్రపక్షాన్ని రాబోయే ఎన్నికల్లో ఘోరంగా ఓడించి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, కార్యదర్శివర్గ సభ్యులు కె.చంద్రశేఖర్, ఎం.వినోద, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు, ఎన్.శ్రీనివాస్, జేవీ వరప్రసాద్, ఎం.శంకర్, వివిధ కంపెనీల కార్మికులు పాల్గొన్నారు.

కన్నీళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే రేగా కాంతారావు పరిశీలించారు. సారపాక -రెడ్డిగూడెం వద్ద రాకపోకలు బంద్ చేశారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు.

కడెం ప్రాజెక్టును పరిశీలించిన కేంద్ర బృందం

కడెం ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర డ్యాం సేఫ్టీ బృందం సభ్యులు పరిశీలించారు. గత సంవత్సరం జులై మాసంలో భారీ వరదలు వచ్చి ప్రాజెక్టు గేట్ల కౌంటర్ వేట్లు దెబ్బతిన్నాయి. ఏడాది గడిచినా మరమ్మతులు పూర్తి కాకపోవడంతో దాదాపు అదే స్థాయిలో ఇప్పుడు వరద వచ్చి ప్రాజెక్టు గేట్లపై నుంచి నీరు ప్రవహించింది. ప్రాజెక్టు 18 గేట్లలో 16 మాత్రమే తెరుచుకోగా.. మిగతా గేట్లు లేవలేని పరిస్థితిలో ఉన్నాయి. ఆ 16 గేట్లలోనూ 11 మాత్రమే ఎలక్ట్రికల్ మోటార్ల ద్వారా తెరుచుకున్నాయి. మిగతా ఐదు గేట్లను అధికారులు స్థానిక యువకుల సహాయంతో ఎత్తారు. గురువారం రాత్రి వరకు ప్రాజెక్టు ప్రమాదకర పరిస్థితికి చేరుకుంది. ఈ క్రమంలో సీడబ్ల్యూసీ మాజీ చైర్మెన్, డ్యాం సేఫ్టీ నిపుణులు ఏబీ పాండ్య ఆధ్వర్యంలో 24 మందితో కూడిన బృందం ప్రాజెక్టు స్థితిగతులను పరిశీలించింది. అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నారు.

వాంతులు, విరోచనాలతో.. మూడు గ్రామాల ప్రజలకు అస్వస్థత

- ఒకరు మృతి, మిగతా వారికి చికిత్స
- బాధితుల్లో ఎక్కువమంది కల్లు సేవించిన వారే..



నవతెలంగాణ-దుబ్బాక

వాంతులు, విరోచనాలతో మూడు గ్రామాల ప్రజలు అస్వస్థతకు గురైన సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో శుక్రవారం జరిగింది. దుబ్బాక మండలం బల్వంతాపూర్, పద్మశాలి గడ్డ, నర్లెంగడ్డ, దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన సుమారు 60 మంది గురువారం తీవ్ర వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర పనులు చేసుకునే వారు ఉన్నారు. కల్లు సేవించే అలవాటున్న వీరంతా ఎప్పటిలాగే గురువారమూ కల్లు సేవించారు. కొద్దిసేపటి తర్వాత కడుపు నొప్పితో వాంతులు, విరోచనాలకు గురయ్యారు. వెంటనే వారిని చికిత్స కోసం దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, మరో రెండు ప్రయివేటు ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పద్మశాలిగడ్డకు చెందిన సుంగూరి కుంటయ్య మృతి చెందారు. కొందరు నల్లా నీరు తాగడం, మరికొందరు చేపలు తినడం, కల్లు సేవించడంతో అస్వస్థతకు గురైనట్టు బాధితులు చెబుతున్నారు. సీరియస్‌గా ఉన్న 8 మందిని సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. మిగతా వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు ఏరియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. బాధితుల రక్త, మూత్ర నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపామని, రెండు రోజుల్లో ఫలితాలు వస్తాయని వైద్యులు తెలిపారు. కాగా, బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్లెంగడ్డ, దుంపలపల్లి గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అస్వస్థతకు గురై మరణించిన పద్మశాలిగడ్డకు చెందిన సుంగూరి కుంటయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు పరామర్శించారు.

సీఎం సారూ.. స్పందించరేమీ..

- ఇంటింటికీ అన్నం అడుక్కుని తిన్న జీపీ కార్మికులు
- పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని డిమాండ్
- కొనసాగిన సమ్మె

నవతెలంగాణ- విలేకరులు



"సీఎం కేసీఆర్ సారూ.. మా మీద దయలేదా.. మా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందించరేమీ.. పొద్దంతా ఊరి బాగు కోసం పనిచేస్తున్నాం.. మరి మా బాగోగులు పట్టించుకోరా.. మల్టీ పర్పస్ పనివిధానాన్ని రద్దు చేయండి.. స్వరాష్ట్రంలోనూ ఇచ్చే జీతాలు ఏ మూలకూ సరిపోక అడుక్కుని తినే దుస్థితిలో ఉన్నాం.." అంటూ గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా శుక్రవారం వివిధ రూపాల్లో నిరసన తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో జీపీ కార్మికులు ఇంటింటికీ వెళ్లి అన్నం అడుక్కుని తిని నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ జీవితాలు అడుక్కుని తినే పరిస్థితికి చేరుకుందని, దుర్భర జీవితాలను గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సరిపోను లేకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ తమ సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కార్మికులు కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హస్సేన్ సంఘీభావం తెలిపారు. మఠంపల్లి మండలంలో జీపీ కార్మికులు ఎంపీపీ పార్వతికి వినతిపత్రం అందజేశారు. నల్లగొండ జిల్లాలో చిట్యాల మండలంలో "సీఎం కేసీఆర్ సారు.. మా మీద దయలేదా" అంటూ పాడుతూ బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. మోటకొండూరులో జీపీ కార్మికులు మెడకు ఉరితాళ్లు వేసుకొని నిరసన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా పంచాయతీ ఏతంకి వినతిపత్రం అందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎంపీడీఓ ఆఫీస్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు గ్రామ పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. కడ్తాల్‌లో మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు జీపీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలంలో జీపీ కార్మికులు ఒంటి కాలుపై నిలుచుని నిరసన తెలిపారు. దమ్మపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అశ్వారావుపేటలో కబడ్డీ ఆడి నిరసన తెలిపారు.

సంపాదకీయం

ఎందుకింత నిర్లక్ష్యం?

మణిపూర్‌లో మూడు నెలలుగా బిక్కుబిక్కుమంటున్న ప్రజల్ని చూసి దేశమే చలించిపోతోంది. కానీ మౌనముని మాత్రం నిద్ర నటించడం మానటం లేదు. డెబ్బై తొమ్మిది రోజుల తర్వాత మొసలి కన్నీరు కార్చినా ఇంతవరకు రాష్ట్రాన్ని సందర్శించి వారికి భరోసా ఇచ్చిన పాపాన పోలేదు. అక్కడి పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోంది. ఎక్కడ చూసినా

> మైతేయిల్లో ఎమ్మెల్యేలు, అధికారుల ప్రాబల్యం ఎక్కువ గనుక ఆధిపత్య ధోరణి చూపిస్తున్నారు. వారికి చాలినంత రేషన్ ఇవ్వడం లేదు. చిన్న పిల్లలకు అవసరమైన ఆహారం అందించడం లేదు. మందులు, శానిటరీ వస్తువులు అందుబాటులో ఉంచడం లేదు. పైగా వారు నివసించే ప్రాంతాల్లో నిత్యావసరాల ధరలు పెంచేశారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం.

అరాచకాలు, ఆకలికేకలే కనిపిస్తున్నాయి. ఎవరిని కదిపినా కన్నీటిగాథలే వినిపిస్తున్నాయి. కడుపునిండా తిండిలేక, కంటిమీద కునుకు లేక ప్రజలు శరణార్థులై సహాయశిబిరాల్లో తలదాచుకుంటున్న దుస్థితి నెలకొంది. ఏక్షణాన ఏం జరుగుతుందో తెలియక భయాందోళనల మధ్య బతుకులీడ్చాల్సిన పరిస్థితి వచ్చింది. మణిపూర్‌ను చూస్తుంటే మరో అఫ్ఘానిస్తాన్, మయన్మార్ గుర్తుకు రాకమానవు. బీజేపీ డబులింజన్ సర్కార్ పాలనలో సొంత దేశంలోనే పరాయి వాళ్లలా తలదాచుకుంటున్న ఘోరస్థితి దాపురించింది. అయినా 'విశ్వగురువు' మాత్రం అక్కడికి వెళ్లడం లేదు. ఎందుకింత నిర్లక్ష్యం?

పచ్చని కొండల్లో నెత్తురు చిమ్ముతోందనే విషయం తెలిసినా ప్రధాని నిర్దిష్ట కార్యాచరణకు పూనుకోవడం లేదు. మే4న జరిగిన ఇద్దరు కూకీల నగ్న ఊరేగింపు వీడియో వైరల్ అయి దేశమంతా దిగ్భ్రాంతికి గురైతేగానీ ఆ మాత్రమైనా స్పందించలేదు. పార్లమెంట్‌లో ప్రతిపక్షనేతలు చర్చకు పెట్టినా పట్టింపులేదు. ఆయనతో ఎలాగైనా మాట్లాడించాలని చివరకు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇవ్వాల్సి వచ్చింది. అయినా వారికి సమాధానం చెప్పే తీరిక ఆయనకు లేదు. ఎందుకంటే హింసను చల్లార్చే ఆలోచన ఉంటే కదా! ఆ హింసకు ఆజ్యంపోసి అక్కడి నుంచి కుకీలను తరిమే కుట్రకోణం దాగుంది గనుకే అక్కడ ఏం జరిగినా దేశ్‌కీ నేతకు కండ్లు కనిపించడం లేదా? మాటలు వినిపించడం లేదా? ఇప్పటికే మైతేయిల ఆధిపత్యంలో నలుగుతున్న వారిపై తాజా పరిస్థితులను అడ్డం పెట్టుకుని మరిన్ని హింసాత్మక ఘటనలకు పూనుకుంటున్నారు. ఇవన్నీ తెలిసినా రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఉత్సవ విగ్రహంలా ఉంటున్నాడే తప్ప చర్యలకు సిద్ధపడటం లేదు. ఎందుకంటే అక్కడ జరిగే ఘటనలన్నింటికీ కర్త, కర్మ, క్రియ వారే కాబట్టి!



జరుగుతున్న హింసల్లో ఇండ్లన్నీ ధ్వంసమవ్వగా సహాయశిబిరాల్లోనే చాలామంది తలదాచుకుంటున్నారు. కుకీల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న చురాచంద్‌పూర్‌లోని ఓ సహాయ శిబిరంలో ఏడునెలల గర్భిణి తెతియమ్ చిందర వందరగా పడి ఉన్న పాతబట్టల మధ్య ఓ హాలులో కూర్చుని భయం భయంగా గడుపుతోంది. అమె ఇల్లు హింసాత్మక ఘటనలో ధ్వంసమైంది. తనకేమైనా పర్వాలేదు కానీ కడుపులో పెరుగుతున్న బిడ్డ గురించే ఆమె ఆందోళనంతా. సరిగా ఆహారం దొరకడం లేదని, గర్భిణి గనుక పౌష్టికాహారం అవసరమని, మందులు కూడా అందుబాటులో లేవని ఆ నిండుచూలాలు చెబుతుంటే ఆవేదన కలుగుతోంది. ఇలా ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఎందరో అభాగ్యులు ఆదుకునేవారి కోసం నేడు ఆర్తనాదాలు చేస్తుంటే దేశం కంటతడి పెడుతోంది. కానీ మన మాన్‌కీబాత్ నేత మాత్రం మౌనం వీడటం లేదు. మరోవైపు కుకీలను ఇదే అదనుగా మరింత అణగదొక్కేలా ప్రయత్నాలు సాగడం బాధాకరం. ప్రాణభయంతో శిబిరాల్లో తలదాచుకుంటున్న వారికి ఆహారం, నిత్యవసరాలు, గ్యాస్ సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. ఇంఫాల్ నుంచి కొండ ప్రాంతాలకు వచ్చే సరుకుల్ని అడ్డగించి వాటిని దోచుకుంటున్నారు. ఆపై వాహనాలనూ తగలబెడుతున్నారు. ఇవి సాక్షాత్తూ అక్కడి భద్రతా సిబ్బంది వెల్లడించిన నిజాలు.

ప్రభుత్వమే మైతేయిలకు అండగా ఉందనేది స్పష్టం. మైదాన ప్రాంతాల్లో జనజీవనం మామూలుగానే ఉంది. కానీ కొండప్రాంతాల్లో పాలన గాలికొదిలేసింది. తెగల మధ్య ఘర్షణతో అక్కడ వివక్ష కూడా తారా స్థాయికి చేరింది. ఆదివాసీల పట్ల కనీస మానవత్వం ప్రదర్శించడం లేదు. మైతేయిల్లో ఎమ్మెల్యేలు, అధికారుల ప్రాబల్యం ఎక్కువ గనుక ఆధిపత్య ధోరణి చూపిస్తున్నారు. వారికి చాలినంత రేషన్ ఇవ్వడం లేదు. చిన్న పిల్లలకు అవసరమైన ఆహారం అందించడం లేదు. మందులు, శానిటరీ వస్తువులు అందుబాటులో ఉంచడం లేదు. పైగా వారు నివసించే ప్రాంతాల్లో నిత్యావసరాల ధరలు పెంచేశారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం. గ్యాస్ సిలిండర్ ధర రూ.2,500, పెట్రోల్ చిన్నబాటిల్ రూ.150. ఇవి కొందామన్నా నల్లబజారులోనే. ఇక దినసరి కూలీల బతుకులు మరింత మృగ్యం. అడుక్కుంటే తప్ప ఆకలి తీరడం లేదు. ఇవన్నీ మన యాభై ఆరు ఇంచుల ఛాతి గల నేతకు తెలియదనుకుంటే పొరపాటే అవుతుంది. అమిత్‌షా సందర్శించి వచ్చాకే మణిపూర్ మరింత తగలబడటం గమనార్హం.

న్యాయానికై మణిపూర్ మహిళల నిరీక్షణ

మణిపూర్‌లో గిరిజన మహిళల్ని వేధిస్తూ తీసిన వీడియో, పరిస్థితిని చక్కదిద్దడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం ఇంకా కొనసాగుతూనే ఉందని రుజువు చేసింది. కాబట్టి రాష్ట్రంలో రాజ్యాంగ క్రమాన్ని రక్షించేందుకు ప్రధాని తన చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

బీజేపీ పాలిత రాష్ట్రమైన మణిపూర్‌లో ఒక గుంపు, కూకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలపై అనాగరికంగా అత్యాచారం చేసి, ఏడుస్తున్న వారిని పూర్తిగా వివస్త్రలను చేసి ఊరేగించింది. ఆ గుంపులోని కొందరు, వారిని తాకడం ద్వారా క్రూరమైన అశ్లీలతను ప్రదర్శించి, అనాగరికంగా దుర్భాషలాడుతూ, అవమానకరంగా నిందించి పైశాచిక ఆనందాన్ని పొందారు. గుజరాత్‌లో బిల్కిస్ బానోపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడి, ఆమె మూడు నెలల బిడ్డతో పాటు కొంతమంది కుటుంబ సభ్యులను హత్య చేసి, జీవిత ఖైదు శిక్షలు విధించబడిన 11మంది హంతకులను, రేపిస్టులను గుజరాత్ బీజేపీ ప్రభుత్వం ఆగస్ట్ 15, 2022 స్వాతంత్ర్య దినోత్సవం నాడు విడుదల చేసిన తొమ్మిది నెలల తరువాత (ఈ సంవత్సరం మే మొదటి వారంలో) మణిపూర్‌లో ఈ భయంకర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆగస్ట్ 15న ఎర్రకోట పైనుండి ప్రధాని నరేంద్ర మోడీ 'నారీశక్తి' (మహిళా శక్తి) గురించి మాట్లాడుతూ "మహిళలను అవమానపరిచే, కించపరిచే మన ప్రవర్తన, సంస్కృతి, రోజువారీ జీవితంలోని లక్షణాలను



ఎస్. ఎన్. సాహూ

> మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీరుపై ఆగ్రహించిన సుప్రీంకోర్టు మణిపూర్ సమస్యను సుమోటోగా స్వీకరించింది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే, తానే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. ఇలాంటి నిర్ధారణలు, సమస్య పట్ల సుప్రీంకోర్టు ఆందోళనను బహిర్గతం చేసి, రాష్ట్రంలో రాజ్యాంగ క్రమం విచ్ఛిన్నం అవుతున్న తీరును సూచిస్తున్నాయి.

వదిలించుకుంటామని మనం ప్రతినబూనలేమా?" అని మాట్లాడిన తరువాతే, శిక్షాకాలం తగ్గింపు నిబంధనలను అన్వయించి నిందితులను, రేపిస్టులను విడుదల చేశారు.

రెస్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ కూడా అయిన బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న అంతర్జాతీయంగా ప్రశంసలుపొంది, పతకాలు సాధించిన కొందరు మహిళా రెజ్లర్లు ఢిల్లీ పోలీసుల అనాగరిక చర్యలను ఎదుర్కొంటుండగా, అలాంటి మణిపూర్ మహిళలను గాయపరిచి, బట్టలూడదీసి, బహిరంగంగా నగ్నంగా బజార్లలో ఊరేగించడం విషాదకరమైన విషయం. మే 3, 2023 నుండి 'రాష్ట్రం గందరగోళంగా ఆందోళనకరమైన హింసంలో చిక్కుకున్న తరువాత అలాంటి వందల సంఘటనలు చోటుచేసుకుంటాయి, వాటి తీవ్రత ఏ మాత్రం అదుపు కాకుండా కొనసాగుతాయి' అని చెప్పడంలో మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తన మందబుద్ధిని ప్రదర్శించాడు.

దేశ విభజనకు ముందు రోజుల పునఃప్రదర్శన

భారతదేశంలో పశ్చిమ, ఉత్తర ఈశాన్య ప్రాంతాల్లో జరుగుతున్న ఇలాంటి భయంకర పరిణామాలు మహిళల పరువు, గౌరవాల ఉల్లంఘనలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. జూలై 2, 1947నాడు మహాత్మాగాంధీ వరుస హింసాత్మక సంఘటనలు, విధ్వంసం, మహిళలపై అనాగరిక దాడులను ఉదహరిస్తూ "నేడు గాలిలో హత్యలు, దొంగతనాలు, అత్యాచారాలు జరుగుతున్నాయి" అని మాట్లాడిన సందర్భపు (విభజనకు ముందు) రోజులను, ప్రస్తుత మణిపూర్ పరిణామాలు పునఃప్రదర్శిస్తున్నాయి. దేశంలోని పెద్ద ప్రాంతాల్లో మత, జాతి పరమైన ఘర్షణలను ప్రజ్వలింపచేసే క్షమించరాని అధిక సంఖ్యాకవాదం (మెజారిటేరియనిజం) కారణంగా మన దేశప్రతిష్టకు కోలుకోలేని నష్టం వాటిల్లడం వల్ల మనం ఇలాంటి బాధాకరమైన పరిస్థితులను అనుభవించేందుకు నెట్టబడ్డామా?

ప్రధానమంత్రి మౌనం

బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ క్రమాన్ని కొనసాగించ లేని మణిపూర్‌లో కొనసాగుతున్న విధ్వంసం, వేగంగా పెరుగుతున్న హింసపై ప్రధానమంత్రి మౌనం, మొత్తం దేశాన్ని కలవరానికి గురిచేసి, దేశంలో భిన్న వర్గాల ప్రజల మధ్య ఐక్యత, స్నేహం కోసం నిలబడే వారిని వేదనకు గురి చేస్తున్నాయి. ఆయన జూలై 21వ తేదీన మణిపూర్ మహిళల వేదనలు, బాధలపై కేవలం 36 సెకన్లు మాట్లాడి, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో జరుగుతున్న హింసను, మణిపూర్‌లో జరుగుతున్న హింసతో పోల్చుతూ మాట్లాడినాడు. వాస్తవానికి మణిపూర్‌లో జరుగుతున్నంత హింస ఆ రాష్ట్రాల్లో జరగడం లేదు.

మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీరుపై ఆగ్రహించిన సుప్రీంకోర్టు మణిపూర్ సమస్యను సుమోటోగా స్వీకరించింది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే, తానే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. ఇలాంటి నిర్ధారణలు, సమస్య పట్ల సుప్రీంకోర్టు ఆందోళనను బహిర్గతం చేసి, రాష్ట్రంలో రాజ్యాంగ క్రమం విచ్ఛిన్నం అవుతున్న తీరును సూచిస్తున్నాయి.

గాంధీజీ దార్శనికత

హింస, అలజడి, అల్లకల్లోలాల కారణంగా మహిళలు, పిల్లలే ఎక్కువగా బాధలు అనుభవించేవారు. వారిని రక్షించడంలో ప్రభుత్వం విఫలం చెందినప్పుడు వారి బాధలు మరింతగా పెరుగుతాయి. డిసెంబర్ 1, 1946న మహాత్మాగాంధీ, గుజరాత్ రాష్ట్రంలో కథియావార్ సంస్థానంలో మహిళలతో వ్యవహరించిన తీరును గురించి 'హరిజన్' పత్రికలోలో ఇలా పేర్కొన్నాడు. "మానవుని స్వభావం ఎంత దుర్నీతికి పాల్పడుతుందో నేను మీకు వర్ణించలేను. కొన్ని సంస్థానాలలో ఏ మహిళ గౌరవానికీ రక్షణ ఉండదు, ఏ పాలకుడూ దుండగుడు కాదు కానీ, భగవదంశచేత రాజవుతాడు." మణిపూర్‌లో బట్టలూడదీసి, నగ్నంగా బజార్లలో ఊరేగించిన మహిళలతో వ్యవహరించిన తీరులో బహిర్గతమైన మానవుని దుర్నీతి తీవ్రత, వెన్నులో వణుకుపుట్టించేలా ఉంది. రాజ్యాంగం ప్రకారం పాలన చేయాలని, రాజ్యాంగాన్ని కాపాడే లక్ష్యంతో ఎన్నుకోబడిన బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ, పోలీస్ స్టేషన్ నుండి తీసుకొని వచ్చి, అత్యాచారం చేసి, అవమానించిన పురుషుల దుర్నీతికి మహిళలు బాధితులుగా మారుతున్నారు.

జాతికే అవమానం

లింగ, జాతి, మత అస్తిత్వం కారణంగా బాధిత మణిపూర్ మహిళలు ఎదుర్కొంటున్న భయంకర పరిస్థితులు మొత్తం దేశాన్ని కదిలించివేసింది. బిల్కిస్ బానో కేసులో, అత్యాచారాలకు, హత్యలకు పాల్పడి, నేరస్తులుగా శిక్షలు పడిన వారి విడుదల లాంటి అసభ్యకరమైన చర్యలు, మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, మణిపూర్‌లో కొనసాగుతున్న హింస అభ్యంతరకరమైనది, అనాగరికమైనదని రుజువు చేస్తున్నాయి. ఇది భారతదేశ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా దిగజార్చుతుంది.



అంతర్జాతీయ మీడియాలో మణిపూర్‌పై వస్తున్న పతాక శీర్షికలకు ఇదొక సూచిక.

రాష్ట్ర ప్రభుత్వం అసమర్థంగా మారిందా?

ఇటీవల కాలంలో మాత్రమే సుప్రీంకోర్టు ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అసమర్థంగా మారిందని వర్ణించింది. మణిపూర్ మహిళలకు జరిగిన తీరు మరీ భయంకరమైనదిగాను, వణుకు పుట్టించేదిగాను ఉంది. రక్తపాతాన్ని, హింసను రెచ్చగొట్టే ద్వేషం నింపుకున్న అధిక సంఖ్యాకవాదం చర్యల ఫలితమే ఇలా జరిగిందని ప్రతీ ఒక్కరూ విశ్వసిస్తారు. ద్వేషం నింపుకున్న అధిక సంఖ్యాకవాదాన్ని కట్టడి చేసి, ఓడించకపోతే మణిపూర్ మహిళలకు జరిగిందే ఏ మహిళకైనా జరుగుతుంది.

బాధితులను గౌరవించండి

హింసను, మత ఘర్షణలను చల్లార్చడానికి 1947లో మహాత్మాగాంధీ బంగ్లాదేశ్‌లోని నోఖాలీలో ఉన్నారు.

> లింగ, జాతి, మత అస్తిత్వం కారణంగా బాధిత మణిపూర్ మహిళలు ఎదుర్కొంటున్న భయంకర పరిస్థితులు మొత్తం దేశాన్ని కదిలించివేసింది. బిల్కిస్ బానో కేసులో, అత్యాచారాలకు, హత్యలకు పాల్పడి, నేరస్తులుగా శిక్షలు పడిన వారి విడుదల లాంటి అసభ్యకరమైన చర్యలు, మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, మణిపూర్‌లో కొనసాగుతున్న హింస అభ్యంతరకరమైనది, అనాగరికమైనదని రుజువు చేస్తున్నాయి. ఇది భారతదేశ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా దిగజార్చుతుంది. అంతర్జాతీయ మీడియాలో మణిపూర్‌పై వస్తున్న పతాక శీర్షికలకు ఇదొక సూచిక.

నవంబర్ 26, 1947లో ఓ ప్రార్థనా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, అక్కడ కిడ్నాప్‌కు గురై, నిర్దాక్షిణ్యంగా, క్రూరంగా హింసించబడి చెప్పలేని బాధలను అనుభవించిన మహిళల గురించి ప్రస్తావించారు." నా కూతురు లేదా నా భార్య కూడా అపహరించబడి, అత్యాచారాలకు గురి కావచ్చు, కానీ ఆ కారణంగా నేను ఆమెను ద్వేషించను" అని ఆయన అన్నారు. శారీరకంగా హింసకు గురై బాధలను అనుభవించే హిందూ ముస్లిం మహిళలు ఇరువురూ ఆయనను నోఖాలీలో కలిసారు. ఆయన మనలోని లోపాలను ఎత్తి చూపుతూ ఇలా అన్నాడు... "మనం అందరం గూండాలుగా మారిపోయాం, సిగ్గు పడాల్సింది అత్యాచారాలకు పాల్పడిన పురుషులు కానీ, పాపం! ఆ మహిళలు కాదు" అని ఆయన ఆ మహిళలను ఓదార్చారు.

అత్యంత దారుణమైన అవమానాలను ఎదుర్కొన్న మణిపూర్ మహిళలు, న్యాయం కోసం రాజ్యాంగబద్ధంగా పోలీసులను ఆశ్రయించడం లాంటి సాహసోపేతమైన చర్యల ద్వారా తమ ధైర్యాన్ని ప్రదర్శించారు. వారికి న్యాయం జరగాలంటే ప్రధానమంత్రి నోరువిప్పి, నిర్ణయాత్మక చర్యలను చేపట్టాలి. ఆయన ప్రమాణం చేసిన విధంగానే రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా ఎలాంటి భయం, పక్షపాతం, ఆప్యాయత, దురుద్దేశాలు లేకుండా జీవిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగే విధంగా చర్యలు చేపట్టాలి. ఆయన మౌనం, మణిపూర్ పై ఆయన కొద్ది సెకండ్ల పాటు చేసిన కొన్ని వ్యాఖ్యలు, ఆయన చేసిన ప్రమాణానికి తగిన విధంగా లేవు. మణిపూర్ కష్టాల నుండి ప్రజల్ని గట్టెక్కించి, మొత్తం దేశాన్ని రక్షించడానికి ఆయన వేగవంతమైన చర్యల్ని చేపట్టాలి.

("న్యూస్ క్లిక్" సౌజన్యంతో)
అనువాదం:బోడపట్ల రవీందర్, 9848412451

'మానవతా వాది కవి - డాక్టర్ సి.నా.రె'

మనిషి - మానవత, కేంద్రంగా - కవితా సృజన చేసిన - డాక్టర్ సి నారాయణరెడ్డి అభ్యుదయం వైపు నిలబడ్డారు.

"ప్రళయానంతర సమయం - మొలకెత్తిన సృష్టిపోలె... కొత్తదనం చిగుళ్ళగా మెత్తదనం - గుబుళ్ళుగా రూపొందిన నవజగత్తులో పొందిన సమతా సంగీతం - విని పరవశులై - ఏ తెంచిరి కర్షకులు - కార్మికులూ - నిర్వాసితులు - నిర్వణ్ణులు - మానవతా నిర్మాతలు - సౌజన్య ప్రదాతలు - నాగీతం - ప్రత్యణువున - నవభావం - ముద్రించెను" అంటారు సి.నా.రె. సైద్ధాంతిక విభేదాలతో కమ్యూనిస్టు పార్టీ నుండి నక్సలైట్లు వేరుపడిన సందర్భంలో సి.నా.రే. ఒక కవితలో ఇలా రాశారు.



తమ్ముని గొంతులో శ్రుతి కలపలేకున్నా!
- దమ్మును మాత్రం మెచ్చుకుంటున్నాను.
మనుషుల మీద నమ్మకం పోయిన వాడు - మట్టిని గట్టును పట్టక ఏం చేస్తాడు?
ఆలోచన - ఆలాపన నాది - ఆక్రోశం ఉక్రోషం - వాడిది.


సాహిత్య అకాడమి ఆవార్డు పొందిన "మంటలూ - మానవుడు" కవితా సంపుటిలోనిదే పైకవిత...

1991 రష్యా 'కమ్యూనిజాన్ని' వదలుకొన్న సందర్భంలో...
"ఎవడురా అన్నది కమ్యూనిజం చచ్చిపోయిందని -
ఎవడురా కూసింది ఎర్రజెండా నేల కొరిగిందని
తూర్పున సూర్యుడు పొడిచినంత కాలం -
మనిషి రక్తం ఉన్నంత వరకూ అజేయం విప్లవం -
దాన్ని ఆపడం ఎవడబ్బతరం." పై మంచు కశిగినా - పర్వతం కరగదు అన్న ధీరుడు సి.నా.రె.

వందేమాతర గీతం వరస మారుతున్నదీ... కదిలింది అరుణసైన్యం - చెదిరిందీ చీకటి రాజ్యం - లాంటి గీతాలు... స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయి. గద్దర్‌పై గుండ్ల వర్షం కురిపించిన సందర్భంలో 1997లో సి.నా.రె. ఇలా స్పందించారు.... పాటను కూల్చేస్తారా హంతకులారా? ప్రగతిని చంపేస్తారా వంచకులారా! పాటంటే ఏమిటి - ఎవరి మెప్పుకోసం - వల్లించే దండకం కాదు - అణచబడ్డ జనం కంఠం - నినదించే రక్తఘోష - నిజం తేలేవరకు నిందితులు పాలకులే!" అన్న ఖలేజా ఆయనది.

"ధేనుహత్య నిషేధించాలనీ - అహింసా ప్రతులు - మానవ హత్యకు పొగరేపుతుంటే... లోకాన్ని సన్యసించిన సాధుపుంగవులు - లోక్‌సభ గోడలకెగబ్రాకుతుంటే... ఎంత హాయిగా నిదురపోయింది చట్టం." అన్న కవిత - నేటి మోడీ పాలనకు రిలవెన్స్‌గా ఉందికదా! 1971 కవులపై పీడీ చట్టం పెట్టినప్పుడు - ఝంఝుం కవితా సంకలనం నిషేధించినప్పుడు - కవుల ఇళ్ళపై దాడులు జరిగినప్పుడు... తీవ్రంగా స్పందించారు సినారె. 'గోవా' విముక్తి ఉద్యమాన్ని సమర్థించారు. ఇరాన్ - జోర్డాన్ పరిణామాల్ని కవితీకరించారు. బాబ్రీ విధ్వంసంలోనూ కవిత రాసారు. శ్రీలంక కమ్యూనిస్ట్ నేత 'గణపతి' ఉరిశిక్ష ఖండిస్తూ కవిత రాసారు. గ్లోబలైజేషన్ కాదు - డాలరైజేషన్ అంటూ ప్రపంచీకరణ నిరసిస్తూ మాట్లాడేవారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో క్విట్ స్కూల్ ఉద్యమంలో పాల్గొనడం - పోలీసు చర్యపై కవిత రాయడం ఆయనలోని ప్రగతిశీలతకు తార్కాణాలు... 150 ఎకరాల భూస్వామి కుటుంబం ఆయనది. పేదలకు భూమి పంచారు. తన ఎంపి లాడ్స్ నిధులతో గ్రంథాలయాన్ని సముద్ధరణకు ఖర్చు చేసారు. భార్య సుశీలపేరుతో రూ.50వేలు నగదుతో పురస్కారం ఏటా ఇచ్చేవారు. ఎందరో కవుల్ని ప్రోత్సహించారు. పీఠికలో రాసారు. సభల్లో పాల్గొన్నారు. హిందీ - రష్యన్ - ఫ్రెంచి - జపనీస్ - ఇటాలియన్ - అరబిక్ భాసల్లో ఆయన రచనలు అనువాదాలైనాయి. అభ్యుదయ - ప్రగతిశీల మానవతా వాద కవి 90కి పైగా పుస్తకాలు రాసారు. జూన్ 2017లో అస్తమించారు. (నేడు డాక్టర్ సి.నా.రె. జయంతి)

- తంగిరాల చక్రవర్తి, సెల్: 9393804472



మూడక్షరాల వైభవం!

అతను పుట్టాకనే
మాట పరిమళించింది
పాట పరవశించింది
కవిత కొత్త కాంతులీనింది!

అతని నోట
తెలుగూ ఉర్దూ భాషలు
గంగా జమునల సంగమమై
యావదాంధ్ర పరివ్యాప్తమైనవి!

అతను పాఠమై
తరగతి గదిలో ప్రవహిస్తుంటే
విద్యార్థులంతా వినాయకులే
అతను అపర వ్యాస మహర్షే!

అతని కీర్తి కిరీటం
హనుమాజీ పేట శిరసుపై
జ్ఞాన పీఠ మకుటమై
దేశమంతా వెలుగులు విరజిమ్మింది!

అతనిప్పుడు ఎదుట లేకున్నా
ఎదలో పదిలంగా చలన గీతమై
ద్రోహ బుద్ధి లేని ద్రోణాచార్యుడిలా
నిత్యం వెలుగిస్తూనే ఉన్నాడు!


అతిశయోక్తి కాదు అతనెప్పటికీ
తెలుగు కవిత నుదిటి మీద
చెరగని ఎన్నటికీ వన్నె తరగని
మూడక్షరాల వైభవం ' సినారె' !!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261.

వాక్ స్వాతంత్ర్యమే శాస్త్రవేత్తలకు ప్రాణవాయువు

చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపై చర్చను నిషేధిస్తూ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ,పరిపాలనా విభాగం తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ 500 మందికి పైగా శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలు గతవారం లేఖ రాశారు. దానికి ప్రతిస్పందనగా, వేరే పరిశోధనా సంస్థ డైరెక్టర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, విద్యా, పరిశోధనా విభాగం, పంజాబ్ లోని మొహాలీలోని, ఎడ్యుకేషన్ అండ్ సైన్స్ డైరెక్టర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు లేఖ రాసిన, తన సంస్థలోని ఇద్దరు అధ్యాపక సభ్యులకు సంజాయిషీ నోటీసులు అందజేశారు.

ఆ లేఖపై సంతకం చేసిన వ్యక్తిగా, ఈ రచయిత ఐఐయస్ సి, ఐఐయస్ఇఆర్ లాంటి అధికార విభాగాలవలె, వాటిని మూసి వేయటానికి ప్రయత్నించే బదులు, సామాజిక, రాజకీయ చర్చలను ప్రోత్సహించటం, శాస్త్రీయ పరిశోధనా సంస్థలకు ఎంత ముఖ్యమో వివరించాలనుకున్నాడు.



సువ్రత్ రాజు

శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, విస్తృత సమాజంలో భాగమే కాబట్టి, వారి సభ్యులకు కూడా, ఇతరుల లాగానే, సామాజిక చర్చల్లో పాల్గొనే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉంటుంది. అటువంటి సంస్థలలోని పరిశోధకులకు వివిధ విషయాలపై క్లిష్టమైన పరిశోధనలు నిర్వహించడానికి తగిన విశ్రాంతి, శిక్షణ సమకూర్చబడుతుంది. ఈ సంస్థలకు లభించే ప్రచార మద్దతుపై ఆధారపడే, ఈ ప్రత్యేక అధికారం అంటే, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం, తమను తాము వ్యక్తపరచుకోవడం వంటివి వారికి అదనపు తబాధ్యతగా ఉంటాయి. ముఖ్యంగా, అత్యంత తీవ్రమైన సామాజిక కల్లోలం నెలకొనివున్న ప్రస్తుత పరిస్థితులలో, శాస్త్రీయ పరిశోధకులు న్యాయం కోసం నిలబడడంలో విఫలమైనట్లయితే, ఈ బాధ్యత నుండి వారు వైదొలిగినట్లే అవుతుంది.

శాస్త్రవేత్తలు తమకు తాము సైన్స్‌కే పరిమితం కావాలని, సామాజిక ప్రశ్నలకు దూరంగా ఉండాలని, సంకుచిత దృక్పథంతో చూచించవచ్చు. ఏది ఏమైనప్పటికీ, సైన్స్‌గా పరిగణించే వాటి చుట్టూ, మేధోశక్తులకు పరిమితులను విధించడం, ఆ పరిమితుల వెలుపల చర్చలను నిషేధించడం కృత్రిమమైనది. ఉదాహరణకు, వాతావరణ మార్పులకు సంబంధించిన సైన్స్ పరిశోధనలు, సహజంగానే, సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ సమస్యలతోపాటు, వలసవాదం, చారిత్రక బాధ్యతల గురించి కూడా చర్చిస్తుంది. ఇది క్రమంగా అసమానత, న్యాయం గురించిన విస్తృతమైన ప్రశ్నలకు దారితీస్తుంది. ఈ సమస్యలు విషయానికి సంబంధించిన ఉపరితల అంశం కాదు. కానీ ఎలాంటి శాస్త్రీయ ప్రశ్నలపై దృష్టి కేంద్రీకరించాలో, నిర్ణయించడంలో సహాయ పడతాయి. మరొక ఉదాహరణ, ఇంధన విధానంపై పరిశోధన, పర్యావరణ ఆందోళనలు, లేదా శక్తి వినియోగపు సమాన పంపిణీ గురించిన ప్రశ్నల నుండి వేరు చేయబడదు. ఇటీవల కాలంలో కృత్రిమ మేధస్సుపై పరిశోధనలు ఊపందుకున్నాయి. అనేక నైతికపరమైన సందిగ్ధతలకు అవి దారితీస్తున్నాయి.

పరిణామ భౌతిక శాస్త్రం(క్వాంటం ఫిజిక్స్) లాంటి వైజ్ఞానిక రంగాలు, సమకాలీన అంశాలను నుండి మరింత దూరం చేయబడ్డాయి. కానీ, ఈ రంగాలలో పరిశోధనలకోసం ఉదారంగా ప్రజా మద్దతు తోపాటు, నేషనల్ క్వాంటం మిషన్ ఈ మధ్యకాలంలో జోక్యం చేసుకొని, 6వేల కోట్ల రూపాయల పెట్టుబడులను సమకూర్చింది. ఈ పరిశోధన ప్రత్యక్షంగా ప్రజా ప్రయోజనాలకు, ఉపయోగపడుతుందనే గొప్ప అంచనాలతో ఈ ఆలోచన పుట్టింది. అయితే, శాస్త్రీయ సాంకేతిక అభివృద్ధి, దానికదే ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడదు. శాస్త్రసాంకేతిక అభివృద్ధి కూడా, అణచివేతను సులభతరం చేయవచ్చు లేదా అసమానతలు పాతుకొని పోయేటట్లు చేయవచ్చు. కాబట్టి, సైన్స్ ఏవిధంగా అమలు జరపబడుతుందనే నిర్ణయాలలో, శాస్త్రజ్ఞులు తమను తాము భాగస్వాములను చేసుకోవాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా, ఈ రంగం మొత్తాన్ని పెట్టుబడిదారులకు, ప్రభుత్వానికి వదలివేయకూడదు. అందువల్ల శాస్త్రీయ పరిశోధనలలో విశాలమైన రాజకీయ, చారిత్రక దృక్పథం, స్వచ్ఛమైన శాస్త్రంలో కూడా సహాయ పడుతుంది.



సామాజిక అంశాలపై నిమగ్నమై, స్పందించే గొప్ప సాంప్రదాయంతో కూడిన శాస్త్రవేత్తలు కలిగిన భారతదేశం మనది. భౌతిక శాస్త్రవేత్త మేఘనాథ్ సాహా, గణిత శాస్త్రజ్ఞుడు డి.డి కోసాంబి, రసాయన శాస్త్రవేత్త అమూల్యారెడ్డి లాంటి ప్రముఖ వ్యక్తులే కాక, ఈ సాంప్రదాయం ప్రజాసైన్స్ ఉద్యమాలలో కూడా ఇమిడి ఉంది. "సామాజిక విప్లవానికి సైన్స్" అనే నినాదంతో కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్, ఆ రాష్ట్రంలో శాస్త్రీయ విలువలను విస్తృతంగా వ్యాప్తి చేసింది. సైన్స్ ప్రయివేటు వారి ప్రయోజనాలకు కాక, సామాజిక ప్రయోజనాలకు వినియోగించ బడాలని "అఖిల భారత ప్రజా సైన్స్ ఉద్యమం" నిరంతరం ప్రచారం చేస్తుంది. స్పష్టంగా చెప్పాలంటే, వ్యక్తిగత శాస్త్రవేత్తలకు సంకుచిత శాస్త్రీయ అంశాలపై దృష్టి పెట్టడమే సాధ్యమవుతుంది. వారు ప్రధానమైన అంశాలను విస్మరిస్తారు. నా వాదన ఏమంటే, శాస్త్రీయ అంశాలు తరచుగా విస్తృత రాజకీయ అంశాలకు సంబంధించినవి. కాబట్టి ఈ చర్చల్లో శాస్త్రవేత్తలు పాల్గొనడం వల్ల సమాజం ఎంతో ప్రయోజనం పొందుతుంది.

ఈ వాస్తవాల దృష్ట్యా, శాస్త్రీయ సంస్థల నిర్వాహకులు కొందరు, తమ శాస్త్రీయ సంస్థలలో రాజకీయ చర్చలు నిర్వహించ బడినప్పుడు, ఎందుకు అసౌకర్యంగా ఉన్నారు? దీనికి కారణం తెలుసుకోవడం అంత కష్టమైనదేమీ కాదు. ఆనాటి ప్రభుత్వానికి వ్యతిరేకమైన, అభిప్రాయాలను ప్రచారం చేయడం వల్ల, దాని ఆగ్రహానికి గురవుతామని, నిర్వాహకులు తరచూ ఆందోళన చెందుతున్నారు. తరచుగా వారు, ప్రభుత్వం నుండి సూచనల కోసం కూడా వేచి చూడకుండానే, వివాదాస్పదంగా భావించే చర్చలను ముందుగానే సెన్సార్ చేస్తున్నారు. ఇలాంటి వైఖరి ప్రస్తుత ప్రభుత్వం కంటే ముందే ఉంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో స్వీయ సెన్సార్ షిప్ స్థాయికి అనుగుణంగా, ఒత్తిడి మరింత పెరిగిందనేది రహస్యమేమీ కాదు.

కొన్ని సందర్భాలలో, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ రీసెర్చ్ మొహాలీ, నిర్వాహకులు, ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని నిషేధించే సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నారు. అయితే ఈ నియమాలు, నిబంధనలు, ప్రభుత్వాధికార యంత్రాంగం కోసం రూపొందించ బడ్డాయి. ఇవి విద్యా శాస్త్రవేత్తలకు వర్తించవు. 2015లో అలహాబాద్ హైకోర్టు సీసీఎస్ నియమాలు, సెంట్రల్ యూనివర్సిటీకి వర్తించవని పేర్కొన్నది. అదేవిధంగా, త్రిపుర హైకోర్టు నిబంధనలను అమలు చేసినప్పటికీ, ప్రజల ప్రాథమిక హక్కైన, వాక్ స్వాతంత్రపు హక్కు నుండి దూరం చేయలేమని తెలిపింది. ఈ సెన్సార్ షిప్‌ను దృఢంగా ప్రతిఘటించక పోయినట్లయితే, శాస్త్రీయ సంస్థలలో విద్యాపరమైన స్వేచ్ఛ మరింత దాడికి గురయ్యే అవకాశం ఉంది. అధికారం యొక్క ఏకపక్ష నిర్ణయాలను సవాలు చేయడమే సైన్స్‌కు సంబంధించిన కీలకమైన విలువగా ఉంటుంది. తాము పని చేస్తున్న సంస్థలలో ఈ విలువలను ఆచరణలో పెట్టడమే భారతీయ వైజ్ఞానిక సంఘ సభ్యుల కీలకమైన కర్తవ్యంగా ఉంటుంది.

> కొన్ని సందర్భాలలో, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ రీసెర్చ్ మొహాలీ, నిర్వాహకులు, ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని నిషేధించే సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నారు. అయితే ఈ నియమాలు, నిబంధనలు, ప్రభుత్వాధికార యంత్రాంగం కోసం రూపొందించబడ్డాయి. ఇవి విద్యా శాస్త్రవేత్తలకు వర్తించవు. 2015లో అలహాబాద్ హైకోర్టు సీసీఎస్ నియమాలు, సెంట్రల్ యూనివర్సిటీకి వర్తించవని పేర్కొన్నది.

- అనువాదం: మల్లెంపాటి వీరభద్రరావు

ఇక్కడి పథకాలు దేశానికే ఆదర్శం

- భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దళితుల అభ్యున్నతి, వారి సంక్షేమం కోసం రాష్ట్రంలో అమలవుతున్న దళితబంధు సహా పలు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎస్సీలను సామాజిక, ఆర్థిక వివక్ష నుంచి ఆత్మ గౌరవం దిశగా ఎదిగేలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళిత జాతి విముక్తికి బాటలు వేసేలా ఉన్నాయని భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రగతి భవన్‌లో సీఎం చంద్ర శేఖర్ రావుతో ఆజాద్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సాగిన సుదీర్ఘ చర్చలో దేశంలో దళితుల పరిస్థితి, దళితుల పట్ల పాలకులు అనుసరిస్తున్న వైఖరులపై చర్చించారు. తెలంగాణలో అమలవుతున్న దళిత అభివృద్ధి కార్యాచరణ భవిష్యత్‌లో దేశంలోని దళితుల సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుందని ఆజాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. అట్టడుగు స్థాయిలో పనిచేసే దళితుల సాధికారతకు తోడ్పడుతూ, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న దళితబంధు పథకం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతున్నదన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో సచివాలయాన్ని నిర్మించడం దేశ చరిత్రలోనే మొట్టమొదటిదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న గురుకుల విద్య దేశంలో మరెక్కడా అమలు కావట్లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. దేశ విదేశాల్లో దళితబిడ్డలు చదువుకునే దిశగా ఆర్థిక సహాయం అందిస్తూ, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని అమలుచేస్తున్న విషయం తాను తెలుసుకున్నానన్నారు.

మహాసభలకు ఆహ్వానం

రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో ఆగష్టు 26 న జరిగే భీమ్ ఆర్మీ మహాసభలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా సీఎం కేసీఆర్‌ను చంద్రశేఖర్ ఆజాద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులు హరీశ్ రావు, జి. జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు గ్యాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ చైర్మెన్ రాజీవ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్ కం బేసిస్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలి

- హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్
- సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద ధర్నా



నవతెలంగాణ-ఓయూ

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు నష్టం చేస్తున్న అవుట్ కం బేసిస్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆలిండియా డిమాండ్స్ డే సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ రైల్ నిలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవుట్ కం బేసిస్ మీద టెండర్ విధానం వల్ల కార్మికుల సంఖ్య తగ్గించాలనేది రైల్వే నిర్ణయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైళ్లు విపరీతంగా పెరిగినా కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ పనిభారాన్ని రెట్టింపు చేయడమనేది దీని ఉద్దేశం అన్నారు. ఇది శ్రమ దోపిడీకి పరాకాష్ట అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం ఇవ్వాలని, ప్రతినెలా ఏడో తేదీ లోపల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం సెలవులు మంజూరు చేయాలని, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా సాగుతున్న కాంట్రాక్టర్ల దోపిడీపై రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు జె.కుమార స్వామి మాట్లాడుతూ.. రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ల వేధింపులు ఆపాలని, ప్రతి సంవత్సరం 8.33 శాతం అంటే ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలన్నారు. కార్మికుల బ్యాంక్ పాస్ బుక్స్, ఏటీఎం కార్డ్స్ దగ్గర పెట్టుకొని తక్కువ వేతనాలు ఇస్తున్న కాంట్రాక్టర్లు, అందుకు సహకరిస్తున్న రైల్వే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పారామెడికల్ ఉద్యోగులు చాలామంది రైల్వే కార్మికులు, ఆఫీసర్ల ప్రాణాలు కాపాడటంలో కృషి చేశారని.. ఇప్పుడు వాళ్లందర్నీ ఉద్యోగాల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో రిక్రూట్‌మెంట్ జరుగుతున్నదని.. ఈ పారామెడికల్ స్టాఫ్‌కు వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం నాయకులు వెంకటేష్, అజయ్ బాబు నాయకత్వంలో జీఎం సెక్రటరీ ముత్యాల నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ముత్యాల నాయుడు స్పందిస్తూ.. దీన్ని జీఎం ముందు ప్రవేశపడతానని, తగిన చర్యలు చేసుకునేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ధర్నాలో యూనియన్ నేతలు శివ కుమార్, సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ నేత ఎం.అజయ్ కుమార్, ఆర్.మల్లేష్, పారా మెడికల్ స్టాఫ్ నేత షాలిని, రైల్వే కాంట్రాక్టు కార్మికులు హరీష్ కుమార్, మంజుల, సాజిద బేగం, ఈదమ్మ, సంజీవ, సునీత పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం-2024 కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ) ప్రకటించింది. వాటి స్వీకరణకు చివరి తేదీ వచ్చేనెల 31 వరకు ఉందని ఎన్‌డీఎంఏ సభ్య కార్యదర్శి కమల్ కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు https://awards.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఏటా జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతి సందర్భంగా ఈ అవార్డులను ప్రదానం చేస్తారని తెలిపారు. రూ.51 లక్షల విలువ గల మూడు అవార్డులతోపాటు సంస్థ లేదా వ్యక్తికి రూ.ఐదు లక్షల నగదు పురస్కారం ఇస్తామని పేర్కొన్నారు.

LOKESH MACHINES LIMITED

Regd. Office: B-29, EEIE STAGE-II, BALANAGAR,HYDERABAD- 500037
E-mail Id:cosecy@lokeshmachines.com ; Website:www.lokeshmachines.com
CIN:L29219TG1983PLC004319

వాటాదారులకు ప్రకటన

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ యొక్క డీమాట్ ఖాతాకు ఈక్విటీ వాటాల బదిలీ కొరకు

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016 (ది రూల్స్)తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 124 అవసరార్థం [illegible]

... https://www.iepf.gov.in/IEPF/corporates.html వద్ద నిర్ణీత ఫారం ఐఈపీఎఫ్-5 ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేయుట ద్వారా ఐఈపీఎఫ్ అథారిటీ నుండి వాటాలు మరియు డివిడెండ్‌ను సంబంధిత వాటాదారులు క్లెయిం చేసుకోవచ్చు అని గమనించగలరు మరియు దిగువ పేర్కొన్న చిరునామా వద్ద కంపెనీ యొక్క కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆర్‌టిఏకు ఫారం ఐఈపీఎఫ్-5లో వివరించిన అవసరమైన పత్రాల యొక్క ఫిజికల్ కాపీని పంపించాలి.

సదరు విషయంలో వాటాదారులు ఏవేని సందేహాలు కలిగియున్న విషయంలో, వారు దిగువ చిరునామా వద్ద రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మరియు/లేదా కంపెనీ వారిని సంప్రదించవచ్చును.

రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ):	లోకేశ్ మెషిన్స్ లిమిటెడ్
కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం బిల్డింగ్, టవర్-బి, ప్లాట్ నెం.31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఇండియా. Toll Free No. 1800 3094 001 WhatsApp Number: (91) 910 009 4099 Investor Support Centre (DIY Link): https://ris.kfintech.com/clientservices/isc Email: einward.ris@kfintech.com anandan.k@kfintech.com	శ్రీ గుర్‌ప్రీత్ సింగ్- కంపెనీ సెక్రటరీ (ఐఈపీఎఫ్‌కు నోడల్ అధికారి) లోకేశ్ మెషిన్స్ లిమిటెడ్, బి-29, ఇఇఐఇ, స్టేజ్-2, బాలానగర్, హైదరాబాద్-500 037 Tel: 040-23079310/11 Email: cosecy@lokeshmachines.com Website: www.lokeshmachines.com

For Lokesh Machines Limited
సం/-
గుర్‌ప్రీత్ సింగ్
(కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్)

తేది: 28-07-2023
ప్రదేశం: హైదరాబాద్

ALKALI METALS LTD.

Regd Office: Plot B5, Block III, Uppal, IDA, Hyderabad - 500039
www.alkalimetals.com Email Id: secretarial@alkalimetals.com
Ph : +91 40 27201179/27562932, Fax : +91 40 272 01454; CIN: L27109TG1968PLC001196

55వ వార్షిక సర్వసభ్య సమావేశం, వాటా మెయిల్ అడ్రస్ నమోదుకు వాటాదారులకు ఇ-ఓటింగ్ అభ్యర్థన మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

... సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్‌తో కంపెనీ ఒప్పందంలోకి ప్రవేశించింది. రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొనుటకు వివరణాత్మక విధానం సమావేశపు నోటీసులో లభిస్తుంది. కటాఫ్ తేది **16 ఆగస్టు, 2023** నాటికి ఫిజికల్ లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న కంపెనీ సభ్యులు ఎలక్ట్రానిక్‌గా వారి ఓటును వినియోగించవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి **శుక్రవారం, ఆగస్టు 18, 2023 (ఉ.9.00గం.ల)**కు ప్రారంభమై మరియు **ఆదివారం, ఆగస్టు 20, 2023న (సా.5.00గం.లకు)** ముగియును మరియు రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఆ తర్వాత డిసబుల్ చేయబడును. సంబంధిత రూల్స్‌లో నిర్దేశించిన ఓటింగ్ ఫలితాలు ప్రకటించబడును మరియు అవి కంపెనీ వెబ్‌సైట్‌పై కూడా అప్‌లోడ్ చేయబడును.

ఇ-ఓటింగ్ ద్వారా అతని/ఆమె ఓటును వినియోగించిన తరువాత కూడాను సర్వసభ్య సమావేశంలో సభ్యుడు పాల్గొనవచ్చును కానీ సమావేశంలో మళ్లీ ఓటుకు అనుమతి ఉండదు.

కటాఫ్ తేదీనాటికి డిపాజిటరీచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డు వ్యక్తి మాత్రమే సర్వసభ్య సమావేశంలో ఇ-ఓటింగ్ & ఓటింగ్ వసతిని పొందుటకు అధికారం ఉంటుంది. నోటీసు డిస్పాచ్ తరువాత వాటాలను ఆర్జించిన ఎవరైనా వ్యక్తి కానీ కటాఫ్ తేది **16 ఆగస్టు, 2023** నాటికి వాటాలను కలిగియున్న వ్యక్తి సర్వసభ్య సమావేశంలో రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఓటింగ్‌లో పాల్గొనవచ్చును. ఏజిఎం రోజున ఇ-ఓటింగ్ కొరకు విధానం ఏజిఎం నోటీసులో పేర్కొన్న రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు పేర్కొన్న సూచనలు అందులోకలవు.

ఏజిఎం తేదీన ఇ-ఓటింగ్:

ఏజిఎం రోజున ఇ-ఓటింగ్ కొరకు ప్రొసీజర్స్ అనునది ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు పేర్కొన్న సూచనలు అదే విధంగా ఉన్నాయి. ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని ప్రశ్నలు లేదా విచారణల విషయంలో, తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్స్‌ను పరిశీలించవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.com కు మెయిల్ చేయవచ్చు. ఏదేని ఇబ్బందుల విషయంలో సభ్యులుకంపెనీ యొక్క ఆర్‌టిఏ వారిని కూడా సంప్రదించవచ్చు.

For Alkali Metals Limited
సం/- వై.ఎస్.ఆర్.వెంకట రావు,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00345524

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28 జులై, 2023

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 1120 OF 2020

BETWEEN :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep. by its Manager & P.O.A. Holder Mr. Karthik Punna S/o. Krishna Punna, Aged 29 years, Occ. Manager, R/o. Hyderabad.
...PLAINTIFF
AND
Kari Bandi Veera Venkata Rao
To,
Kari Bandi Veera Venkata Rao
S/o. Hanumanthu Rao
Aged about : 37 years, Occ: Private Employee, R/o 8-3-318/21, Flat No. 205, Engineers, Colony, Near KK Tower, Yusufguda, Hyderabad- 500073
...DEFENDANT

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **24-08-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H.No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 82

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 545 OF 2021

Between :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep., by its Debt Service Manager & P.O.A. Holder, Mr. Satish Kumar M, S/o. M Thirupati Rao Aged 47years, Occ. Debt Service Manager R/o. Hyderabad. **...Plaintiff**
AND
Naga Madhuri Malempati
To,
Naga Madhuri Malempati
S/D/W/O Naresh Kumar
Aged about: 33 years,
Occ. Private Employee R/o. Flat No 102, Plot No. 323, 324, Balaji Residency Road No.9 Nizampet Village, Bandari Layout Hyderabad 500090 **...Defendant**

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **28-08-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10:30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 82.

DEBTS RECOVERY TRIBUNAL-1
3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A.NO. 164 OF 2023

Between:
State Bank of India, Stressed Assets Recovery Branch (SARB), 2nd Floor, TSRTC Bustand Complex, Koti,Hyderabad, represented by its Chief Manager. ...APPLICANT
AND
1. M/s.Clean City Weld Products Private Limited.
2. Sri.Ajay Damani.
3. Smt.Rakhi Mundra @ Rekha Mundra.
...DEFENDANTS

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To
D1M/s.Clean City Weld Products Private Limited, Represented by its Directors, the Defendants 2 & 3 herein,Regd. Office at H.No.2-3-89, Plot No.17, Nallagutta, Ramgopalpet, Secunderabad-500 003. & H.No.3-2-754, Rahmath Bagh, Chapal Bazar, Kachiguda, Hyderabad – 500 027& H.No.3-2-727, Rahmath Bagh, Chapal Bazar, Kachiguda, Hyderabad – 500 027.
D2. Sri.Ajay Damani, S/o.Sri.Madho Das Damani, Aged about 35 years, Occupation: Business and Director of 1st Defendant, H.No.4-5-709, Kutbiguda, Badichowdi, Kachiguda,Hyderabad-500 027 & H.No.5-3-35, Plot No.14, Jeera, R.P.Road, Secunderabad-500 004.
D3. Smt.Rakhi Mundra @Rekha Mundra, D/o.Sri.Madho Das Damani, Aged about 43 years, Occupation: Business and Director of 1st Defendant H.No.4-5-709, Kutbiguda, Badichowdi, Kachiguda, Hyderabad-500 027 & H.No.5-3-35, Plot No.14, Jeera, R.P.Road, Secunderabad-500 004.

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above named Defendants for recovery of a sum of Rs.74,40,261/- (Rupees Seventy Four Lakhs Forty Thousand Two Hundred and Sixty One only) together with current and future interest, costs and for other reliefs.

The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on **21.08.2023** at 10.30 AM, as to why reliefs prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 24th day of July, 2023.

REGISTRAR
Debts Recovery Tribunal – 1
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad.

CDG Petchem Limited

(CIN L51100TG2011PLC072532)
Regd. Off: Plot No 10 &11, MCH No 1-8-304 to 307/10
Pattigadda Road, Hyderabad, TELANGANA - 500 003.
Tel: 040-66494900 / 66494901, website: www.procurepoint.in
Email id: corporate@dugargroup.net

12వ వార్షిక సర్వసభ్య సమావేశంకు పుస్తక ముగింపు ప్రకటన

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం ఆదివారం, 13 ఆగస్టు, 2023 నుండి శనివారం, 19 ఆగస్టు, 2023 (రెండు రోజులతో కలిపి) వరకు కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్& వాటా బదిలీ పుస్తకాలు ముగిసియుంటాయి.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క సభ్యులకు పంపిన నోటీసులో కలిగియున్న వ్యాపార సమీక్షకుగాను కంపెనీ యొక్క 12వ వార్షిక సర్వసభ్య సమావేశంను శనివారం 19 ఆగస్టు, 2023న ఉ॥ 11.30గం.లకు వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాలు (ఓఎవిఎం) ద్వారా, కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.10&11, ఎంసిహెచ్ నం.1-8-304 నుండి 307/10, పట్టిగడ్డ రోడ్, హైదరాబాద్, టిఎస్-500003 వద్ద నిర్వహించబడుతుంది. ఏజియం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.procurepoint.in వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

సెబీ (ఇందు తదుపరి సర్క్యులర్స్‌గా పేర్కొనబడును) ద్వారా జారీచేయబడిన మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఎంసిఏ) మరియు సర్క్యులర్ సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఓడి-2/పి/సిఐఆర్/2023/4 తేది: జనవరి 05, 2023 చేత జారీచేయబడిన జనరల్ సర్క్యులర్స్ 11/2022, 2/2022 మరియు 19/2021, & ఇతర సర్క్యులర్స్ అనుసరించి, ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే విసి/ఓఎవిఎం ద్వారా ఏజియం నిర్వహించుటకు కంపెనీలు అనుమతిస్తున్నాయి.

అందుకు, సర్క్యులర్స్‌తో అనుసరించి, కంపెనీ యొక్క ఏజియం ను విసి/ఓఎవిఎం ద్వారా నిర్వహించబడుతుంది.

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలు& కంపెనీస్ (మేనేజిమెంట్& అడ్మినిస్ట్రేషన్) సవరణ రూల్స్, 2015చే సవరించినట్లుగా, కంపెనీస్ (మేనేజిమెంట్& అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20, మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు తేది ఏప్రిల్ 08, 2020, ఏప్రిల్ 13, 2020 మరియు మే 05, 2020, మే 13, 2022 మరియు 28 డిసెంబర్, 2022నాటి ఎంసిఏ సర్క్యులర్స్‌తో అనుసరించి. సిడిఎస్ఎల్‌చే సమకూర్చిన ఏజియం('ఇ-ఓటింగ్') సమయంలో ఇ-ఓటింగ్ విధానం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం వినియోగించి ఏజియం నోటీసులో ఇవ్వబడిన అన్ని తీర్మానాల పై వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) వద్ద ఓటుహక్కులను దాని హక్కులను వినియోగించుటకు సభ్యులకు కంపెనీ కల్పిస్తుంది.

కంపెనీ యొక్క ఫైనాన్షియల్ స్టేట్మెంట్ (సేకరణలో "వార్షిక రిపోర్టు")తోపాటు ఏజియం నోటీసును ఎవరైతే కంపెనీ యొక్క రిజిస్ట్రార్స్& వాటా బదిలీ ఏజెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్ రిజిస్టర్డుచేసుకొన్న సభ్యులకు పంపబడినవి. తదుపరి 12వ ఏజియం యొక్క భౌతిక కాపీలు పంపబడవు. అందుకుగాను ఆర్థిక సం॥ 2022-23 కొరకు వార్షిక రిపోర్టును ఎవరైతే వారి ఇమెయిల్ రిజిస్టర్ చేసుకోని వారు పంపబడలేదని గమనించగలరు. వారి ఇమెయిల్ ఐడిలు డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో రిజిస్టర్‌చేసుకోని సభ్యులు ఎలక్ట్రానిక్ రూపంలో వాటాలు నిర్వహించుటకు మరియు భౌతిక రూపంలో వాటాలు నిర్వహించుటకు సంబంధించి వారి వాలిడ్ ఇమెయిల్ ఐడిలను మా ఆర్‌టిఏతో at rta@silsecusrities,.com వద్ద లేదా corporate@dugargroup.net వద్ద రిజిస్టరుచేసుకొని, సమాచారాలన్నింటిని, వార్షిక రిపోర్టు, నోటీసులు, లేఖలు మొ॥వాటిని కంపెనీ నుండి ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా పొందవచ్చును.

12వ ఏజియం మరియు వార్షిక రిపోర్టు 2022-23 యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.procurepoint.in, పై మరియు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ అనగా., బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ www.evotingindia.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆదేశం ద్వారా
For **CDG Petchem Limited**
సం/-
(మనోజ్ కుమార్ దుగర్)
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 28.07.2023
ప్రదేశం: హైదరాబాద్

ProcurePoint E-Sourcing

ALKALI METALS LIMITED

(An ISO 9001-14001 Accredited Company)
CIN L27109TG1968PLC001196
Reg Off: B-5, Block - III, IDA, Uppal, Hyderabad - 500 039.
Ph : +91 40 27201179/27562932, Fax : +91 40 272 01454
Email : secretarial@alkalimetals.com, Website : www.alkalimetals.com

30-06-2023తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(మొత్తం రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
	30-06-2023 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేసినవి	30-06-2022 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,713.13	2,722.20	2,218.92	8,937.13
మినహాయింపుగల మరియు పన్నుకు ముందు ఆపరేషనల్ నుండి నికర లాభం(+)/ నష్టం(-)	11.40	134.38	120.92	386.06
పన్నుకు ముందు కొనసాగుతున్న ఆపరేషన్ నుండి నికర లాభం(+)/ నష్టం(-)	11.40	124.97	120.92	376.66
పన్ను తరువాత కొనసాగుతున్న ఆపరేషన్‌ల నుండి నికర లాభం(+)/ నష్టం(-)	11.40	97.86	120.92	291.27
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంబైనింగ్ లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	10.60	93.61	112.28	282.08
ఈక్విటీ వాటా మూలధనం	1,018.25	1,018.25	1,018.25	1,018.25
గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)				
వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/- చొప్పున)				
ఎ) బేసిక్:	0.10	0.92	1.10	2.77
బి) డైల్యూటెడ్:	0.10	0.92	1.10	2.77

గమనిక:
1) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి.
2) గత సంవత్సరం మరియు గత త్రైమాసిక అంకెలు అవసరమైనచోట రీగ్రూప్ లేదా రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
3) త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్స్: (www.bseindia.com, www.nseindia.com మరియు ఇన్వెస్టర్ ట్యాబ్ క్రింద కంపెనీ వెబ్‌సైట్: www.alkalimetals.com పై అందుబాటులో ఉంటాయి.

సం/-
వై.ఎస్.ఆర్.వెంకట రావు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 0034552

తేది: 28-07-2023
ప్రదేశం: హైదరాబాద్

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad – 500 038, Telangana, India
Tel No. +91 40 2373 6370, Fax No. +91 40 2374 1080
Corp. Office : Galaxy, Plot No.1, Survey No.83/1, Hyderabad Knowledge City, Raidurg Panmaktha, Hyderabad – 500 032, Telangana, India, Tel No. +91 40 66725000 / 66721200,
Fax No. +91 40 67074044; E-mail: info@aurobindo.com; Website: www.aurobindo.com

వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఏవిఎం) వాటాదారుల 36వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహణకు సంబంధించిన సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా అరోబిందో ఫార్మా లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం **శుక్రవారం, ఆగస్టు,25,2023 తేదీన మధ్యాహ్నం గం.3-30కు (ఐఎస్‌టి)** వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసీ) / ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా ఏజీఎం నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును.

ఏజీఎం నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు అనుగుణంగా కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్),2015 ("సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్") మరియు దీనితో పాటుగా చదవదగిన జనరల్ సర్క్యులర్ నెంబర్ 10/ 2020 మరియు తేదీ.08,డిసెంబర్,2022, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన (ఎంసీఏ) జనరల్ సర్క్యులర్ నెం.సెబి/ హెచ్ఓ/సిఎఫ్‌డి/పిఓడి-2/పి/సిఐఆర్/2023/4, తేది:5,జనవరి,2023, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) (ఇప్పటి నుంచి [illegible]

[illegible]

For AUROBINDO PHARMA LIMITED
సం/-
బి. ఆది రెడ్డి
కంపెనీ సెక్రెటరీ
ACS 13709

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-07-2023

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెరాసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	సతులూరి సంధ్య/ సతులూరి లక్ష్మణ్ గోపాల్/ LBHYD00005280924	ఫ్లాట్ యొక్క షెడ్యూల్‌కు సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301, 1450చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా, అయ్యప్ప టవర్స్‌లోని రెసిడెన్షియల్ కాంప్లెక్స్, ఫ్లాట్ నెంబర్లు 103 మరియు 104, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 52.50చ.గ. లేదా 43.89చ.మీ. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 720.00చ.గ. లేదా 601.92చ.మీ. రెండింటిని కలుపుకొని విస్తీర్ణం 100చ.అ. కారు పార్కింగ్ స్థలంతో స్టిల్ట్ ఫ్లోర్, సర్వే నెంబర్లు 361/1, 361/2 మరియు 368/1, జవహర్‌నగర్ , మౌలాలి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, మల్కాజ్‌గిరి సర్కిల్& మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్& ఫ్లాట్ నెం.302, కాంప్లెక్స్ యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.102పై ఉన్న నివాసం, ఫ్లాట్ నెం.101పై ఉన్న నివాసం నెం.40-304/2,దక్షిణం: 30'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.105పై ఉన్న ఇంటి నెం.40-315/1 / భౌతిక స్వాధీనతా తేది: 26-07-2023.	09.11.2022 Rs. 52,55,106.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:28, జులై, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,100	▲ 380
22 క్యారెట్లు	- 55,100	▲ 350
కిలో వెండి	- 79,500	▲ 2000



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 91
రిటైల్ (లైవ్)	రూ. 113
స్కిన్‌తో	రూ. 164
స్కిన్‌లెస్	రూ. 186

కోర్టు ఆర్డర్లా...ఐతే ఏంటి?

(మొదటిపేజీ తరువాయి)

మారింది. ఆ సంస్థ ఆర్థికంగా కుంగిపోతున్నదని ప్రచారం జరగడంతో దానిలోని సభ్యులు 'సభ్యత్వం వద్దు. మేం కట్టిన డబ్బు మాకిచ్చేయండి' అంటూ దరఖాస్తులు చేసుకోవడం మొదలు పెట్టారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కార్మికులకు సులభ వాయిదాల్లో రుణాలను మంజూరు చేస్తూ, నిన్న మొన్నటి వరకు ఓ వెలుగు వెలిగిన ఈ సంస్థ ఇప్పుడు యాజమాన్య చర్యల ఫలితంగా బిత్తర చూపులు చూసే పరిస్థితి ఏర్పడింది. ఆడ పిల్లల పెండ్లిండ్లు, గృహ నిర్మాణాలు, పిల్లల స్కూలు, కాలేజీ ఫీజుల కోసం రుణాలు ఇమ్మంటూ కార్మికులు చేసుకున్న ఏడు వేల దరఖాస్తులు ఇప్పుడు పెండింగ్‌లో ఉన్నాయి. సీసీఎస్‌కు రూ.1,050 కోట్ల సొమ్మును ఆర్టీసీ యాజమాన్యం చెల్లించాల్సి ఉంది. దీనిపై ఉలుకూ పలుకూ లేదు. దీనిపై సీసీఎస్ పాలకమండలి యాజమాన్యానికి వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేసింది. సీసీఎస్‌కు అనుకూలంగా తీర్పులు వచ్చాయి. యాజమాన్యం అమలు చేయలేదు. వేచి చూసీ...చూసీ...విసిగి చివరకు కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలు చేశారు. కోర్టుకు క్షమాపణలు చెప్పిన యాజమాన్యం, వాయిదాల పద్ధతిలో సీసీఎస్ సొమ్ము చెల్లిస్తామని చెప్పింది. దానికీ ఒప్పుకున్న న్యాయస్థానం తొలి విడతగా సీసీఎస్‌కు రూ.200 కోట్లు ఇమ్మంది. సరే...అని కోర్టుకు చెప్పిన యాజమాన్యం, ఇప్పటి వరకు ఆ సొమ్మును చెల్లించలేదు. ఇదే విషయాన్ని సీసీఎస్ పాలకమండలి తిరిగి కోర్టుకు విన్నవిస్తే, ఇంకో ఆరునెలలు గడువు ఇవ్వండంటూ యాజమాన్యం పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై ఈనెల 27న విచారణ జరగాల్సి ఉండగా, భారీ వర్షాల వల్ల కేసు విచారణకు రాలేదు. సోమవారం ఈ కేసును విచారిస్తామని న్యాయస్థానం తెలిపింది.

గుర్తింపు సంఘం ఎన్నికలు...

ఆర్టీసీలో కార్మిక సంఘాలే లేవంటూ అప్రకటిత నిషేధం విధించిన ప్రభుత్వ ఆదేశాలను యాజమాన్యం అమలు చేస్తున్నది. దీనిపైనా కార్మిక సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. మూడు నెలల్లో ఎన్నికలు పెట్టండంటూ కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు కాపీలను యాజమాన్యానికి, కార్మిక శాఖ కమిషనర్‌కు సంఘాల ప్రతినిధులు అందచేశారు. ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే. కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన కార్మిక శాఖ కూడా చోద్యం చూడటానికే పరిమితం అయ్యింది. ఆర్టీసీ యాజమాన్యాన్ని పిలిచి, ఎన్నికలు పెట్టమని ఆదేశించే ధైర్యాన్ని ప్రదర్శించే స్థితిలో లేకపోవడం గమనార్హం. ఎన్నికల నిర్వహణకు కోర్టు ఇచ్చిన మూడు నెలల గడువు పూర్తికావడంతో కార్మిక సంఘాలు కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలు చేశాయి. పంటలు, పెండిండ్ల సీజన్లు, వర్షాలు వంటి కుంటి సాకులతో ఇంకో ఆర్నెల్లు గడువు ఇవ్వండంటూ ఆర్టీసీ యాజమాన్యం కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై కూడా సోమవారం విచారణ జరగనుంది. మరోవైపు సీసీఎస్ పాలకమండలి గడవు కూడా తీరిపోయింది. దీనికీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీనిపైనా కార్మిక శాఖ ఉలుకూ పలుకూ లేదు.

కోర్టు తీర్పు ఇచ్చినంతమాత్రాన దాన్ని కచ్చితంగా అమలు చేయాలనేం లేదనే ధోరణిలోనే ఆర్టీసీ యాజమాన్యం ఉంది. సంస్థలోని ఉద్యోగులు కూడా వ్యక్తిగతంగా సర్వీసు అంశాలపై న్యాయస్థానాల నుంచి తెచ్చుకున్న ఉత్తర్వుల అమల్లోనూ ఇదే జాప్యం కనిపిస్తున్నది. వ్యక్తిగత కేసుల్లో తీర్పుల అమలు కోరుతూ సుప్రీంకోర్టు వరకు ఉద్యోగులు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. చేయాల్సిన పనులు చేయకుండా, కోర్టు తీర్పులూ అమలు చేయకుండా ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను అరిగోస పెడుతుంది! రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఆగస్టు 3వ తేదీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశంలో అయినా ఆర్టీసీ అంశాలపై కచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటారో...లేదో... వేచిచూడాలి!!

చిత్తశుద్ధి లేదు

యాజమాన్యాలు కార్మికులకు జీతాలు పెంచి, వారి సంక్షేమాన్ని కాంక్షిస్తాయి. ఆర్టీసీలో ఇందుకు పూర్తి భిన్నం. కార్మికులకు ఇచ్చే అరకొర జీతాల సొమ్మునే యాజమాన్యం వాడుకుంటున్నది. ఇంతకంటే దుర్మార్గం, దౌర్భాగ్యం ఏముంది? కోర్టులు, కోర్టు తీర్పులన్నా ఏమాత్రం లెక్కలేనట్టే వ్యవహరిస్తున్నారు. కోర్టు ధిక్కరణ పిటీషన్లు వేస్తే, క్షమాపణలు చెప్పి, మళ్లీ అవే తప్పులు పునరావృతం చేస్తున్నారు. దీనిపై హైకోర్టే మరింత సీరియస్‌గా స్పందించాలి. మా సొమ్ము మాకివ్వమంటే యాజమాన్యానికి వచ్చిన కష్టం ఏంటి? సంస్థ నిర్వహణ, కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యానికి చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణం.

వీఎస్ రావు, ప్రధాన కార్యదర్శి, టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్)

కోర్టు తీర్పులన్నా లెక్కలేదు...

కోర్టు తీర్పులను కూడా అమలు చేయని యాజమాన్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? సంస్థలో సంక్షేమ మండళ్లు ఏర్పాటు చేసి, ఏం సాధించారు? కార్మికులకు ఏం ప్రయోజనాలు కల్పించారు? అవి ఏమాత్రం పనిచేయట్లేదు. తక్షణం ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి. దీనిపై మేమే కోర్టుకు వెళ్లాం. ఆ తీర్పును యాజమాన్యం గౌరవించాలి. సీసీఎస్‌కూ ఎన్నికలు నిర్వహించాలి, బకాయిలన్నీ ఇచ్చేయాలి.

కే రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ)

పీఆర్సీ కమిటీకి వేళాయే?

(మొదటిపేజీ తరువాయి)

తెలిసింది. ఆ వివరాలను ఈనెల 31న జరిగే మంత్రివర్గంలో చర్చించే అవకాశమున్నది. అందుకే పీఆర్సీ, ఐఆర్ ప్రకటన వంటి అంశాల నేపథ్యంలో మంత్రివర్గంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడు ఐఆర్ ప్రకటించి ఎన్నికల తర్వాత ఫిట్‌మెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. మంత్రివర్గంలో చర్చించి అదేరోజు నిర్ణయాన్ని ప్రకటిస్తారా? లేదంటే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తర్వాత సమావేశాన్ని నిర్వహించి ప్రకటిస్తారా? అన్నది చర్చనీయాంశంగా ఉన్నది. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుంది కాబట్టి ముందు ఐఆర్ తీసుకుని ఆ తర్వాత మంచి ఫిట్‌మెంట్ ఇస్తామంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు సీఎం చెప్పే అవకాశమున్నది. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్)ను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం విధివిధానాలను రూపొందిస్తున్నది. ఈ విషయంపైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు వివరిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేశారు.

ఐఆర్ అమలు ఎప్పటినుంచి?

'తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా 2018, జూన్ 2న మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటన చేస్తాం. ఆగస్టు 15 నాటికి పీఆర్సీ నివేదిక ఇవ్వడంతోపాటు అమలు కావాలి.'అంటూ 2018, మే 16న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అందుకనుగుణంగానే తెలంగాణలో మొదటి వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కమిటీని 2018, మే 18న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తొలి పీఆర్సీ కమిటీ చైర్మెన్‌గా ఐఏఎస్ మాజీ అధికారి సిఆర్ బిశ్వాల్, సభ్యులుగా ఐఏఎస్ మాజీ అధికారులు సి ఉమామహేశ్వరరావు, మహమ్మద్ అలీ రఫత్‌లను నియమించింది. 2018, జులై ఒకటి నుంచి కొత్త వేతనాలు అమలు కావాలి. కానీ తెలంగాణ మొదటి పీఆర్సీనిఐఆర్ ప్రకటించకుండా 30 ఫిట్‌మెంట్‌తో 2020, ఏప్రిల్ ఒకటి నుంచి ప్రభుత్వం అమలు చేసింది. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛన్‌దారులు 22 నెలలపాటు ఆర్థిక ప్రయోజనాన్ని నష్టపోయారు. 2023, జూన్ 30 నాటికి తెలంగాణ మొదటి పీఆర్సీ గడువు ముగిసింది. ఈనెల ఒకటో తేదీ నుంచి కొత్త పీఆర్సీ ప్రకారం కొత్త వేతనాలు అమలు కావాలి. కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు కమిటీని నియమించలేదు. పీఆర్సీ కమిటీ వేయకుండా ఐఆర్ ఇవ్వలేమంటూ గతంలోనే ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో పీఆర్సీ కమిటీని వేసినా ఐఆర్ ఎప్పటినుంచి అమలవుతుందన్న ప్రశ్న తలెత్తుతున్నది. ప్రభుత్వానికి అవసరం కాబట్టి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు ఐఆర్‌ను ప్రకటిస్తుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడే ఐఆర్ ప్రకటించినా ఎన్నికల నాటికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అది మరిచిపోయే అవకాశం లేకపోలేదు. అందుకే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రకటిస్తే అటు ప్రభుత్వానికి ఓట్లు, ఇటు ఉద్యోగులకు ఐఆర్ ప్రయోజనం కలుగుతుందన్న ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. తొమ్మిదో పీఆర్సీలో 22 శాతం ఐఆర్, 39 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించారు. పదో పీఆర్సీలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 27 శాతం ఐఆర్ ఇచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత టీఆర్‌ఎస్ ప్రభుత్వం 43 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించింది. తెలంగాణ మొదటి పీఆర్సీ 2018, జులై ఒకటి నుంచి అమల్లోకి రావాల్సి ఉన్నా ఐఆర్ లేకుండానే 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేసింది.

త్యాగాలకు ప్రతీక మొహర్రం : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు తెలిపారు. నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ ఈ పండుగ సాగుతుందని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్యాగాలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రంను నిరహిస్తున్నారని వివరించారు. పీర్ల పండుగ పేరుతో రాష్ట్రంలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా ఈ పండుగ నిలిచిందని తెలిపారు. హిందువులు హసన్, హుస్సేన్‌లను అశన్న, ఊశన్నల పేర్లతో పీరీలను ఎత్తుకుని పాటలు పాడుకుంటూ, వారి త్యాగాలను పేరుపేరునా కీర్తిస్తారని పేర్కొన్నారు. త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాలపై నడుస్తారని వివరించారు. గంగా జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచి, దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నింపుతుందని తెలిపారు.

కేసీఆర్‌కు వంశీధర్‌రావు ధన్యవాదాలు

బీఆర్‌ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇన్‌చార్జ్‌గా తనను నియమించడం పట్ల కల్వకుంట్ల వంశీధర్‌రావు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో శుక్రవారం ఆయన కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

జర్నలిస్టుల ఇండ్లస్థలాల విషయమై క్యాబినెట్‌లో చర్చించాలి

- సర్కారుకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇచ్చే విషయమై ఈనెల 31న జరిగే రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో చర్చించి సమస్యను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. గత 40 ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు మంత్రి కేటీఆర్ సైతం ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లోని అర్హులైన జర్నలిస్టుందరికీ ఇండ్లస్థలాలు వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కొత్త విధానం ప్రకటించాలని సూచించారు. అసెంబ్లీలో సీఎం ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే కానుక ఇండ్లస్థలాలే అవుతాయని అభిప్రాయపడ్డారు. వెంటనే ఆమేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

వీర తెలంగాణ సాయుధ పోరాటమే.. భూ పంపిణీకి పునాది

- మణిపూర్ ఘటనపై నోరు మెదపని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- భూపోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం
- మతోన్మాదాన్ని తరిమికొట్టడమే కమ్యూనిస్టుల లక్ష్యం
- కమ్యూనిస్టుల త్యాగఫలితమే పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు పంపిణీ
- భూపోరాట అమరవీరుల 16వ వర్ధంతి సభలో పొన్నం

నవతెలంగాణ- ముదిగొండ

ఎర్రజెండా నీడన జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే దేశంలో పేదలకు భూ పంపిణీకి పునాది వేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండలో భూపోరాట అమరవీరుల స్థూపం వద్ద సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అధ్యక్షతన శుక్రవారం అమరవీరుల 16వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఎగరవేసి ఆయన మాట్లాడారు. నైజాం రజాకారుల, పటేల్, పట్వార్ల దోపిడీపై దండెత్తి మెడలు వంచిన కమ్యూనిస్టుల త్యాగ ఫలితమే ఆనాడు దేశంలో 4 వేల గ్రామాల్లో ఎర్రజెండా ఎగరేసి, వేలాది ఎకరాలను ప్రజలకు పంపిణీ చేసిన ఘనత ఎర్రజెండాకే దక్కిందన్నారు. 2007 జులై 28న ముదిగొండలో జాగా కోసం ఆందోళన నిర్వహిస్తున్న పేదలపై అప్పటి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రాకాసి బల్లిలా పోలీసులతో ప్రజలపై తూటాల వర్షం కురిపించి, ఏడుగురిని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా గ్రామస్తులు చూపిన పోరాట పటిమ ఫలితంగానే అప్పటి ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు పంపిణీ చేసిందని గుర్తుచేశారు. నైజాం రజాకార్ల దోపిడీ విధానాలపై జరిగిన పోరాటం నుంచి నేటి భూపోరాట అమరవీరుల ఉద్యమం వరకు ముదిగొండ పేరు కమ్యూనిస్టు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. భూపోరాట అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో మరిన్ని ప్రజాఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింసకాండపై ప్రధాని మోడీ నిర్లక్ష్యంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మణిపూర్ సంఘటనలు మరే రాష్ట్రాల్లో పునరావృతం కాకుండా దోషులను గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సాయుధ తెలంగాణ పోరాట యోధులు మచ్చా వీరయ్య, రావెళ్ళ సత్యం, గండ్లూరి కిషన్‌రావు లాంటి మహా నాయకుల బలిదానాలతో కమ్యూనిస్టు చరిత్ర మరింత ఎరుపెక్కిందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ.. భూమి, ఆకాశమున్నంత వరకు ముదిగొండ భూపోరాట అమరవీరుల త్యాగం ప్రజల హృదయాల్లో ఎల్లప్పుడూ గుర్తుంటుందన్నారు. వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నెమిలి సైదులు, రాయల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, వైస్‌ఎంపీపీ మంకెన దామోదర్, మండల నాయకులు పయ్యావుల పుల్లయ్య, ప్రభావతి, కందుల భాస్కరరావు, గ్రామ నాయకులు కట్టకూరి ఉపేందర్, యంద్రాతి సీతయ్య, అమరవీరుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'బెస్ట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం'

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వివేకానంద విదేశీ విద్యా పథకం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక సహాయం పథకం(బెస్ట్) కింద శుక్రవారం నుంచి దరఖాస్తులను స్వీకరణ ప్రారంభమైందని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్తు ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్థిక సహాయం కావాలనుకునే పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. విదేశాల్లో విద్యనభ్యసించాలనుకునే వారికి వివేకానంద విదేశీ విద్యా పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొంది. మరిన్ని వివరాల కోసం తెలంగాణ బ్రాహ్మణ పరిషత్తును సంప్రదించాలని సూచించింది.

తగ్గుముఖం పట్టిన వర్షం

వచ్చే రెండ్రోజులు అక్కడక్కడా వానలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం శుక్రవారం తగ్గుముఖం పట్టింది. శుక్రవారం నాడు రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలోనే ఐదారుచోట్ల మోస్తరు వాన పడింది. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలహీన పడిం ది. దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాల్లో కొన సాగుతున్నది. దీని ప్రభావం వల్ల శనివారం రాష్ట్రంలో అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, నిజా మాబాద్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఒకటెండ్రు ప్రాంతాల్లో మాత్రం భారీ వర్షం పడే అవకాశ ముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

బహుముఖ ప్రజ్ఞాశాలి సినారే-సీఎం కేసీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలుగు సాహిత్యానికి విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన సాహితీ యోధుడు డాక్టర్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారే) అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. సినారే 92 వ జయంతి (జూలై 29) సందర్భంగా తెలుగు సాహిత్య పరిపుష్టికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సినారె తన పాండిత్య ప్రతిభతో 'జ్ఞానపీఠ అవార్డు'ను అందుకొని తెలుగు భాష వైభవాన్ని జగద్విదితం చేసారని కొనియాడారు. తెలుగు భాషా సాహిత్యంలో పద్య, గేయ కావ్యాలు, సంగీత నృత్య రూపకాలు, గజళ్ళు ఇలా ప్రతి ప్రక్రియలో తన పాండిత్యాన్ని నిరూపించుకున్న విలక్షణ సాహితీవేత్త అని ప్రసంసించారు. కవి, సాహితీవేత్త, పరిశోధకుడు, అధ్యాపకుడు, సినీ గేయ రచయిత, పరిపాలనాధ్యక్షుడిగా ఆయన ప్రతి రంగంలోనూ రాణించి బహుముఖ ప్రజ్ఞాశాలి అనిపించుకున్నారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర అవతరణ తర్వాత ప్రభుత్వం తెలంగాణ కవులు, సాహితీవేత్తలకు తగిన రీతిలో చేయూతనిస్తూ, వారిని ప్రోత్సహిస్తున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కవితకు సుప్రీంకోర్టు స్వల్ప ఊరట..

న్యూఢిల్లీ : మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిపించి విచారించడాన్ని సవాల్ చేస్తూ బీఆర్‌ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సంజయ్ కిషన్ కౌర్ ధర్మాసనం దానిపై విచారణ జరపాలని నిర్ణయించింది. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశించింది. ఆ తర్వాత రెండు వారాల్లో రిజాయిండర్ దాఖలు చేయాలని కవితకు సూచించింది. మహిళలను దర్యాప్తు సంస్థల ఆఫీసుల్లో ఎలా విచారిస్తారని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబాల్, ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. విచారణకు తెలంగాణ ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ జే రామచంద్ర రావు హాజరయ్యారు.

భారీ వర్షాలకు ఘోరంగా దెబ్బతిన్న పీఆర్ రోడ్లు

- దాదాపు రూ.577.88 కోట్ల నష్టం 768.47 కిలోమీటర్ల మేర ధ్వంసం
- 518 రోడ్లు, బ్రిడ్జీలు నాశనం ఎన్నికల నేపథ్యంలో సర్కార్‌కు సవాల్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు సర్కారుకు సవాల్ విసురుతున్నాయి. వెన్నులో చలిపుట్టిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా కుండపోత వానలు పడుతున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ రోడ్లు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. కల్వర్టు బ్రిడ్జీలు కూలిపోవడం, రోడ్లు తెగిపోవడం, పాక్షికంగా దెబ్బతినడంతో తదితరాల కారణంగా రవాణా మార్గాలు మూసుకుపోయాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు పంచాయతీ రాజ్ శాఖకు వచ్చిన సమాచారం ప్రకారం రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో 518 రోడ్లు దారుణంగా దెబ్బతిన్నట్టు అధికారిక సమాచారం. తద్వారా మొత్తం 768.47 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతినగా, రూ.577.88 కోట్ల మేరకు నష్టం జరిగింది. మళ్లీ ఈమేరకు నిధులను వెచ్చిస్తే తప్ప రోడ్లను పునరుద్ధరించలేని పరిస్థితి ఏర్పడింది. సెంటీమీటర్ల స్థాయిలో వర్షం కురుస్తున్న కారణంగా రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతినడం ప్రజా రవాణా వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం కనిపిస్తున్నది. ఈ నష్టం శనివారం నాటికి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల అంచనా. ఉమ్మడి జిల్లాల వారీగా పరిశీలిస్తే ఆదిలాబాద్ జిల్లాలో 152 రోడ్లు దెబ్బ తిన్నాయి. ఆతర్వాత వరంగల్‌లో 98, రంగారెడ్డిలో 80, నల్లగొండలో 76 రోడ్లు, కల్వర్టు బ్రిడ్జీలు కూలిపోవడం, తెగి పోవడం జరిగిందని సమాచారం. వరుసగా మరో రెండురోజులు ఇలాగే వానలు కురిస్తే రాష్ట్రంలోని పీఆర్ రవాణా వ్యవస్థ స్థం బించిపోయే ప్రమాదముందని తెలిసింది. నష్టం అపారంగా పెరిగే అవకా శాలు లేకపోలేదని అధికారులు అభిప్రాయప డుతు న్నారు. రాష్ట్రంలోని హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో దెబ్బ తిన్న రోడ్లు, కల్వర్టు బిడ్జీల వివరాలను సేకరించే పనిలో పంచాయతీరాజ్ శాఖ నిమగ్నమైంది. వరద నేపథ్యంలో కొన్ని గుర్తిం చడానికి కూడా వీలు కాకుండా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు

పంచాయతీరాజ్ రోడ్లను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు ఆ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మొత్తం అన్నీ జిల్లాల్లోరవాణా వ్యవస్థ పూర్తిస్థాయిలో స్తంబించకుండా ఉండేందుకు తాత్కాలిక ప్రాతిపదిక పనులు చేస్తున్నారు. ఇక్కడ, అక్కడ అని కాకుండా అన్ని జిల్లాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి.

ఆదిలాబాద్ నుంచి మొదలుపెడితే కరీంనగర్, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో 518 రోడ్లు దెబ్బతిన్న నేపథ్యంలో తాత్కాలికంగా ప్రాతిపదికన మరమ్మతు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ కోతపడ్డ రోడ్లను మూసివేసి రిపేర్లు చేస్తున్నారు.

మరింత నష్టం జరిగే అవకాశం

గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా దాదాపు 768.47 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నాయి. వీటి తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.29.82 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు.

శాశ్వత ప్రాతిపదికన చేయాలటే రూ.305.65 కోట్లు కావాల్సి ఉంటుందని అంచనా. అలాగే కల్వర్టు బిడ్జీలు సుమారు 391 కూలిపోవడం, పాక్షికంగా దెబ్బతినడం జరిగాయి. వీటికి తాత్కాలికంగా 8.67 కోట్లు, శాశ్వతంగా రూ.192.28 కోట్లు కావాల్సి ఉంటుంది. ఇకపోతే పూర్తిస్థాయిలో రోడ్లు తెగిపోయినవి 117 వరకు ఉన్నాయి. వీటిని పునరుద్ధరించడానికి రూ.41.46 కోట్లు అవసరమని అధికార యంత్రాంగం భావిస్తున్నది.

ఎన్నికలతో సవాలే

రానున్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారీ వర్షాలు పడి చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో ఉట్టిపడుతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు సంతోషంగా ఉండగా, అదే సందర్భంగా అభివృద్ధికి ప్రత్యక్ష సాక్ష్యంగా భావించే రోడ్లు తాజా వర్షాల నేపథ్యంలో అస్తవ్యస్థంగా తయారయ్యాయి. ఇది ఒకింత ఆందోళన కలిగించే అంశం. వెంటనే రోడ్లను పునరుద్ధరించాలంటే యంత్రాంగం వెంటనే కదిలి చేయకపోతే సర్కారుకు నష్టమేనసే వ్యాఖ్యానాలు వస్తున్నాయి

మరింత చురుగ్గా పనిచేయండి

- విద్యుత్ ఉద్యోగులకు టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ పిలుపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అండగా ఉండేందుకు విద్యుత్ ఉద్యోగులు మరింత చురుగ్గా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్-ఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్ పునరద్ధరణ చర్యల్లో ఎలాంటి జాప్యం లేకుండా, ఎప్పటి ఫిర్యాదుల్ని అప్పుడే పరిష్కరించాలనీ, దీనికోసం అన్ని విభాగాల ఉద్యోగులు అందుబాటులో ఉండాలని చెప్పారు. శుక్రవారంనాడాయన హైదరాబాద్ మింట్ కాపౌండ్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ జనరల్ మెనేజర్లు, జిల్లాలు, సర్కిళ్ల సూపెరింటెండెంట్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరా, మరమ్మతులు, పునరుద్ధరణ పనులపై మాట్లాడారు. డిస్కం పరిధిలో వర్షాల కారణంగా ఇప్పటి వరకు జిల్లాల్లో 2,770 స్తంభాలు, 34 ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 605 స్తంభాలు, 7 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయనీ, వాటన్నింటినీ పునరుద్ధరించామని తెలిపారు. వరద ప్రభావం తగ్గాక, అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. సెలవు రోజుల్లో కూడా సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలనీ, స్టోర్స్, ఆపరేషన్ సిబ్బంది విధులు నిర్వహించాలని చెప్పారు. ముందస్తు భద్రతా చర్యలు పాటిస్తూ ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా చూడాలని సూచించారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణ కోసం అన్ని జిల్లాలు, సర్కిళ్ల హెడ్ క్వార్టర్లలో, హైదరాబాద్‌లోని స్కాడా కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. సాధారణ ప్రజలు, వినియోగదారులు విద్యుత్ పరికరాల పట్ల స్వీయ జాగ్రత్తలు పాటించాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు సమీప విద్యుత్ కార్యాలయం లేదా కంట్రోల్ రూమ్స్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. సంస్థ మొబైల్ యాప్, ట్విట్టర్, ఫేస్ బుక్, 1912/ 100 కు కాల్ చేసి సమస్యలను తమ దష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డైరెక్టర్లు జే శ్రీనివాసరెడ్డి, సీహెచ్ మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

అత్యవసర సేవల సిబ్బందికి సెల్యూట్

మంత్రి హరీశ్‌రావు ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అత్యవసర సేవల సిబ్బందికి మంత్రి హరీష్‌రావు అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ట్వీట్ చేశారు. సహాయక చర్యల్లో నిమగ్నమై ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారు చేస్తున్న సేవలు అమూల్యమన్నారు. సీఎం కేసీఆర్ నిరంతర పర్యవేక్షణలో విపత్తు నిర్వహణ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్య సహా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్న తీరు అభినందనీయమని వివరించారు.

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్ట సవరణకు ప్రతిపాదన లేదు

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్ట సవరణకు ప్రతిపాదన లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. లోక్‌సభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పొందిపరిచిన రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను సవరించే ప్రతిపాదన లేదని అన్నారు.

ఎన్నికల ఓటింగ్ పద్ధతిలో సంస్కరణలకు ఆలోచన లేదు

దేశంలో ప్రస్తుతం ఉన్న ఎన్నికల ఓటింగ్ పద్ధతిలో ఎటువంటి సంస్కరణలకు ఆలోచించటం లేదని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. లోక్‌సభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో ప్రస్తుతం ఉన్న ఎన్నికల్లో ఓటింగ్ పద్ధతిలో సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోందా ? అనే ప్రశ్నకు లేదని సమా ధానం ఇచ్చారు. జమిలి ఎన్నికలకు సంబంధించి లా కమిషన్ పరిశీలనలో ఉందని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అసెంబ్లీ వ్యవధి పూర్తి కాని రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపలేదని అన్నారు.

లోక్‌సభ రిజర్వ్ స్థానాల పునర్విభజనపై ఎటువంటి కసరత్తు లేదు

లోక్‌సభ రిజర్వ్ స్థానాల పునర్విభజనపై ఎటువంటి కసరత్తు లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. లోక్‌సభ రిజర్వ్ స్థానాలకు తాజా డీలిమిటేషన్ కసరత్తు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించటం లేదని అన్నారు.

వరదలతో గోదావరి బేసిన్ కళకళ ప్రాజెక్టుల్లో నిండుగా నీరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు కళకళ్లాడుతున్నాయి. నిండుకుండల్లా తయరయ్యాయి. ప్రధానంగా గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో వరద నీటి రాక అధికంగా ఉంటున్నది. గతంలో ఎన్నడూలేనివిధంగా వర్షాలు కురవడమే ఇందుకు కారణం. రాష్ట్రంలో 10 రోజుల ముందు వరకు 54 శాతం లోటు వర్షపాతం కనిపించింది. శుక్రవారం నాటికి 65 శాతం అధిక వర్షపాతం నమోదైంది. గడిచిన 24 గంటల్లో 24 చోట్ల 60 శాతానికి పైగా, రెండు చోట్ల 20 నుంచి 59 శాతం, ఒక చోట సాధారణం, ఆరు చోట్ల లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాలతో గోదావరి పరివాహక ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. గోదావరి ఉధతంగా ప్రవహిస్తోంది. రాష్ట్ర సాగునీటి ఆయకట్టు శాఖ శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు విడుదల చేసిన సమాచారం ప్రకారం గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వ, విడుదలకు సంబంధించి వివరాలు కింద ఇస్తున్నాం.

గోదావరి బేసిన్ వివరాలు

ప్రాజెక్టు పేరు	నిల్వ(టీఎంసీ)	ప్రస్తుతం(టీఎంసీ	ఇన్‌ఫ్లో(క్యూసెక్)	అవుట్‌ఫ్లో(క్యూసెక్)
సింగూర్	29.917	24.27	14,546	0
నిజామ్‌సాగర్	17.800	17.31	45,000	45,000
శ్రీరామ్‌సాగర్	90.300	80.66	1,75,000	58,000
కడెం	7.600	4.36	15,544	25,517
శ్రీపాద ఎల్లంపల్లి	20.175	13.47	6,44,871	6,94,482
లక్ష్మి బ్యారేజీ(మేడిగడ్డ)	16.170	-	13,79,910	13,79,910
సమ్మక్కసాగర్	6.940	-	14,47,560	14,47,560
సీతారామసాగర్	36.570	49.50(అడుగులు)	13,48,091	13,48,091
భద్రాచలం	51.80 (అడుగులు)	51.80 (అడుగులు)	13,61,708	13,61,708

నేటినుంచి ఈసెట్ కౌన్సెలింగ్

- అందుబాటులో 12,071 సీట్లు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ద్వితీయ సంవత్సరంలో (లాటరల్ ఎంట్రీ) ప్రవేశాలకు నిర్వహించిన ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఈసెట్) కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 29 నుంచి ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు అవకాశముంటుందనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల రెండు వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. అదేనెల 31 నుంచి వచ్చేనెల నాలుగు వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. అదేనెల ఎనిమిదిన తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. పూర్తి వివరాలకు https://tsecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. అయితే ఈసెట్ కౌన్సెలింగ్‌లో 12,071 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో 2,657 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ)లో 1,743 సీట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ (సీఎస్ఎం)లో 1,280 సీట్లు, మెటలర్జీ అండ్ మెటీరియల్ ఇంజినీరింగ్ (ఎంఎంటీ)లో 1,122 సీట్లున్నాయని తెలిపారు.

పులితోనే జీవవైవిధ్యం

- అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి
- నేడు ప్రపంచ పులుల దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీవ వైవిధ్యానికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్న పులులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్ద పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో ఏటా జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)ఫారెస్టుల్లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌నెస్ ఎవాల్యుయేషన్ (ఎంఈఈ) నివేదికలో టైగర్ రిజర్వుల నిర్వహణలో అమ్రాబాద్ 78.7 శాతం స్కోర్‌తో వెరీ గుడ్ కేటగిరీలో, కవ్వాల్ 74.2 శాతం స్కోర్‌తో గుడ్ కేటగిరీలో నిలిచాయని వివరించారు. వన్యప్రాణులు, మానవుల మధ్య సంఘర్షణ నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కవ్వాల్ కోర్ ఏరియాలోని రాంపూర్, మైసంపేట గ్రామాలకు చెందిన 142 కుటుంబాలకు పునరావాస ప్యాకేజీ కల్పించి రిలోకేట్ చేస్తున్నామని పేర్కొన్నారు.

వరద సహాయక చర్యల్లో భాగస్వామ్యం కండి

- కార్మికులకు సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరద ప్రాంతాల్లో సహాయక చర్యల్లో కార్మికులు భాగస్వామ్యం కావాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. శుక్రవారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'హైదరాబాద్, వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్లతో పాటు అన్ని జిల్లాల్లోనూ వరద ఉధృతితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు పారిశ్రామిక ప్రాంతాలు, కార్మిక నివాస వాడలు నీట మునిగాయి. లోతట్టు కాలనీల ఇండ్లు పూర్తిగా జలమయమయ్యాయి. భద్రాచలం, పినపాక, భూపాలపల్లి, ములుగు గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజలు భయాందోళనలలో ఉన్నారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. ఈ నేపథ్యంలో సీఐటీయూ, అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు వరద ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలి' అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు తీసుకోవాలని, నష్టాన్ని అంచనా వేసి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు మొదటివారంలో టెట్ నోటిఫికేషన్!

- సెప్టెంబర్ మూడో వారంలో రాతపరీక్ష
- విద్యాశాఖ అధికారుల కసరత్తు వేగవంతం
- ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై మంత్రివర్గంలో చర్చ
- పూర్తి వివరాలు ప్రకటించే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ వచ్చేనెల మొదటి వారంలో విడుదలయ్యే అవకాశమున్నది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ అధికారులు కసరత్తును వేగవంతం చేశారు. సెప్టెంబర్ మూడో వారంలో రాతపరీక్షను నిర్వహించే అవకాశమున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం సెప్టెంబర్ 17 లేదా 24వ తేదీన టెట్ రాతపరీక్షను దస్త్రాన్ని తయారు చేసి విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఆమోదానికి పంపించినట్టు తెలిసింది. ఈనెల 31న మంత్రివర్గ సమావేశం జరుగుతున్నది. అందులో టెట్‌తోపాటు ఉపాధ్యాయ ఖాళీల భర్తీపైనా చర్చించి ఆమోదం తీసుకునే అవకాశమున్నది. ఆ తర్వాత టెట్, ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సంబంధించి పూర్తి వివరాలను మంత్రి ప్రకటిస్తారని తెలుస్తున్నది. రాష్ట్రంలో మరోసారి టెట్‌ను నిర్వహించాలని విద్యాశాఖ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే టెట్‌తోపాటు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం లక్షలాది మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో మూడుసార్లు టెట్ రాతపరీక్షలను విద్యాశాఖ నిర్వహించింది. చివరిసారిగా గతేడాది జూన్ 12న టెట్‌ను నిర్వహించారు. టెట్ పేపర్-1కు 3,51,476 మంది దరఖాస్తు చేయగా 3,18,444 మంది పరీక్ష రాశారు. వారిలో 1,04,078 (32.68 శాతం) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పేపర్-2కు 2,77,893 మంది దరఖాస్తు చేస్తే, 2,50,897 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1,24,535 (49.64 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత పొందారు. 2017, జులై 23న టెట్ పేపర్-1కు 98,848 మంది హాజరుకాగా, 56,708 (57.37 శాతం) మంది అర్హత సాధించారు. పేపర్-2కు 2,30,932 మంది పరీక్ష రాస్తే 45,045 (19.51 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే బీఎడ్, డీఎడ్ ఉత్తీర్ణతతోపాటు తప్పనిసరిగా టెట్ పాస్ కావాలన్న నిబంధన ఉన్నది. ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ)లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీని కల్పిస్తున్నారు. అంటే టీఆర్టీ రాతపరీక్షకు 80 శాతం మార్కులు, టెట్‌లో సాధించిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఇచ్చి రెండింటిలో మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అందుకే టెట్‌కు ప్రాధాన్యత నెలకొంది. 2011 నుంచి టెట్ అర్హత సంపాదిస్తే జీవితకాలం ఉంటుందని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నిర్ణయించింది. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను గతంలోనే విడుదల చేసింది. ఇంకోవైపు ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులూ అర్హులేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

సరికొత్త ఒరవడితో తొలిమెట్టు

5+1 పద్ధతిలో విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాల పెంపు

- హైదరాబాద్ జిల్లాలో 200 మంది ఆర్పీలకు శిక్షణ పూర్తి
- వచ్చే నెల 3 నుంచి మండలాల్లో 2వేల మందిపైగా టీచర్లకు ట్రైనింగ్
- శిక్షణ అనంతరం హ్యాండ్‌బుక్స్, వర్క్‌షీట్స్ పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రాథమిక విద్యా బలోపేతం లక్ష్యంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. గత విద్యాసంవత్సరం నుంచి ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్) పేరుతో తొలిమెట్టు కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు కాస్త మెరుగయ్యాయి. అయితే గత విద్యాసంవత్సరంలో 'తొలిమెట్టు' అమలు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురైన ఇబ్బందులను గుర్తించిన విద్యాశాఖ అధికారులు ఈసారి మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ఇందుకు అవసరమైన శిక్షణను ఉపాధ్యాయులకు ఇస్తున్నారు.

ఒకటి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల్లో చదవడం, రాయడం, అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా మాతృభాషలో, ఇంగ్లీష్‌లో, గణితంలో, ఈవీఎస్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పిస్తున్నారు. గతేడాదిలాగే ఇప్పటికే రాష్ట్రస్థాయిలో జిల్లాకు చెందిన పది మంది రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ తీసుకోగా.. వారు ఒక్కో మండలం నుంచి పది మంది ఆర్పీలకు ఈనెల 24 నుంచి 26వరకు శిక్షణ ఇచ్చారు. ఇలా హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 16 మండలాల(24జోన్ల)కు సంబంధించి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం కలిపి 200 మంది వరకు ట్రైనింగ్ పూర్తిచేసుకున్నారు. వారంతా మండల స్థాయిలో ఉపాధ్యాయులకు వచ్చేనెల 3 నుంచి 8వ తేదీ వరకు మూడు దశల్లో శిక్షణ పూర్తి చేస్తారు. సబ్జెక్టుకు రెండ్రోజుల చొప్పున శిక్షణ ఇస్తారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 490 ప్రాథమిక పాఠశాలలుండగా.. వీటి పరిధిలో 80 వేల మంది విద్యార్థులు ఉన్నారు. దాదాపు 2200 మంది ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములు కానున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం పూర్తి కాగానే ఉపాధ్యాయులకు లెసెన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్‌తో కూడిన 200 పేజీల హ్యాండ్ బుక్స్ అందిస్తారు. విద్యార్థులకు ఎస్సీఈఆర్టీ రూపొందించిన వర్క్ షీట్స్ ఇవ్వనున్నారు. ప్రయివేటుకు దీటుగా రూపొందించిన ఈ వర్క్‌షీట్స్ ఉపాధ్యాయుల పనిభారం తగ్గించాయని.. నాంపల్లి మహబూబియా హైస్కూల్లో జరిగిన శిక్షణ క్యాంపునకు వచ్చిన విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాకాటి కరుణ, డీఈవో రోహిణికి తెలియజేసి.. కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి పాఠాన్నీ 5ప్లస్ 1 పద్ధతిలో రూపకల్పన

గత విద్యాసంవత్సరం తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. అందుకు సంబంధించి ఉపాధ్యాయుల నుంచి సేకరించిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్న విద్యాశాఖ హ్యాండ్ బుక్స్, వర్క్ షీట్స్‌కి రూపకల్పన చేసింది. ఉదాహరణకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇలా ఎదైనా వర్క్‌షీట్‌లో ప్రతి పాఠానికి 5ప్లస్1 పద్ధతిలో రూపొందించారు. ఐదు పని దినాలలో ఐదు పీరియడ్ ప్లాన్స్ రూపొందించారు. ప్రతిరోజూ పీరియడ్ తర్వాత పిల్లల చేత టీచర్ అభ్యసన పత్రాన్ని పూర్తిచేయిస్తారు. ఆరో రోజు విద్యార్థులు మూల్యాంకన పత్రాన్ని పూరిస్తారు. అలా విద్యార్థులు ఆ పాఠానికి సంబంధించిన సామర్థ్యాలను సాధించారా? లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులు తెలుసుకోగలుగుతారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, మండల విద్యాధికారులు, గెజిటెడ్ హెచ్‌ఎంలు నోడల్ అధికారులుగా ఉండి అమలును పర్యవేక్షిస్తారు. జిల్లా స్థాయిలో డీఈవో, సెక్టోరియల్ అధికారులు, ఎస్‌సీఆర్టీ అధికారులతో మానిటరింగ్ బృందాల పర్యవేక్షణ ఉంటుంది.

ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం

ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

సాధారణంగా ప్రయివేట్ స్కూళ్లలో చదివే పిల్లలకు వర్క్‌బుక్స్ ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఈ విద్యాసంవత్సరం 'తొలిమెట్టు'లో భాగంగా రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు వర్క్ షీట్స్, టీచర్లకు హ్యాండ్ బుక్స్ అందించడం గొప్ప విషయం. ఈ పుస్తకాల వల్ల ఉపాధ్యాయులు సైతం తమకు చాలా వరకు పనిభారం తగ్గుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

విద్యాశాఖ నిర్ణయంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

- వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- లేదంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం : రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోకి మీడియా, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతోపాటు అనుమతి లేకుండా ఇతరులు ఎవరినీ అనుమతించొద్దంటూ విద్యాశాఖ జారీ చేసిన నోటీసులపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, విద్యాశాఖను డిమాండ్ చేశాయి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి

అప్రజాస్వామికం : ఎస్ఎఫ్ఐ

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోకి అనుమతి లేకుండా రావొద్దంటూ విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేయడం అప్రజాస్వామికమని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. సమస్యలను పరిష్కారం చేయకుండా బయటి వ్యక్తులు రావొద్దంటూ నోటీసులివ్వడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఇలాంటి నిర్ణయాలనుభుత్వాలు చేయలేదని గుర్తు చేశారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించొద్దంటూ నిర్బంధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వానికి ఆ హక్కు లేదు : ఏఐఎస్ఎఫ్

ప్రభుత్వ పాఠశాలల్లో మీడియా, విద్యార్థి సంఘాలను రానివ్వొద్దనే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంతా బాగున్నాయా?, అలా ఉంటే ఎందుకంత వణుకు?అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి విద్యార్థి సంఘాలు, మీడియాను చూస్తే ఎందుకంత భయమని నిలదీశారు. ఖాళీగా ఉన్న 24 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలను సందర్శించి సమస్యలను తెలుసుకుని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్ని నిర్బంధాలు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా ఆగేది లేదని తెలిపారు.

ఇది సిగ్గుచేటు : పీడీఎస్‌యూ

ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి, ప్రజాసంఘాలను అనుమతించొద్దంటూ సర్క్యులర్ జారీ చేయడం సిగ్గుచేటని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం, ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్‌కన్నా విమర్శించారు. దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన తప్పును కప్పిపుచ్చుకోవడానికే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తుంటే సహించలేని ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేటీఆర్ కుమారుడు హిమాన్షు ఇటీవల ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై చేసిన వ్యాఖ్యలే వైఫల్యాలకు నిదర్శనమని తెలిపారు.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కంటే సీఐపీఏ మరింత సమగ్రమైనది

- ఇన్వెస్ట్‌మెంట్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి ఇ.విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కంటే సమగ్ర ఆర్థిక ఒప్పందం(సీఈపీఏ) మరింత సమగ్రమైనదని ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి ఇ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. యూఏఈ-ఇండియా బిజినెస్ కౌన్సిల్(యూబీసీ) న్యూఢిల్లీ సహకారంతో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పార్కుహోటల్‌లో సమగ్ర ఆర్థిక ఒప్పందం(సీఐపీఏ), సంబంధిత వ్యాపార అవకాశాలపై వ్యాపార సమావేశాన్ని నిర్వహించారు. ఇది తెలంగాణకు మరింత అనుకూలంగా ఉన్నట్టు కనిపిస్తోందనీ, దీనికి ప్రధాన సంధానకర్త (శ్రీకర్ కె.రెడ్డి) తెలంగాణకు చెందినవారు కావడంతోపాటు తమ ఎగుమతి సామర్థ్యం, ఫార్మాస్యూటికల్స్, ఇంజినీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, కెమికల్స్, మినరల్స్, వ్యవసాయ ఉత్పత్తులు వంటి అనేక రంగాల బలాలు కారణమని అన్నారు.

ఈ ఒప్పందాల వల్ల రాష్ట్రం లాభపడుతుందని తెలిపారు. ఎగుమతులు పెరగడానికి అపారమైన అవకాశాలున్నాయని తెలిపారు. దేశంలో అనేక రంగాల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. మానవ వ్యాక్సీన్లలో మూడింట ఒక వంతు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయని వివరించారు. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం ఇక్కడే తయారవుతుందనీ, తెలంగాణను 'బల్క్ డ్రగ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా పిలుస్తున్నారని వెల్లడించారు.

ప్రపంచంలోని ఒకే ప్రాంతంలో యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్(యూఎస్ఎఫ్‌డీఏ) ఆమోదిత ఔషధ తయారీకి సంబంధించిన 214 యూనిట్లు హైదరాబాద్ జిల్లాలోనే ఉండటం గర్వకారణమనీ, రెండో స్థానంలోని న్యూజెర్సీలో 189 యూనిట్లు ఉన్నాయని తెలిపారు. రత్నాలు, ఆభరణాల ఎగుమతులు మరో ఆశాజనక రంగమనీ, ఇది రెండెంకల వృద్ధిని నమోదు చేసే అవకాశం ఉందని వివరించారు.

ఎఫ్‌టీసీసీఐ నూతన అధ్యక్షులుగా మీలా జయదేవ్

ఎఫ్‌టీసీసీఐ నూతన అధ్యక్షునిగా మీలాజయదేవ్ గురువారం అర్ధరాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వాగతోపన్యాసం చేశారు. ఇది భారతదేశం-యుఎఇ సీఈపీఏ అమలు మొదటి వార్షికోత్సవమని అన్నారు. ఈ వ్యాపార సెషన్ సమయానుకూలమైనదనీ, సమయోచితమైనదని అన్నారు. ఈ బిజినెస్ సెషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్ సింఘాల్, ఎఫ్‌టీసీసీఐ సీఈఓ ఎంఎస్ ఖ్యాతి నరవాణే తదితరులు పాల్గొన్నారు.

డల్లాస్ కాదు ఇది కల్లాస్ నగరం

- నాలాల కబ్జా వల్లే హైదరాబాద్ నగరం మునక
- వరద బాధిత కుటుంబాలకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించాలి
- కాంగ్రెస్ నాయకుల డిమాండ్
- గన్ పార్క్ నుంచి జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ
- కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన పలువురి అరెస్ట్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అల్లాడుతున్నారని, హైదరాబాద్ డల్లాస్ కాదు.. కల్లాస్ నగరంలా మారిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నాలాల కబ్జా వల్లే నగరం వర్షాలకు మునిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు.. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు పెద్దఎత్తున శుక్రవారం హైదరాబాద్ గన్‌పార్క్ నుంచి జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ముట్టడికి యత్నించగా.. నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన నాయకుల పట్ల జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమర్యాదగా ప్రవర్తించారని కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వరద బాధిత కుటుంబాలకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి లేని పేద కుటుంబాలకు, కార్మికులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, మల్లు రవి, రాములు నాయక్ మాట్లాడుతూ.. వరదల్లో నీట మునిగిన ప్రాంతాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు అంజన్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను డల్లాస్ నగరంగా మారుస్తామన్న సీఎం కేసీఆర్ వరదలు, గుంతల రోడ్ల నగరంగా మార్చారని విమర్శించారు. ఈ విషయమై కమిషనర్‌ను అడిగితే సీరియస్‌గా వెళ్లిపోయారన్నారు. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడారు. సముద్రాన్ని హైదరాబాద్ నగరానికి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌కే దక్కిందని ఎద్దేవా చేశారు. ఎస్ఎన్‌డీపీ ఆగిపోయిందని, ముంపు ప్రాంతాల్లో ఫుడ్ ప్యాకెట్స్ ప్రభుత్వం పంపలేదన్నారు. రోజువారి కూలీలకు వర్షం కారణంగా పని లేకుండా పోయిందని, వారికి ఉపాధి కల్పించాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని డల్లాస్ నగరంగా మారుస్తామన్న బీఆర్ఎస్ సర్కార్ కల్లాస్ నగరంగా మార్చిందని ఎద్దేవా చేశారు. నాలాల కబ్జా వల్లే నగరం చిన్న చిన్న వర్షాలకే నీట మునుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ అధ్యక్షులు అనిల్ కుమార్‌యాదవ్ మాట్లాడారు.

బిజినెస్

అదరగొట్టిన బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్యూ1 లాభాల్లో 176% వృద్ధి

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 176 శాతం వృద్ధితో రూ.1,551 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.561 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన క్యూ1లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 45 శాతం పెరిగి రూ.5,915 కోట్లుగా చోటు చేసుకుంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 9.30 శాతం నుంచి 6.67 శాతానికి తగ్గగా. నికర ఎన్‌పీఏలు 2.21 శాతం నుంచి 1.65 శాతానికి పరిమితమయ్యాయి. 2023 జూన్ ముగింపు నాటికి బీఓఐ గ్లోబల్ వ్యాపారం రూ.12 లక్షల కోట్ల మైలురాయిని దాటింది.

రాణించిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 59.7 శాతం వృద్ధితో రూ.324.07 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.202.94 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.599.7 కోట్లుగా ఉన్న బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ).. క్రితం క్యూ1లో 32.1 శాతం పెరిగి రూ.792.4 కోట్లకు చేరింది. నికర నిరర్థక ఆస్తులు 0.06 శాతంగా, స్థూల ఎన్‌పీఏలు 2.62 శాతంగా నమోదయ్యాయి. మొండి బాకీల రికవరీలో బలోపేతంగా ఉన్నామని ఆ బ్యాంక్ ఎండీ, సీఈఓ ఇట్టిరా డావిస్ పేర్కొన్నారు.

నెట్‌లింక్స్ లాభాల్లో 26 రెట్ల వృద్ధి

హైదరాబాద్ : ఐఎస్‌పీ, ఐటీ, ఐటీ అనుబంధ సర్వీసుల కంపెనీ నెట్‌లింక్స్ మెరుగైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో ఆ సంస్థ నికర లాభాలు 26 రెట్లు లేదా 2,508 శాతం పెరిగి 16.5 మిలియన్ రూపాయలుగా నమోదయ్యాయి. మొత్తం రెవెన్యూ రెట్టింపై 46.6 మిలియన్ రూపాయలుగా చోటు చేసుకుంది. ఏడాదికేడాదితో పోల్చితే ఫైనాన్స్ వ్యయం తగ్గినట్లు పేర్కొంది. రెవెన్యూ పెరగడం, వ్యయం తగ్గడంతో లాభాలు పెరిగినట్టు ఆ సంస్థ వెల్లడించింది.

బీపీసీఎల్‌తో ఏథర్ ఎనర్జీ ఒప్పందం

బెంగళూరు : దేశంలోనే అతిపెద్ద ఇవి టూ-వీలర్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు వీలుగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్)తో ఏథర్ ఎనర్జీ ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపింది. ఈ వ్యూహాత్మక సహకారం ద్వారా ఏథర్ ఎనర్జీ భారతదేశం వ్యాప్తంగా 21,000 ఫ్యూయల్ స్టేషన్‌లను కలిగిన బీపీసీఎల్ విస్తృతమైన నెట్‌వర్క్‌కు అనుబంధంగా ఏథర్ పబ్లిక్ ఫాస్ట్-చార్జింగ్ గ్రిడ్‌ను నెలకొల్పేందుకు అవకాశాలను మెరుగుపర్చుకోనున్నట్టు పేర్కొంది. ఈ ఏడాది చివరి నాటికి బీపీసీఎల్ లొకేషన్లలో 100 ఫాస్ట్ ఛార్జర్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్ ఫోకెలా పేర్కొన్నారు.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ నుంచి కొత్త ప్లాన్

హైదరాబాద్ : ప్రయివేటు రంగ జీవిత బీమా కంపెనీ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా 'ఐసీఐసీఐ ప్రు ప్రొటెక్ట్ ఎన్ గెయిన్' ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఇంది కుటుంబానికి ఆర్థిక భద్రతను అందిస్తూ వార్షిక ప్రీమియం కంటే 100 రెట్లు అధికంగా జీవితకాల కవరేజీని కల్పిస్తుందని పేర్కొంది. ప్రమాదవశాత్తు మరణం, ప్రమాదం కారణంగా శాశ్వత వైకల్యం నుండి రక్షణను అందిస్తుందని తెలిపింది. 45 ఏండ్లలోపు వారు ఈ పాలసీని ఎంచుకోవడానికి వైద్య పరీక్షలు అవసరం లేదని పేర్కొంది.

జాతీయ విద్యా విధానం-2020పై వ్యాసరచన పోటీలు

- ఇంగ్లీష్, తెలుగు విభాగాల్లో విద్యార్థులకు, పెద్దలకు వేర్వేరుగా నిర్వహణ
- వ్యాసాలు పంపేందుకు తుది గడువు ఆగస్టు 6
- 15న విజేతలకు బహుమతుల అందజేత : రాజ్‌భవన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'విద్యలో సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో జాతీయ విద్యావిధానం-2020 పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఈ ఏడాది నిర్వహించనున్నట్టు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రకటించారు. ఈ పోటీలు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పిల్లలకు, పెద్దలకు వేర్వేరుగా ఉంటాయని తెలిపారు. వ్యాసాలను వార్డ్, పీడీఎఫ్ ఫైళ్ల రూపంలో ఆగస్టు ఆరో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు tsrbessaycontest@gmail.com పంపాలని సూచించారు. విజేతలకు స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా బహుమతులను, పారితోషికాలను అందజేస్తామని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాజ్‌భవన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆయా విభాగాల్లో మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతిగా రూ.5 వేలు, మూడో బహుమతిగా రూ.3 వేలు, ఉత్తమ వ్యాసాల కింద మరో 20 మందికి రూ.1000 చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలిపింది. అదే సమయంలో ఈ పోటీల్లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మెయిల్ ద్వారా సర్టిఫికెట్లు పంపుతామని పేర్కొంది. తెలంగాణలోని విద్యార్థులు, సాధారణ ప్రజలు ఈ వ్యాస రచన పోటీల్లో పాలుపంచుకోవచ్చుననీ, అయితే, వ్యాసరచన 3 వేల పదాలకు మించకూడదని సూచించింది. పేపర్లను పలువురు ప్రొఫెసర్లు మూల్యాంకనం చేస్తారని పేర్కొంది. ఈ పోటీల్లో పాల్గొనేవారు తమ పేరుతో పాటు తల్లిదండ్రుల పేర్లు, కాంపిటేషన్ కేటగిరీలను పొందుపర్చాలని సూచించింది. సొంత రచనలో ఉపయోగపడిన పుస్తకాలు, సమాచారం సేకరణ, సొంత అధ్యయనంపై డిక్లరేషన్ ఇవ్వాలనీ, అదే సమయంలో సైట్లు, ఇతరత్రా వనరుల ద్వారా సమాచారాన్ని కాపీ కొట్టలేదనే విషయంపైనా స్పష్టత ఇవ్వాలని పేర్కొంది.

వాతావరణ శాఖ హెచ్చరించినా.. చర్యలేవీ? : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం క్షమించరానిదని పేర్కొన్నారు. వర్షాలు, వరదల కారణంగా చనిపోయిన 20 మందికి చెందిన కుటుంబాలకు రూ.20 లక్షలు, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు రూ.10 లక్షల సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

మలబార్‌లో 'మైన్ డైమండ్ షో' ప్రారంభం



నవతెలంగాణ - చైతన్యపురి

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దిల్ సుఖ్‌నగర్ షోరూంలో 'మైన్ డైమండ్ షో' ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు షోరూం హెడ్ రథిష్ కుమార్ తెలిపారు. మేనేజింగ్ టీమ్ మెంబర్స్ ఈ విశిష్ట ప్రదర్శనలను కష్టమర్ల శ్రేయోభిలాషులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈ నెల 27 నుండి అగస్ట్ 1 వరకు జువెల్లరీ కలెక్షన్స్ ఉంటుందని, స్పెషల్ ఆఫర్లు, డిస్కౌంట్లు కస్టమర్స్‌కు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వివాహ వేడుకలకు అనుకూలంగా ఆభరణాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు, వినియోగ దారులు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ నూతన ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డిని శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డిని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి..శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్రే గోపాల్, డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై పోస్టల్ స్టాంప్ విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐటీసీ లిమిటెడ్ తపాలాశాఖ, సమాచార మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రత్యేకంగా రూపొందించిన పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సర ప్రత్యేకతను గుర్తిస్తూ ఐటీసీ మిషన్ మిల్లెట్స్ ప్రోత్సాహక కార్యక్రమంలో ప్రత్యేకంగా ఈ పోస్టల్ స్టాంపును రూపొందించారు. దేశవ్యాప్తంగా చిరుధాన్యాలపై అవగాహన పెంచే ప్రయత్నాలకు గుర్తింపు లభించే విధంగా ఈ స్టాంపును రూపుదిద్దారు. ఈ ప్రత్యేకమైన స్టాంపును భారత కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి కైలాస్ చౌదరి విడుదల చేశారు. తపాలాశాఖ, సమాచార మంత్రిత్వశాఖ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ సుశ్రీ మంజు కుమార్, ఐటీసీ లిమిటెడ్ అగ్రి బిజినెస్ అండ్ గ్రూప్ హెడ్ ఎస్.శివకుమార్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అగ్రి బిజినెస్ గ్రూప్ హెడ్ ఎస్.శివకుమార్ మాట్లాడుతూ "చిరుధాన్యాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఐటీసీ తోడ్పాటుగా నిలుస్తోంది. నవీన ఆవిష్కరణలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం ద్వారా చిరుధాన్యాల సాగు విలువను దఢం చేయడానికి కషి చేస్తోంది' అని తెలిపారు.

త్వరలో అవుట్‌లేట్ నిర్మాణ పనులు చేపడుతాం



● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం/ ఎల్బీనగర్

అతి త్వరలోనే బీడీఎల్ కాలనీ దగ్గర నూతన ఔట్‌లేట్ నిర్మాణ పనులను చేపడుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ, బీడీఎల్ కాలనీ, జగదాంబ కాలనీలలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క కాలనీలు ద్వారకమాయినగర్ చుట్టుపక్కల కాలనీల నుంచి వచ్చే వరదనీరు..హైకోర్టు కాలనీ, బీడీఎల్ కాలనీ, జగదాంబ కాలనీల్లోకి వచ్చి నిలిచిపోతుందని తెలిపారు. దీంతో కాలనీవాసులు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఒక ఔట్ లేట్ నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని.. త్వరలోనే ఔట్‌లేట్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, జేఏసీ అధ్యక్షులు శ్రావణ్, జనరల్ సెక్రటరీ గుత్తా లక్ష్మారెడ్డి, గుజ్జ జగన్మోహన్, బీడీఎల్ కాలనీ జనరల్ సెక్రటరీ సుధీర్ రెడ్డి, అవినాష్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సునీల్, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వనగరమా.. విషాద నగరమా..? : మల్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

గ్రేటర్ హైదరాబాద్‌ను విశ్వనగరంగా మారుస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతూ..విషాద నగరంగా మారుస్తున్నారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. ఎల్బీనగర్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గన్‌పార్క్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ కొద్దిపాటి వర్షాలకే అతలాకుతలం అవుతున్న నగరాన్ని పట్టించుకోకుండా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వర్షాలకు ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతుంటే.. ఏమాత్రం పట్టనట్లు కేసీఆర్, కేటీఆర్‌లు మాత్రం ఫామ్ హౌజ్ లకే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మూడేండ్ల కిందట జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు వర్షాలు పడితే.. పేదలకు రూ.10వేలు ఇస్తామని మాయ మాటలు చెప్పి, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నాయకులు, కార్యకర్తలు పంచుకోవడం నిజం కాదా అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పనులను 30% కమీషన్‌కు కక్కుర్తి పడి అవగాహన లేని కాంట్రాక్టర్లకు ఇచ్చారని.. అందుకే చాలా పనులు మధ్యలోనే ఆగిపోయి ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. వందల కోట్లు ఖర్చు పెడుతున్నామని మీడియాల ముందు కల్లబొల్లి మాటలు చెబుతూ, ప్రధాన రహదారులలోని ఫ్లై ఓవర్లు మాత్రం చూపిస్తూ..కాలనీలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వరద బాధితులకు తక్షణ సహాయం రూ.10000 ప్రకటించాలని, నీట మునిగిన ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరసింహా యాదవ్, కిషోర్ గౌడ్, మంజులారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గాంధీ నాయక్, రమేష్ నాయక్, జైపాల్ రెడ్డి, చందులాల్, షరీఫ్, కరీం, సుజాత రెడ్డి, కల్పన రెడ్డి, శరత్ రెడ్డి, కళ్యాణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పభుత్వ భూములను ఆక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి (రెవెన్యూ శాఖ) మాధవరం నరేందర్‌రావుకు శుక్రవారం బీఎస్పీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెం. 182, 195, 206 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి.. నకిలీ ఇంటి నెంబర్‌ల తో 59 జీవో కింద క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని తెలిపారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, చుట్టూ ప్రహరీ, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్లు జారీ చేయడంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ నాయకులు చిత్రం కృష్ణ, చెంచల ధన్ రాజు, చెంచల చిరంజీవి తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి



మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యు.పి.హెచ్. సీ) ని డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌తో కలిసి మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది పని తీరు, అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని..అందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

నవతెలంగాణ -నాగోల్

ఆర్టీసీ డ్రైవర్‌పై చేయి చేసుకున్న ఓ ఆటో డ్రైవర్‌పై శుక్రవారం కేసు నమోదైంది. నాగోలు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం..ఆర్టీసీ బస్సు డ్రైవర్ సిహెచ్ శ్రీనివాస్ బండ్లగూడ వైపు వెళ్లడానికి నాగోల్ చౌరస్తా వద్ద యూటర్న్ చేస్తుండగా.. జైపూర్ కాలనీకి చెందిన తిరుపతి అర్జున్ తన ఆటోను అడ్డుగా నిలిపాడు. దీంతో ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాసు అడ్డుగా ఉన్న ఆటోను తీయాలని కోరాడు. కానీ తాగిన మైకంలో ఉన్న ఆటో డ్రైవర్ తన ఆటోను తీయకుండా గొడవపడ్డాడు. అంతేకాదు ఆర్టీసీ డ్రైవర్‌ను చెప్పుతో చెంపపై కొట్టాడు. వెంటనే ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ అర్జున్ పై ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఐఎస్‌సదన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఐఎస్‌సదన్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించి మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. డివిజన్ పరిధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. డ్రైనేజీ, మంచినీటి సరఫరా, రోడ్డు రవాణా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. వర్షాకాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్

రుచిత చారిటబుల్ ఛైర్మన్ సతీష్



నవతెలంగాణ - చైతన్యపురి

చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని రుచిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోడుపునూరి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువుపై రుచిత చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం మానవతా దృక్పథంతో ఒక పేద విద్యార్థికి (జి.రోహన్ 5వ తరగతి) చదువు కోసం గత సంవత్సరం ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఆ స్ఫూర్తితో విద్యార్థి 98.8 శాతం విజయం సాధించాడని తెలిపారు. ఈ సంవత్సరం కూడా రూ.35500 ఆర్థిక సహాయాన్ని రుచిత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించినట్లు తెలిపారు. ఈ ట్రసు ఎంతో మంది పేద విద్యార్థుల చదువు, వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. భవిష్యత్‌లో కూడా పేద విద్యార్థులకు ట్రస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.

డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ -నాగోల్

ఇటీవల హయత్ నగర్ సర్కిల్ 3 నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ కుమారును శుక్రవారం నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రవీందర్ కుమార్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు అందుబాటులో ఉంటే.. వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని చెప్పారు. వారంతపు మార్కెట్లలో అవసరం ఉన్న చోట్ల చెత్త డబ్బాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. తర్వాత కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆటోలు సమయానికి వచ్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. చిరు వ్యాపారస్తులకు బ్యాటరీ వాహనాలపై అవగాహన కల్పించాలన్నారు. వారికి వాహనాల కొనుగోలు విషయంలో లోన్ సౌకర్యం కల్పించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.

పందుల బెడదను పరిష్కరించండి

శ్రీనిలయ టౌన్షిప్ కాలనీ అసోసియేషన్ సభ్యుల వినతి



నవతెలంగాణ - బడంగ్ పేట్

పందుల బెడదను పరిష్కరించాలని శ్రీనిలయ టౌన్షిప్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ సుమన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనిలయ కాలనీ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షులు రాంమోహన్ రావు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని శ్రీనిలయ టౌన్షిప్ కాలనీలో పందుల బెడద ఎక్కువైందన్నారు. రోడ్లపై, ఇండ్ల ముందు డ్రైనేజీ తొవ్వేసి పాడుచేస్తున్నాయని తెలిపారు. వర్షాకాల దృష్ట్యా అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. అనంతరం కమిషనర్ సుమన్ రావును పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు దేప గోపాల్ రెడ్డి, వెంకటేష్ చారి, విక్రమ్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, బొట్టు వెంకటేష్, శ్రీనివాస్ రాథోడ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జీఎస్ఐ

అదనపు డైరెక్టర్ జనరల్‌గా వెంకటేశ్వరరావు



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ డివిజన్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నూతన అదనపు డైరెక్టర్ జనరల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌గా సిహెచ్ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. బండ్లగూడలోని జీఎస్ఐ సదరన్ రీజియన్ శిక్షణ సంస్థలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్, మిషన్ 5 విధులను నిర్వర్తించిన వెంకటేశ్వరరావు పదోన్నతి పొందారు. హైదరాబాద్ నగరం బండ్లగూడలోని జీఎస్ఐ కాంప్లెక్స్‌లో శుక్రవారం జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆధార్ల మహేష్, మధిర సత్యనారాయణలు, సదరన్ రీజియన్ హైదరాబాద్ అధికారులు, సిబ్బంది వెంకటేశ్వరరావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అభివృద్ధి కోసం అధికారులు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆధర్ల మహేష్, కార్యదర్శి దళిత రత్న మధిర సత్యనారాయణ, సీఈసీ, ఆర్ఈసీ సంఘం ప్రతినిధులు, సభ్యులు జి. శ్రీనివాసరావు, కిషోర్ కుమార్, మేఘరాజు, బి శ్రీనివాసరావు, కె నరేందర్, దయానందు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉరితాళ్లతో నిరసన



నవతెలంగాణ-హయత్ నగర్

హయత్ నగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా శుక్రవారం మెడకు ఉరి తాళ్లు బిగించుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ ప్రతి సారి ఎన్నికల్లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలకు పరిస్కారం చూపుతామని చెబుతూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం దిగి రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల జరిగిన బోనాలు, ఇప్పటికే పేరుకుపోయిన చెత్తతో గ్రామాలు కంపుకొడుతున్నాయని తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, గుండె శివకుమార్, బూర ప్రభాకర్ కనకయ్య, నరసింహ, రాజు భిక్షపతి, అశోక్, శ్రీరాములు, దానయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థను పునరుద్ధరించాలి



● సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ సిటీ కార్యదర్శి ఆర్. సంతోష్



నవతెలంగాణ-హయత్ నగర్

పాడైపోయిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ సిటీ కార్యదర్శి ఆర్.సంతోష్ కోరారు. ఎల్బీనగర్ పరిధిలోని వనస్థలిపురం, మున్సరాబాద్ బీఎన్‌రెడ్డి, హయత్ నగర్ వివిధ ప్రాంతాలలో పొంగిపొర్లు తున్న మ్యానుహోల్స్, లోతట్టు ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు ముందస్తు జాగ్రత్త వహించకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షా కాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొండం ఆనవాయితీగా మారిందన్నారు. నిజాం కాలం వేసినటువంటి డ్రైనేజీ వ్యవస్థను ఇంకా మార్చకపోవడం.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త డ్రైనేజీ వ్యవస్థను తీసుకురాక పోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని కోరారు. చిన్న చిన్న వర్షాలకే స్కూల్ బంద్ కావడం దీనికి నిదర్శనమన్నారు. వర్షానికి దెబ్బతిన్న ఇళ్లకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నవీన్ కుమార్, ఆర్ శ్రీనివాస్, ఏ వి కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి



● సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ - ఉప్పల్

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి.. లైగింకదాడులకు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రామంతపూర్‌లోని విశాల్ మార్ట్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ మణిపూర్‌లో జాతుల మధ్య వైరం ఏర్పడి మే 13న ఆ ఘటన జరిగిందని గుర్తుచేశారు. అంతేకాదు 150 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, భీష్మచారి, జి.యాదగిరి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

'కామినేని'లో

700 మందికి ఉచిత లివర్ సంబంధిత పరీక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ హెరటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కాలేయ పరీక్షలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం 700 మింది ఉచిత కాలేయ పరీక్షలను పొందినట్టు కామినేని హాస్పిటల్ ప్రకటించింది. ఈ ఉచిత కాలేయ పరీక్షల్లో భాగంగా హైపటైటీస్, బీఅండ్‌సీ, టీపీ, ఓఆర్ఎస్, ఫైబ్రో స్కాన్ పరీక్షలతోపాటు సీనియర్ హైపటాలజిస్ట్ కన్సల్టేషన్‌ను అందించారు. ఈ పరీక్ష తర్వాత కాలేయ వ్యాధులపై అవగాహన కల్పించి అవసం ైన వారికి తగిన మందులను సూచించారు. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్ సీనియర్ హైపటాలజిస్ట్ డాక్టర్ కావ్య దేన్దుకూరి మాట్లాడుతూ 'ఈ రోజు ఉచిత కాలేయ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న వారిలో 70 శాతిం మంది యువకులు, మధ్య వయస్కులే ఉన్నారు. పరీక్షించిన వారిలో 65శాతం మంది ఫ్యాటీ లివర్ సమస్య కలిగి ఉన్నారు. హాజరైన వారిలో దాదాపు అందరూ డయాబెటిస్ హైపర్టెన్షన్, ఇతర జీర్ణకోశ సంబంధిత వ్యాధుల్లో ఏదో ఒక సమస్య ఉంది. వారందరూ సరైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి. తగిన మందులతో పాటు తగిన జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచించాం' అని తెలిపారు.

'జేఎన్ఎన్ యూఆర్ఎం 32 ఇండ్లను మరమ్మత్తు చేయాలి'



నవతెలంగాణ - ధూల్‌పేట్

జేఎన్ఎన్ యూఆర్ఎం 32ఇండ్లకు ప్లాస్టింగ్, మరమ్మత్తులు చేయాలని రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ అన్నారు. కాలనీ కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రొలాండ్ రోస్‌కు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్ర నాయక్ నగర్ కాలనీలో 18 ఏళ్ల కిందట నిర్మించిన 32 ఇల్లు జేఎన్ఎన్ యూఆర్ఎం స్కీం కింద కట్టించిన ఇల్లు.. ఇప్పటివరకు ప్లాస్టింగ్ చేయించకుండా నిర్లక్ష్యంగా వదిలివేశారన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో కొన్ని ఇళ్లు కూలిపోయాయని, మరికొన్ని ఇళ్ళు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మరమ్మత్తులు చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఆ ఇళ్లను ఆధునీకరించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. 32 పేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని..బడ్జెట్ రాగానే బిల్డింగ్ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కిషన్, శ్రీను, సూర్య నాయక్, కృష్ణ, ముత్యాలు, బుజ్జి, సక్రి, పిప్లి బాయి, తారి బాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
శనివారం ౹ 29 జులై ౹ 2023 9

చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా కే. కవిత



నవతెలంగాణ-బోడుప్పల్
చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఆర్మూరు డిపో మేనేజర్ కే. కవిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన ఎస్. ఈసు గత నెల ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో కవిత బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికుల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతోపాటు సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సుబ్రమణ్యం, డిప్యూటీ సూపరింటెండెంట్ (ఫైనాన్స్) అశోక్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ (పర్సనల్) సత్యనా తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా
చర్లపల్లి డివిజన్ పరిధిలోని భగవాన్ కాలనీలో చేస్తున్న ఎలక్ట్రిక్ పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం పరిశీలించారు. తరచూ సమస్య రాకుండా నాణ్యమైన కేబుల్స్, లైట్లు అమర్చాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కాలనీవాసులు విశ్వ, బాల్ రెడ్డి, కనకరాజు గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, ఎలక్ట్రికల్ సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్ విశాల్ మార్ట్ వద్ద రూ.79 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ చేతన తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లోని అన్ని కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ సాయికిరణ్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, కాసం మహిపాల్‌రెడ్డి, కాకిపల్లి రవీందర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ బి.వి చారి, నంది కంటి శివ, దాచేపల్లి శ్రీధర్, పుట్టకృష్ణ, అక్బర్, జేసీబీ రాజు, కుమార స్వామి, శివ కుమార్, యాదమ్మ, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లోకి డీఈఓ అనుమతి లేకుండా లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం, జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వలేదన్నారు. ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలకు పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు. మధ్యాహ్నం భోజనానికి నిధులు లేవని, టీచర్ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. ఇన్ని సమస్యలు ఉంటే పరిష్కరించకుండా సమస్యలను తెలుసుకుని పోరాడే వారిని స్కూల్స్‌లోకి రావొద్దని ఆంక్షలు విధించడం సరికాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్‌లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఎక్కడున్న సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మరుగుదొడ్లు, నాణ్యమైన భోజనం, కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో గురవుతున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. సీఎం మనుమడే గచ్చిబౌలి బాలికల పాఠశాల గురించి వివరించి టాయిలెట్స్ లేకపోవడంతో మరమ్మతులు చేయించే దుస్థితి మన రాష్ట్రంలో ఉందన్నారు. కేజీబీవీలు కళాశాలకు అప్ గ్రేడ్ చేసి కనీసం భవనాలు లేకుండా పాఠశాలలోనే తరగతులు, డార్మెటరీ నిర్వహిస్తున్నా ఈ విద్యాశాఖ డైరెక్టర్ ఎక్కడా పర్యటించక పోగా.. కనీసం పట్టించుకున్న సందర్భం లేదన్నారు. మోడల్ పాఠశాలల్లో కనీసం టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, పక్కనే ఉన్న జిల్లాలో మోడల్ పాఠశాలలో ఉండాల్సిన టీచర్ల సంఖ్య కంటే చాలా తక్కువగా ఉందన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేయరు కానీ నిర్బంధాలు పెట్టి పోరాడే వారిని మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 24 వేల టీచర్స్ పోస్టుల భర్తీ లేదని, 30 లక్షల మందికి మధ్యాహ్న భోజన నిధులు పెంచలేదని, కేజీబీవీల్లో సరైన సదుపాయాలు కల్పన లేదని, టాయిలెట్స్, బాత్ రూమ్స్ నిర్మాణం లేదని తెలిపారు. "మన ఊరు-మన బస్తీ-మన బడి" పేరుతో వచ్చిన నిధుల గుత్తేదారులు యథేచ్ఛగా బిల్లులు పెట్టి దోచుకుంటుంటే చోద్యం చూశారు తప్ప కనీసం విచారణ కూడా చేపట్టలేదన్నారు. విద్యాశాఖ డైరెక్టర్ తక్షణమే మన ఊరు, మనబస్తీ, మన బడి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యనే విడుదలైన పీజీఐ రిపోర్ట్ నివేదికలే చెబుతున్నాయని విద్యావ్యవస్థ ఎలా ఉందో తెలుస్తుందన్నారు. రాష్ట్రం, ఇలాగే నోటీసులు ఇచ్చి, సర్క్యులర్స్ జారీ చేసే ప్రత్యేక రాష్ట్రం సాధన తర్వాత అప్రజాస్వామిక చర్యలు ఎందుకు అని, తక్షణమే ఈ చర్యలు విద్యాశాఖ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మౌలిక వసతులు కల్పించాలని కేటీఆర్‌కు వినతి



నవతెలంగాణ-ఉప్పల్
రామంతాపూర్ డివిజన్‌లోని కేసీఆర్ నగర్‌లో మౌలిక వసతులు కల్పించి, కాలనీవాసులకు ఇంటి నెంబర్లు కేటాయించి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న మంత్రి కేటీఆర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న మాట్లాడుతూ.. కేసీఆర్ నగర్‌లో సుమారు 5వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. కాలనీలో డ్రయినేజీ, మంచినీటి వసతి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నగర్ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల హనుమంత్ రెడ్డి, గంధం నాగేశ్వరరావు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలేరమేష్, మనీష్, బాలకృష్ణ ఉన్నారు.

సమస్యలను పర్కించండి : మాజీ మేయర్



నవతెలంగాణ- కాప్రా
ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కాప్రా సర్కిల్‌లోని ఆరు డివిజన్ల సమస్యలను పరిష్కరించాలని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాలనీ వాసులతో కలిసి శుక్రవారం కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ వాసుల భూ రిజిస్ట్రేషన్ గురించి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరారు. గతంలో ఎల్బీనగర్, ఓల్డ్‌సిటీ ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పరిష్కారం చూపించారని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో కూడా పైన పేర్కొన్న అంశాలు ఆ జాబితాలోకి వస్తాయని రామ్మోహన్ మంత్రికి తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్ మున్సిపల్, పరిశ్రమల శాఖ అధికారులను సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, హన్మంతరెడ్డి ఉన్నారు.

వరద సమస్యలను పరిష్కరించాలి



- కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి
- జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-కాప్రా
నగరంలో వరద సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం బీబ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వరద సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ ముట్టడికి ఉప్పల్ నియోజకవర్గం బీబ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వెళ్లారు.

మణిపూర్ నిందితులను శిక్షించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-ఉప్పల్
మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగికదాడికి పాల్పడ్డ నర హంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రామంత పూర్‌లోని విశాల్ మార్ట్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ఎర్రం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మణిపూర్ ఘటనకు భారతావని తలదించుకుంటున్నాయి. జాతుల మధ్య వైరం ఏర్పడి మే 13న జరిగిన ఘటనలో 150 మంది చనిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం కన్పించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పించుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుమారస్వామి, భీష్మచారి, యాదగిరి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

'సీఎం సహాయనిధి వరం'

నవతెలంగాణ - జవహర్‌నగర్
పేద ప్రజల వైద్యానికి సీఎం సహాయ నిధి ఎంతో భరోసా అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్ లోని 7వ డివిజన్ బీజేఆర్‌నగర్‌కు చెందిన పెద్దోళ్ల లక్ష్మి అనారోగ్యంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో ఆమెకు మంజూరైన రూ.లక్ష చెక్కును మంత్రి మల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న సమక్షంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పేదలకు ప్రభుత్వ దవాఖానాల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ దవాఖానాలకు పోవాలంటే ప్రాణం పోతుందని భయపడేవారని వివరించారు. కార్యక్రమంలో నవీన్‌కు మార్ గౌడ్, సోమరాజు, కనకయ్య పాల్గొన్నారు.



జీపీ సిబ్బందికి రెయిన్ కోర్టులు



నవతెలంగాణ - మేడ్చల్
మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ పం చాయతీ సిబ్బందికి రెయిన్ కోర్టులు అందజేసినట్టు ఎంపీపీ రజితా రాజుమల్లారెడ్డి, సర్పంచ్ గీతాభాగ్యరెడ్డిలు తెలిపారు. పంచాయతీ సిబ్బంది గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతాయి తెలిపారు. ఎండలో, వానలో తడుస్తూ గ్రామ పరిశుభ్రతకు ప్రాణాలను లెక్కచేయకుండా శ్రమిస్తున్న సిబ్బంది సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు దామోదర్ రెడ్డి, సుష్మ శ్రీనివాస్, కవిత సుదర్శన్, నాయకులు భాగ్యరెడ్డి, తలారి అశోక్, శ్రీరామ్ రెడ్డి, సారా రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో బాక్స్ కెనాల్ ఏర్పాటు చేయాలి



- కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్
- నాగారం మున్సిపల్ చైర్మెన్, కమిషనర్‌లకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-కీసర
నాగారం మున్సిపాలిటీలోని ముంపు ప్రాంతాల్లో బాక్స్ కెనాల్ ఏర్పాటు చేసి ప్రజలకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజేంద్రకుమార్‌లకు 7 వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ మాట్లాడుతూ.. దమ్మాయిగూడ నుంచి కోమటికుంట, బీఎంఆర్, దాసకుంట మీదుగా చర్లపల్లి చెరువు వరకు గ్రామ నక్ష ప్రకారం 65 ఏండ్లనుంచి నుంచి నీరు ఎటువైపు వెళ్తుందో అటువైపు వెళ్లేలా శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కాప్రా నుంచి వచ్చే నీరు నాగారం అన్నారాయిని చెరువు వరకు, పెద్దకపు నుంచి చర్లపల్లి చెరువు వరకు బాక్స్ కెనాల్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు పడితే ఎల్లమ్మ కాలనీ, బీఎన్ఆర్ ఉషోదయ, మీసేవా గార్డెన్, జీపీ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ, బాలాజీ కాలనీ, శ్రీసాయి శుక్ల సంఘమిత్ర ప్రగతి ఎన్‌క్లేవ్, శిల్పా నగర్ కాలనీ, సాయి నివాస్ కాలనీ, బీఎం ఆర్ ఎన్‌క్లేవ్ నుంచి చర్లపల్లి చెరువు వరకు వరద వస్తుండడంతో ముంపునకు గురవుతున్నాయని చైర్మెన్ కమిషనర్‌కు వివరించారు. వర్షం నీరుతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారంగా బాక్స్ కెనాల్ ఏర్పాటు చేసి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కాలనీల వాసులు పాల్గొన్నారు.

వరద సమస్యను పరిష్కరించాలి



- టీపీసీసీ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-కీసర
నాగారం మున్సిపాలిటీలో 32 కాలనీల ప్రజలు వరద ముంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్‌తో కాంగ్రెస్ నేతలతో కలిసి వరద సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దమ్మాయిగూడ, జవహర్‌నగర్ ప్రాంతాల్లో కురిసిన వర్షపునీరు నాగారంలోకి వస్తుండడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని పేర్కొన్నారు. సరైన భూగర్భ డ్రయినేజీ లేకపోవడంతో మురుగునీరు, వర్షపునీరు రెండు వరదగా మారి 32 కాలనీలను ముంచెత్తుతుందని తెలిపారు. అధికార పార్టీ నాయకులు వరద కలువలను కేవలం 8 వందల మీటర్ల దూరంలో ప్రధాన రహదారి గుండా తీసుకువెళ్లి నాలాలో కలపడలేదన్నారు. ప్రధాన రహదారి వెంట అధికార పార్టీ నాయకుల స్థలాలు ఉండడంతో వంకర టింకరగా 3 కిలోమీటర్ల దూరంలో నాలాను నిర్మించాలనే దురుద్దేశంతో ఉన్నారని చెప్పారు. వారి విధానాలతో కాలనీల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లే చర్యలను కాంగ్రెస్ ఖండిస్తుందన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న ఈ సమస్యను కాలనీవాసులు కేవలం ఎంపీ టీపీసీసీ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరి వర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చామని కాలనీవాసులు తెలిపారు. దీంతో హరి వర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి సమస్యలను కలెక్టర్‌కు వివరించారని కాలనీవాసులు తెలిపారు. దీంతో జేసీని సమస్యలపై చర్యలకు ఆదేశించినట్టు తెలిపారు. పీర్జాదిగూడ నుంచి మురుగునీరు, వరదనీరు తొలగించాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌తో జరిగిన చర్చలో హరివర్ధన్ రెడ్డితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పంగ హరిబాబు, మాజీ ఎంపీటీసీ వంగా ముత్యాలు, పరమేష్, ఎస్సీసెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పక్షవాతం బాధితుడికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా
కాప్రా డివిజన్ సాయిరాం నగర్‌కు చెందిన మామిడాల నరేందర్ కొన్ని రోజుల నుంచి పక్షవాతంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్‌గౌడ్, ఇంద్రయ్య, బాలు నాయక్, కొండల్‌రెడ్డి, వస్త్రాల వెంకటేశ్, గంజేందర్ రావు, శ్రీకాంత్ గౌడ్, బైరి భాస్కర్ గౌడ్, మల్లారెడ్డి, సికిందర్, మచ్చా పాండు గౌడ్, మరాఠీ రవీందర్ రావు, మచ్చ శ్రీకాంత్ గౌడ్, గణేశ్ తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి బీఎల్ఆర్ ట్రస్టు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా
కాప్రా డివిజన్ గొల్ల బస్తీకి చెందిన ముంతాజ్‌బేగం (60) క్యాన్సర్‌తో మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి మృతురాలి కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట గూడ ఇంద్రయ్య, మచ్చా శ్రీకాంత్ గౌడ్, దవ్వులు, కృష్ణ, అజ్జు, అబ్బు, లోహిత్, నబ్బు తదితరులు ఉన్నారు.

పెద్ద చెరువుకు జలకళ

నవతెలంగాణ-శామీర్‌పేట
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శామీర్‌పేట పెద్ద చెరువు నిండి అలుగు పారుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో శుక్రవారం చెరువు వద్ద మేకపోతును బలిచ్చి మొక్కులు చెల్లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శామీర్ పేట సీఐ నిరంజన్‌రెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ప్రజలు చెరువును వీక్షించి సెల్ఫీలు దిగారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనితాలాలయ్య, జేసీ సేవాదళ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్‌ఖాన్, ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, రైతు సహకార సంఘం ఉపాధ్యక్షులు ఐలయ్య యాదవ్ తదితరులున్నారు.



రాష్ట్రంలో ఆరోగ్య సేవలు మెరుగు



నవతెలంగాణ -కాప్రా
రాష్ట్రంలో ఆరోగ్య సేవలు ఎంతో మెరుగు అయ్యాయని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. శుక్రవారం జమ్మిగడ్డలోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ బి12 ఇంజక్షన్ తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో, బస్తీ దవాఖానాలో చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఇదే ఆరోగ్య కేంద్రంలో బీజేఆర్ కాలనీ అధ్యక్షులు రహీం సలీమున్ షాకిర చికిత్స చేయించుకున్నారు. ఆమెను శ్రీదేవి పరామర్శించారు. ఆమె వెంట డాక్టర్ రమాదేవి, కవిత, సునీల, ఉష, తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్ సమస్యలపై కేటీఆర్‌కు వినతిపత్రం అందజేత




నవతెలంగాణ-ఉప్పల్
చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ డివిజన్‌లోని సమస్యలపై ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లోని నార్త్ కళ్యాణ్‌పురి కాలనీ లే అవుట్‌ను ఓపెన్ స్పేస్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్పించాలని మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జోన్ మార్పిడిలో భాగంగా కోటి 42 లక్షల రూపాయలు కట్టాల్సిఉండగా జీవో కాపీలో ఉండడంతో దానిని 50శాతానికి కుదించాలని కేటీఆర్‌ను కోరారు. రుసుం తగ్గించే ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు రోడ్లు ధ్వంసమయ్యాయని వాటి మరమ్మతుకు నిధులు కేటాయించాలని కోరారు. చిల్కానగర్ డివిజన్‌కు 50 పడకల ఆస్పత్రి, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ సాంక్షన్ చేయాలని కోరినట్టు కార్పొరేటర్ బన్నాల గీత తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, బాకాల నారాయణ రెడ్డి, మహమూద్, శ్యామ్, బాలు ఉన్నారు.

వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపండి : పద్మారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్
బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో వక్ఫ్ భూమి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బోడుప్పల్ 6వ డివిజన్ కార్పొరేటర్ పద్మారెడ్డి మంత్రి కేటీఆర్‌ను కోరారు. శుక్రవారం నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. వక్ఫ్ బోర్డు భూ సమస్యతో స్థలం కొనుగోలు చేసిన వారు ఇండ్లు నిర్మాణానికి, స్థలం విక్రయానికి అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. 2018 వరకు ఈ స్థలంలో నిర్మాణాలు జరిగాయని తెలిపారు. ఎవరో ఫిర్యాదు చేశారనే కారణంతో భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డు భూములు కేవలం బోడుప్పల్‌లోనే వేల కుటుంబాలు ఉన్నాయని చెప్పారు. ఈ సమస్యపై కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కేటీఆర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మన్నారి కాలనీ సంక్షేమ సంఘం ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బోనాల చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-ఉప్పల్
ఆషాఢ మాస బోనాల చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి భాగ్యలక్ష్మితో కలిసి ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయడానికి చెక్కులను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, లేత ఆకుల రఘుపతి రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, కాకిపల్లి రవీందర్ రెడ్డి, నంది కంటి శివ, అక్బర్, సాయి, నాగిరెడ్డి, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐకి బీఆర్ఎస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్‌లో బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించినందుకు ఉప్పల్ సీఐ గోవింద్ రెడ్డిని బీఆర్ఎస్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వేముల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఉప్పల్ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సహకరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి భూపాల్ రెడ్డి, నాయక్ వెంకటేశ్వర్‌రావు, వేముల వెంకట్ రెడ్డి, వీరేష్, సురవి సత్యపాల్‌రెడ్డి, నేమల మైసయ్య, వెంకటేష్, ప్రవీణ్ కుమార్, వంశీ, రూపాని మల్లే తదితరులు ఉన్నారు.

మేయర్‌కు ముస్లిం మైనారిటీ సభ్యుల వినతి



నవతెలంగాణ-దుండిగల్

పేద ముస్లిం మైనారిటీ సోదరుల కుటుంబీకుల ఉపాధి కోసం లక్ష రూపాయల లోన్ మంజూరుకు కృషి చేయాలని శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలను గోపాల్ రెడ్డిని ముస్లిం మైనారిటీ సభ్యులు కలిసి కోరారు. ఈ సందర్భంగా మేయర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి జీవనోపాధికి మైనారిటీ సోదరులకు అర్హులకు ప్రభుత్వ పథకాలను అందించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు ఇంద్రజిత్ రెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వాణి, ఎస్ఎంసీ ముస్లిం మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ సలీం,సభ్యులు మహమ్మద్ శంషుద్దిన్, నయీముద్దిన్,మహమ్మద్ సమీర్, షకీల్, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంత వాసులకు అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని, ఎల్లమ్మ బండ లో, నీట మునిగిన సిక్ బస్తి ప్రాంత వాసులకు ,అల్పాహారం, పాలు ,బిస్కెట్లను తెలంగాణ ఉద్యమ కారుడు సిల్వర్ మనీశ్ కుమార్ పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి ఎళ్ళమ్మబండ సిక్కుల బస్తి లో, దాదాపు 20 ఇండ్ల వరకు వరద ముంపునకు గురై, వారి ఇండ్లల్లోని బియ్యం ,పప్పులు తడిచిపోవడంతో ముంపు ప్రాంతంలో సిల్వర్ మనీష్ కుమార్ బందం పర్యటించి బస్తీ వాసుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జోహార్ సింఘ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పలి ్లనియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రారంభం కాబోయే పాదయాత్రకు సంబంధించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో, ఈ తొమ్మిదన్నరేండ్ల కాలంలో నియోజ కవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివద్ధి చేశామని తెలిపారు, ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సదుపా యాలకు పటిష్ట చర్యలు చేపట్టామని, వరద నీరు రోడ్ల పై ప్రవహించకుండా భూగర్భ పైప్‌లైన్‌ల ద్వారా చర్యలు చేపట్టామని, ఇందుకు నిదర్శనమే ఇటీవల కురిసిన భారీ వర్షాలు కూడా తట్టుకోగలిగామని అన్నారు. ఒకప్పుడు చిన్నపాటి వర్షానికి మోకాళ్ళ లోతు వరకు నీరు నిండేదని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇవన్నీ ప్రజలకు తెలియచెప్పే బాధ్యత, అలాగే సంక్షేమ పథకాల విషయంలో రాష్ట్రం ఏ స్థాయిలో ఉందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని వివరించారు. ఈ పాదయాత్రలో సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే బాధ్యత చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని. ప్రజలు కూడా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల మిస్సింగ్ పోస్టర్లు

● సోషల్ మీడియాలో హల్ చల్



నవతెలంగాణ - కూకట్‌పల్లి

వరదల దెబ్బతో ప్రజా ప్రతినిధులు మిస్సింగ్ అంటు పోస్టర్లు హల్‌చల్ చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లో కొన్ని ఇండ్లలోకి వరద నీరు చేరింది. దాంతో కాంగ్రెస్ కూకట్ పల్లి సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగల్‌రావు ముంపు ప్రాంతంలో పర్యటించి వారిని పరామర్శించి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మిస్సింగ్ అంటూ ప్ల కార్డులు ప్రదర్శించారు. తరువాత ఎమ్మెల్యే కృష్ణారావు సైతం ముంపు ప్రాంతాల బాధితులను పరామర్శించి ,అధికారులతో బాధితులకు సాయం అందేలా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మిస్సింగ్ అంటూ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు స్టిక్కర్లు అతికించారు. అందులో 2020 రెయిన్ సీజన్, 2023 రెయిన్ సీజన్‌లలో ఎంపీ రేవంత్ రెడ్డి మిస్సింగ్ అని ఉంది. దాంతో తమ పార్లమెంట్ నియోజకవర్గంలో రేవంత్ ఎప్పుడూ కనబడలేదు అంటూ పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ విధంగా ఇరు పార్టీల నేతలు మిస్సింగ్ అంటూ ప్రదర్శించడం సోషల్ మీడియాలో వైరలైంది.

ఇఎస్‌సీఐలో జాతీయ శిక్షణా తరగతులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజనీరింగ్ విద్యావిధానంపై మరింత పరిశోదన జరగాల్సిన అవసరముందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేసిక్స్, ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్‌తోపాటు మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర అంశాలపై శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ స్పాన్సర్‌తో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. గచ్చిబౌలీలోని ఇఎస్‌సీఐ క్యాంపస్‌లో ఈనెల 24 నుంచి 28 వరకు ఐదురోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం మొదటి రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జీ.రామేశ్వర్‌రావు, టెక్ మహీంద్రా బ్లాక్‌చెయిన్ డెవలపర్ సాయి ప్రశాంత్, ఇఎస్‌సీఐ నోడల్ ఆఫీసర్ సాయి కిషోర్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు, పరిశ్రమలకు చెందిన నిపుణులు పలుసూచనలు, సలహాలను అందించారు. ముఖ్యంగా శాస్త్రసాంకేతికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భగంగా ఇఎస్‌సీఐ డైరెక్టర్, గౌరవ అతిథి డాక్టర్ జీ.రామేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎస్‌సీఐలో అందిస్తున్న వివిధకోర్సులు, వాటి ప్రాధాన్యతలపై వివరించారు. ముఖ్యంగా 80శాతం విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులను ఎంచుకోగా, 20శాతం మంది విద్యార్థులు వివిధ కోర్సులను ఎంచుకుంటున్నారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యావిధానంపై మరింత పరిశోదన జరగాల్సిన అవసరముందని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. ఇందుకు పరిశ్రమలు, విద్యాసంస్థలు, ముందుకు రావాలన్నారు. పరిశోధనలో జరగాలని అభిప్రా యపడ్డారు. అసోసియేషన్ మినిస్ట్రీస్‌లో సమాజ అభివృద్ధికి ఇలాంటి కోర్సులను ప్రొత్సాహిస్తున్నందుకు ఇఎస్‌సీఐ బృందాలను ప్రత్యేకంగా అభినందించారు.

వరద ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, పీజేఆర్ నగర్ కాలనీ సిక్కుల బస్తీ, గురు గోవింద్ సింగ్ కాలనీలో వరద నీరు రోడ్లమీద పొంగి ప్రవహిస్తుండడంతో కొనసాగుతున్న సహాయక చర్యలలో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ వి.మమత, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎస్ఐ శ్రీకాంత్, మాన్ సూన్ సిబ్బందితో కలిసి వరద ముంపు ప్రాంతాలలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పరిస్థితులను, సహాయక పనులను పరిశీలించారు. జోనల్ కమిషనర్ కాలనీ వాసులతో స్వయంగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. కాలనీ ప్రజలు మాటాడుతూ గురువారం కన్నా శుక్రవారం పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉందని, చాలా ఇండ్లలో ఉన్న వరద నీరు సమస్య ప్రస్తుతం క్లియర్ అయ్యిందన్నారు. విపత్తు సమయంలో వెంటనే సహాయ చర్యలు అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్‌కు, జీహెచ్ఎంసీ సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, సంగమేష్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, మారుతి, రాజు, పద్మయ్య సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే వికలాంగులకు భరోసా



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే వికలాంగులకు భరోసా అని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ అన్నారు. సుభాష్‌నగర్ 130 డివిజన్‌కు చెందిన తిరుపతి అంగవైకల్యంతో పని దొరకక, ఇబ్బంది పడుతుంటే స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తిరుపతి సహకారంతో ఆయన టీ స్టాల్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం భాస్కర్ ముదిరాజ్, రాజు ముది రాజ్, కృష్ణ, బూర్ను, వేణు, తిరుపతి కుటుంబ సభ్యులతో కలిసి టీస్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు అందే అన్ని సంక్షేమ పథకాలు వారికి అందేలా చూస్తామన్నారు.ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా చూస్తామన్నారు.

బాధితులకు రూ. 10,000 నష్ట పరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

గ్రేటర్ హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాల బాధితులకు పదివేల రూపాయల సాయం అందించాలని కాంగ్రెస్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం గన్ పార్క్ నుంచి పాదయాత్రగా బయలుదేరి జీహెచ్ఎంసీ ఆఫీస్ ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌ను డల్లాస్ చేస్తానని కేసీఆర్ చెప్పారని.. డల్లాస్ అవసరం లేదు వర్షంనికి జలమయం కాకుండా శాశ్వత పరిష్కారం చూపితే చాలు అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వాని వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అల్వాల్ మున్సిపల్ మాజీ చైర్మన్ జీవకన్, డోలి రమేష్, వీ శ్రీనివాస్ గౌడ్, వీడియో కన్వీనర్ గుత్తి రామచందర్, శ్రీనివాస్ యాదవ్, కేశెట్టి రాములు, రాజేష్ గౌడ్, నాగేష్ గౌడ్, ప్రవీణ్, పవన్, విట్టల్ ముదిరాజ్, బుచ్చిబాబు, యూ సాయికుమార్, వేణు, సూర్య ప్రకాష్, ఉదయ్ బాబు, షేక్ ఏ బి బ్లాక్ ల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నాలా అభివృద్ధి పనులతో తొలిగిన వరద ముప్పు

● ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీని ఎన్ క్లేవ్, ఆభరణ మెడోస్ లో శుక్రవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వర్షాకాలం వచ్చిందంటే ఈ ప్రాంతం అంతా వర్షపు నీటితో ముంపునకు గురయ్యేదన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్ల రూపాయలు వెచ్చించి ఎస్.ఎన్.డి.పి పథకం ద్వారా చేపట్టిన నాలా అభివద్ధి పనుల వల్ల ఈ సమస్య తోలింగింది అన్నారు. అంతర్గత భూగర్భ డ్రయినేజీ పనులను త్వరలోనే పూర్తిచేసి, కాలనీలో ఎటువంటి సమ స్యలు లేకుండా చేస్తామని తెలిపారు. వర్షాల వల్ల అధికా రులు అందరు అప్రమతంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ నాగమణి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జీ.ఎం. శ్రీధర్ రెడ్డి, ఈ ఈ కృష్ణచైతన్య, ఏఎమ్‌హెచ్ ఓ మంజుల, డీఈఈ భాను, డీజీఎం రాజేష్, ఏఈ సురేందర్ నాయక్, మేనేజర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను ఆయన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.

దుండిగల్ : దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో నివాసం ఉంటున్న వంపుగూడెం శాంతమ్మ పురాతన ఇల్లు గురువారం రాత్రి కూలిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శుక్రవారం వారిని పరామర్శించారు. బాధితురాలి కుటుంబానికి రూ. లక్ష రూపాయలను ఆర్థిక సహాయాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ అన్ని విభాగాల అధికారులందరూ సమీక్షించు టకుంటూ నియోజకవర్గ పరిధిలోని పురాతన భవనాలను గుర్తించి వాటిలో నివాసముంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాల్ గూడ నుంచి పవన్ మోటార్స్ వరకు రూ. 26 లక్షల తో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఏఈ దివ్యజ్యోతితో కలిసి శుక్రవారం పరిశీలించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాలకు మేయర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-దుండిగల్

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ కలిశారు. ఈ సందర్భంగా బాచుపల్లి ప్రాంతంలో బోనాలు ఉత్సవాలు సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంద్రజిత్ రెడ్డి ,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారంలోని శ్రీకట్ట మైసమ్మ అమ్మవారిని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్ , భౌరంపేట్ పీఏసీఎస్ చైర్మెన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, నూతన ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, రాఘవరెడ్డి, వారాల మహేష్ , అంగడి మల్లేష్, యాదిరెడ్డి, వారాల శేషు తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్తూపం, అసెంబ్లీ వద్ద నుండి జిహెచ్ఎంసి కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి నిరసన నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వరదలతో నష్టపోయిన వారికి నష్ట పరిహారం ప్రకటించాలి

నవతెలంగాణ-బాలానగర్

జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మీడియా ఇన్‌చార్జి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్, కూకట్ పల్లి నియోజకవర్గం టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్‌లో గత 5 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జన జీవనం అతలాకుతలం అయిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్, కేటీఆర్‌లు నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తూ వర్షాకాలంలో కనీస ముందస్తు చర్యలు చేపట్టలేదని మండి పడ్డారు. వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో



సహాయక చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు రూ. 10 వేల చొప్పున సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే జిహెచ్ఎంసి ఎన్నికలకు ముందు వరదలు వస్తే రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటించిన కేసీఆర్ ఇప్పుడు కూడా వరదలతో నష్టపోయిన వారికి నష్ట పరిహారం ప్రకటించాలన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోల లక్ష్మి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణా రాజ్ పుత్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, ఫతే నగర్ డివిజన్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, బాలానగర్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, అరుణ్ గౌడ్, శేఖర్ గజానంద్, అరుణ్ పిళ్ళై మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ మల్కాజిగిరి పరిశీలకుడు డా: మల్లు రవి, మాజీ ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎంపీ వి. హన్మంత రావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్



ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కార్యకర్తలు జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడికి యత్నించగా వారిని పోలీసులు అమానుషంగా అడ్డుకుని అరెస్టులు చేయడం సరికాదనిఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ సంధ్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మెన్ మధుసూదన్, సీనియర్ నాయకులు జావేద్ అలీ, శామ్యూల్, గద్వాల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోడి నరేష్ ముదిరాజ్, ఓల్డ్ బోయిన్ పల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ అస్లాం, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, అరుణ్ పిళ్ళై, బాలానగర్ మాజీ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో పాలక ప్రభుత్వం విఫలమైందంటూ శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివా రెడ్డి జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఏటా వరదలు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ

● పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం డిమాండ్



చర్యలు చేపట్టకపోవడమే ప్రస్తుత వరదలకు కారణమని జ్యోత్స్న శివా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లి : జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు పాల్గొని మాట్లాడారు. వరదల్లో చిక్కుకుపోయిన బాధితులను జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవట్లేదని, ఈ ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసిసి డాక్టర్ సెల్ చైర్మన్ విశ్వతేజ , బీ బ్లాక్ అధ్యక్షులు రాఘవేందర్, సతీష్ , సంతు , వేణు, ఇలియాస్, అడ్డూ, అస్లం, సలీమ్, జాకీర్ వాహిద్, ఇస్మాయిల్, గోవింద్ గౌడ్, గురుమూర్తి, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జేఎన్టీయూహెచ్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ డైరెక్టర్ గా. నూతనంగా నియమితులైన ప్రొఫెసర్ వసుమతి ని శుక్రవారం విద్యార్థి సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ యూనివర్సిటీ చరిత్ర లో మొట్ట మొదటి గిరిజన మహిళ ప్రొఫెసర్ వసుమతి కి డైరెక్టర్ గా అవకాశం కల్పించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నరసింహ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతీ ఒక్క సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గొప్ప మానవత వాది, అభినవ పూలే వీసీ ప్రొఫెసర్ కట్ట నర్సింహారెడ్డి, ప్రో. బి.బాలు నాయక్‌లు అని వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఎరవెల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్, విశ్వగ్న తేజ, విపుల్, విద్యార్థులు సిదార్ధ, తేజ, శ్రవణ్, రోహిత్, జాహ్నవి, సాయి ప్రియ, ఉషా పాల్గొన్నారు.

నెట్‌లింక్స్ లిమిటెడ్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు ప్రకటన

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పూర్తిగా కన్వర్జ్ అయిన నెట్‌వర్కుల ప్లాట్‌ఫాంలకు (డేటా, వాయిస్, వీడియో) సేవలు అందించే ప్రముఖ ఐఎస్‌పీ, ఐటీ/ఐటీఈఎస్ సేవల సంస్థ అయిన నెట్‌లింక్స్ లిమిటెడ్ జూన్ 30తో ముగిసిన మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. నెట్‌లింక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రమోటర్ డాక్టర్ మనోహర్ లోకరెడ్డి మాట్లాడుతూ 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నెట్ లింక్స్ క్యూ1 ఆదాయాలతో బలమైన పునాది వేసింది. కంపెనీ అద్భుతమైన టాప్-లైన్, బాటమ్-లైన్ పనితీరుకు 2023 ఆర్థిక సంవత్సరం చివరిలో పొందిన రూ.112 మిలియన్ల కాంట్రాక్ట్ కారణమైంది. దీనికితోడు 2023 ఆర్థిక సంవత్సరం నుంచి భారత ఆర్థిక వ్యవస్థ సాధిస్తున్న వృద్ధి వేగం 2024 ఆర్థిక సంవత్సరంలో మా పరిశ్రమ, ఖాతాదారులకు అవకాశాలను పెంచుతుందని భావిస్తు న్నాం. ఐఎస్‌పీ, ఐటీ/ఐటీఈఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆడియో వీడియో స్ట్రీమింగ్ సర్వీసులు, యునై టెడ్ కమ్యూనికేషన్ సర్వీసుల రంగంలో మా సామర్థ్యాలను ప్రదర్శించడానికి మేం చాలా ఉత్సాహంగా ఉన్నాం. క్లయింట్లకు వ్యాపార సామర్థ్యంలో సహాయపడటానికి, వారి మార్కెట్లలో పోటీలో ముందు ఉండటానికి వారికి సహాయపడుతుంది' అని తెలిపారు.



దాశరథి సినారెల స్ఫూర్తి నేటి కవులు అందిపుచ్చుకోవాలి

- సాహిత్య అకాడెమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్

నవతెలంగాణ-కల్చరల్

నిరంకుశ పాలన పట్ల దాశరథి క్రిష్ణమాచార్య చూపిన ధిక్కార స్వరం, సి.నారాయణరెడ్డి కవితల్లో చూపిన మానవీయత నేటి కవులు స్ఫూర్తి గా అందిపుచ్చుకోవాలని సాహిత్య అకాడెమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ కోరారు. శ్రీ త్యాగరాయ గన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో ఎందరో మహానుభావులు కార్యక్రమంలో భాగంగా దాశరధి కృష్ణామాచార్య, డాక్టర్. సి.నారాయణ రెడ్డి ల జయంతి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా జూలూరి గౌరీ శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఆధునిక కాలంలోనూ ఆధిపత్య శక్తులు సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తున్నాయని.. సినారె మనిషి మానవత అంశంగా కవితలు అల్లారని.. దాశరధి నిరంకుశత్వం పై అగ్ని ధార కురిపించారని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సినారెకు గాన సభతో అనుబంధం ఎక్కువ అని, ఇతర వేదికల కన్నా గాన సభ కార్యక్రమాలకు ప్రధాన వేదిక కాకుండా చిన్న కళా వేదిక లను ప్రాధాన్యత ఇచ్చేవారని గుర్తు చేశారు. సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, గుడిబండి వెంకట రెడ్డి,గాయని తోట శ్రీలక్ష్మి పాల్గొన్నారు

సినారె నివాళిలో సీఎం మాటల అద్భుతాలు.. చేతల్లో బుద్బుధప్రాయాలు

నవతెలంగాణ-కల్చరల్



సాధారణంగా జరగని విశేషం 2017 జూన్ 13 నాటి దిన పత్రికలలో చోటు చేసుకొంది. ఒక కవి మరణ వార్త పతాక శీర్షిక ప్రచురించటం గతానికి భిన్నంగా ఏ కవులు కళాకారులకు కానీ దక్కని అరుదైన గౌరవం. 2017జూన్12 న విఖ్యాత కవి పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి మరణ వార్త దాదాపు అన్ని దిన పత్రికలు ప్రధాన వార్తగా ప్రచురించి ఆయనకు నివాళులు అర్పించాయి. అదే జూన్ 14 వ తేదీ అద్భుత దృశ్యం... జూబిలి హిల్స్ మహా ప్రస్థానం లో అశేష జనవాహిని అశ్రు తర్పణాలు మధ్య సినారె భౌతిక కాయం పేటిక రాగా ముఖ్యమంత్రి కే.సి.ఆర్. ఎదురేగి ఆ పేటిక తన భుజంపై ఎత్తుకోవటం. గతంలో ఎవరికీ జరుగని విధంగా ఒక కవికి జరిగిన ఘన మైన వీడ్కోలు. శ్రీనాధ కవి సా ర్వభౌమ కూడా నాడు రాచ గౌరవాలు మర్యాదలు పొంది ఉండవచ్చు కానీ ఆయన అంత్యదినాలు మాత్రం బాధా కరం. సినారెను ఆధునిక కవి సార్వభౌమునిగా పోల్చవచ్చు. సినారె అంత్యక్రియలులో కె.సి.ఆర్ వీడ్కోలు పలికిన సందర్భం కవి పండిత జన మండలిని ఆకట్టుకొన్నది అన్నది వాస్తవం. సినారె కు జన వాహిని నివాళుల పరవళ్ళ ను ముఖ్యమంత్రి కే.సి.ఆర్ లో కల కవి హృదయం తో పాటు రాజకీయ చతురతతో తనవైపు ప్రశంసల కెరటాలు గా తిప్పుకొగలిగారు. అదే ఊపు లో ప్రభుత్వపరంగా సినారెను గౌరవిస్తూ ఆయన స్మృతి శాశ్వతంగా నిలిచేలా అద్భుత ప్రకటనలు చేశారు సినారె జన్మించిన హనుమాజీ పేట సిరిసిల్ల లతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రధాన్యమైన స్థలంలో విగ్రహం ప్రతిష్ఠ చేస్తామన్నారు. ప్రతి ఏటా సినారె జయంతి ని అందరూ గర్వపడేలా నిర్వాహిస్తామని తెలి పారు. సినారె విజ్ఞాన కేంద్రం రాజధాని లో నిర్మిస్తామని ప్రకటించారు.

2023 సంవత్సరం జులై 29 తేది సినారె 93వ జయంతి. ఏడేండ్ల కాలంలో కేసీఆర్ మరోసారి రాష్ట్ర సారధి అయ్యారు. ఆయన సినారెకు నివాళులు గా చేసిన అద్భుత ప్రకటనలు కార్యాచరణలో బుద్భుద ప్రయాలుగా మారాయని ప్రజలు భావిస్తున్నారు. సిరిసిల్ల హన్మజిపేటలో గాని భాగ్య నగరంలో కానీ సినారె విగ్రహ ప్రతిష్టకు ముహూర్తం రాలేదు. ప్రభుత్వ నిర్వహణ లో సినారె జయంతి గత ఆరేండ్లుగా ఏదో చేశాం అన్న విధం గా చేసేస్తున్నారు. ఇక విజ్ఞాన కేంద్రం విషయంలో బంజారా హిల్స్ లో స్థలం కేటాయించి 2022జులై 29 న మున్సిపల్ శాఖ మంత్రి కే.టీ.ఆర్ పునాది రాయి కూడా వేశారు. అప్పటి నుంచి పనుల్లో కదలిక లేదు.


కాగా ముఖ్యమంత్రి కే.సి.ఆర్ కు సాహిత్య రంగ పరంగా చూస్తే స్పందించే కవి హృదయం ఉన్నట్లు కొన్ని కొన్ని సందర్భాలలో తెలుస్తుంది. లేకుంటే రెండు మూడు ఏవో కవితలు రాసి కవిగా చెప్పు కొనే వారికి సైతం ప్రపంచ తెలుగు మహా సభల్లో లేదా ఇటీవల జరిగిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో కవి సమ్మేళనం లో గాని స్వీయ కవిత చదివిన ప్రతి ఒక్కరినీ నగదు పారితోషికంతో గౌరవించడం గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ లేదు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో కాళోజీ, దాశరధి పేరిట పురస్కారాలు ప్రతి ఏటా ప్రముఖ కవికి లక్ష నగదు బాహుకరించటమూ విశేషమే. మరి సినారె విషయంలో ముఖ్యమంత్రి తన ప్రకటన లు కార్యాచరణ పట్ల ఎందుకు ఉదాసీనం గా ఉన్నారో అర్థం కావటం లేదని పలువురు అనుకుంటున్నారు. సినారె కుటుంబ సభ్యులే ఆయన జయంతి నాడు ఐదు లక్షల నగదు పారితోషికం తో ప్రముఖ కవి ని ఎంపిక చేసి ప్రతి ఏటా సత్కరిస్తున్నారు. పలు సంస్థలు సినారె జయంతిని వివిధ వేదికలపై వారాల తరబడి నిర్వహిస్తున్నారు. సినీ కవిగా సమాన్య జనులకు చెరువ అయిన సినారె కావ్య కర్తగా కవి పండితులకు అభిమానులు. విద్యా రంగంలో ఉపన్యాసకునిగా, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునిగా ఆయనకు శిష్య ప్రశిష్య ఏకలవ్య శిష్యులు అనేకులు..

తెలుగు వారికి అభిమాన పాత్రుడైన సినారె విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలు కార్యరూపంలోకి వచ్చేలా ప్రభుత్వ పదవుల్లో ఉన్న సాహితీ అభిమానులు ముఖ్యమంత్రి కి గుర్తు చేయటం లో అనౌచిత్యం ఉండదు. ఐతే వారు ఎందుకు మాట్లాడటం లేదు. ఇందుకు కారణం కవి జాషువా పద్యం అమైనా అడ్డు కుందా

రాజు మరణించే ఒక తార రాలి పోయే
కవియు మరణించే ఒక తార నింగి కెగసే
రాజు నిలిచే రాతి బొమ్మల లోన
కవి నిలిచే ప్రజల నాలుకల పైన

పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో సానిటేషన్, ఎలక్ట్రికల్ సిబ్బందికి రెయిన్ కోట్లు, గ్లౌస్ లను డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ బి సుమన్ రావు,కార్పొరేటర్ అర్జున్ లతో కలసి పంపిణీ చేశారు. మేనేజర్ నగేష్ బాబు, సానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై బస్తీ బాట

కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్ పల్లి



కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ బస్తీబాట కార్యక్రమం ఏర్పాటు చేసి వడ్డెర బస్తీ, జనతా నగర్‌లలో శుక్రవారం పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎడ తెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు, రాష్ట్రంలో ఉన్న లోతట్టు ప్రాంతాలు మొత్తం పూర్తిగా జలమయమయ్యాని, హైదరాబాద్‌లో కూడా అనేక ప్రాంతాలలో ఈ వర్షాలకు కొన్ని కాలనీలు నీట మునగడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ బస్తీబాట కార్యక్రమం ఏర్పాటు చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచించిందని, కావున సమస్యలని అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పరిష్కరించాలని సూచించానన్నారు, డివిజన్ అధ్యక్షులు మనోహర్, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పొడిచెర్ల వినోద్, పాలాకి కిషోర్ , ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అబ్బాస్, నర్సింగ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఈ సాయి, డివిజన్ అధ్యక్షులు బీజేవైఎం ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
O.S.NO. 278 OF 2019

Between:
Mangali Sai kumar & Another ...Petitioners/Plaintiffs
AND
Mangali Padma & Others ...Respondents/Defendants

To
1. Kadire Vikram kumar S/o late Srihari, Aged about 48 years, Occ: business
2. Kadire Vijay kumar, s/o Late Srihari, Aged about 46 years, Occ; Service, Both are R/o H.No.8-2-686/7/7, Street No. 7, Road No. 12, Bajarahills, Hyderabad.

NOTICE

Take notice that our clients Mangali Sai kumar &Another filed the above suit for partition and separate possession of land bearing sy.no.311 extent Ac. 3-13 Gts is situated at Kollur village of Ramachendrapuram Mandal, Sangareddy district, before the Hon'ble IV Additional District Judge at Sangareddy vide O.S. No. 278 of 2019 and also filed for interim orders i.e., I.A No 475 The case is posted to 24-08-.2023 for your appearance. On that day you may appear before the said court by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
V.MANJULA REDDY,
Advocate,Sangareddy,
Cell No. 8522955746, 9908239099

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO.3663 OF 2023

Between :-
1. P.V.Subba Rao S/o. Late P.S. Sharma, Husband of Late Smt.P. Rajyalakshmi, Aged about 75 Years, Occ: Retd. Professor, R/o. Flat No.203, Brundavan Apartments, H.No. 1-9-297/1, Vidyanagar, Hyd., T.S.
2. Smt.Sitamraju Srujana W/o. Sitam raju Mani sai Kiran D/o. Late Smt. P. Rajyalakshmi, Aged about 30 years, Occ: Pvt.Service, R/o. Flat No.903, I-Block, Manjira Diamond Tower, Nallagandla, Lingampally, R.R.District, T.S. ....Plaintiffs

AND

1.The Tahsildar, Musheerabad Mandal, Hyderabad District, T.S.
2. All Concerned .....Defendants

To
ALL CONCERNED D2

The above named Plaintiffs filed Suit for Declaration to declare the Plaintiffs as the only legal heirs/ Successors of the deceased Late Smt. P. Rajyalakshmi, if anybody has any objection(s), they can appear before the Hon'ble Court on 28-08-2023 at 10.30 a.m., otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
V.Venkat Reddy,
Advocate
15, Bachelor's Quarters
M.J.Market, Hyderabad, T.S.
Cell : 9440771214

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE : AT : HAYATHNAGAR
O.S.No.563 OF 2023

Between:
1) Zaheda Begum, W/o. Late Mohammed Sadiq Hussain Aged about 60 Years, occ: Housewife, R/o. H.No.18-14-144, GM Nagar,Near Owaisi Hospital, Phisal Banda,Bandlaguda, Hyderabad-500058
2) Mohammed Asif Hussain S/o. Late Mohammed Sadiq Hussain Age 53 years, Occ: Private Employee, R/o. H.No.18-14-144, GM Nagar, Near Owaisi Hospital, Phisal Banda,Bandlaguda, Hyd-500058, Presently residing at Riyadh, Saudi Arabia. (Represented by Plaintiff No.4, Mohammed Arif Hussain Who is the GPA Holder)
3) Shabana Begum D/o. Late Mohammed Sadiq Hussain W/o. Mohd Moizuddin Age: 45 years, Occ: Housewife,R/o. H.No.7-3-154/A/1, Kashmeergadda,Karimnagar-505001
4) Mohammed Arif Hussain S/o. Late Mohammed Sadiq Hussain Age: 44 years, Occ: Private Employee, R/o. H.No.18-14-144, GM Nagar, Opp Santhosh Nagar, Old Police Station, Bandlaguda, Hyd-500058
5) Rukhsana Parveen D/o. Late Mohammed Sadiq Hussain
W/o.Mohammed Naseeruddin
Age: 42 years , Occ: Housewife,
R/o. H.No.18-14-144, GM Nagar,
Opp Santhosh Nagar, Old Police Station,
Bandlaguda, Hyderabad-500058
6) Mohammed Sajid Hussain S/o. Late Mohammed Sadiq Hussain Age: 39 years, Occ: Private Employee,R/o. H.No.18-14-144, GM Nagar, Near Owaisi Hospital, Kanchanbagh,Bandlaguda, Hyd-500058 Presently residing at Jeddah, Saudi Arabia. (Represented by Plaintiff No.4, Mohammed Arif Hussain
Who is the GPA Holder)
7) Mohammed Mujahid Hussain
S/o. Late Mohammed Sadiq Hussain
Age: 35 years, Occ: Private Employee,
R/o. H.No.18-14-144, GM Nagar,
Near Owaisi Hospital, Kanchanbagh,
Bandlaguda, Hyderabad-500058
Presently residing at Sydney, Australia
(Represented by Plaintiff No.4, Mohammed Arif Hussain
Who is the GPA Holder) ...... Plaintiffs

And

1) The Tahsildhar ,Mandal Revenue Office, Abdullapurmet.
2) All Concerned .. Defendants

Please take notice that the above Plaintiffs have filed the above OS.No. 563 of 2023 for declaration of legal heir. The above case is posted on 11/8/2023 for your appearance and if any person who are having objection may appear at 10.30 AM before this Hon'ble Court personally or through your counsel. In case if you fail to appear, the matter will be decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
G.M. UMA MAHESWARI
B.Com,M.A.(PPM), LLM
Advocate
H.No.20-463, Ekalavya Nagar,
Malkajgiri-500047
PH:9885239228

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD
O.S.NO. 3623 OF 2023

Between:
1. Peramalla Reuben Philomon S/o. Reuben Balaiah Philomon, aged about 50 years, Occ: Business R/o.H.No.1-1-571/7, Twin land compound, Golkonda X Roads, Gandhi Nagar, Hyderabad-500020.
2. Peramalla Reuben Purushotham S/o, Reuben Balaiah aged about 51 years, Occ: Pvt Employment, R/o. H.No.1-7-510/5/A, Flat No. 21, Harinagar, Near Abba Sai Apartments, Musheerabad, Hyd.
3. Peramalla Reuben Mary D/o. P. Balaih Reuben Aged about 45 years, Occ: Housewife, Resident of 1-1-571/7, Twinland Compound, Golconda X Roads Near Hebron Church, Hyderabad. ...Plaintiffs,

AND

1. The Tehsildar, Musheerabad Mandal, Hyderabad District.
2. The Regional Provident Fund Commissioner,Barkatpura, Hyd-500027.
3. The Employees' State Insurance Corporation Officer, Hill Fort Road, Adarsh Nagar, Hyderabad-500063.
4. All concerned ...Defendants

PUBLIC NOTICE

General public are hereby informed that the plaintiffs have filed the above suit for declaration to declare them as Legal Heirs of Late P.R.Swarnalatha (who has expired on 20.5.2021) to claim death benefits from Defendant Nos. 2 and 3. Any person having any objection in declaring the plaintiffs as Legal Heirs of Late P.R.Swarnalatha, may appear before the Hon'ble Court on 24-08-2023 to claim their defense, along with supporting Documents, or within a period of 30 days from the date of this Public Notice, either in person or through pleader, Otherwise the matter will be decided in your absence and according to law.

(BY ORDER OF THE COURT)
Mr. N.Gopal, Advocate,
Flat No.303, SaikrishnaBrindavan
Apartments, Vijapuricolony,
Uppal, Hyderabad-500039.
Mobile No. 7013910013.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No. 161 of 2021

Between:
Rayalapuram Raja Reddy ... Petitioner/plaintiff
And
P.V Janaki Rama Raju and others ... Respondent/Defendant

To
1. C.H. Sarada, Aged Major, Occ: House Wife, R/o North NCL Colony, Opp: Ganaga Apartments, Kompally Municipality, Medchal-Malkajgiri District, C/o Tinesipo Hotel, beside Tanishq Jewellers, NCL Colony, Kompally Municipality, Medchal Malkajgiri District. ... Respondent/Defendant 7
2. M. Venkata Rama Raju, S/o. Rama Raju, Aged Major, Occ: Business, R/o North NCL Colony, Opp: Ganaga Apartments, Kompally Municipality, Medchal-Malkajgiri District, C/o Tinesipo Hotel, beside Tanishq Jewellers, NCL Colony, Kompally Municipality,Medchal Malkajgiri District. ... Respondents/Defendants 8

WHEREAS the plaintiff has filed the above suit for Declaration, Recovery of Possession, Perpetual Injunction & Mandatory Injunction against you and others in respect of the suit schedule property, and as you evading service of above suit Summons in the above suit addressed to you. Therefore, please take notice of summons in suit of O.S.No.161 of 2021 is now stands posted to 07/08/2023 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
OFFICE:
Flat no 105, 2nd floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal court complex, Medchal-Municipaty, Medchal ,Malkajgiri,Dist 501401

:: NOTICE::
IN THE COURT OF THE HON'BLE I ADDL. FAMILY COURT JUDGE AT CCC AT HYDERABAD
O.P. No. 692 of 2022

Between:-
Maddoju Akhila @ Kammari Akhila ...Petitioner
AND
Maddoju Saikumar Chary ... Respondent

To
Maddoju Saikumar Chary, S/o. Venkatesh, aged 27 years, Occupation: Private employee, R/o. H.No. 3-125/87/80, Srilaxminagar colony, Boduppal, Medipalli Mandal, Medchal District.

Take notice that the above case is filed by the petitioner against you for divorce U/s. 13 (1) (ia) (ib) of Hindu Marriage Act, 1955 and the same is posted to **04-08-2023 at 10-30 AM** for your appearance and counter if any. Previously as per the orders of the Hon'ble Court **personal notice** and also **what's App notices** were served on you.

Therefore again you are hereby informed that to attend before Hon'ble Court in person OR through an advocate on the date and time mentioned above otherwise the matter will be decided exparte against you by the Hon'ble Court accordingly.

// BY ORTHER OF THE COURT//
Date: 29-07-2023
Sd/-
V.V. RAMANA REDDY
Advocate
H.No. 1-94/2, Brundavan Homes,
Thigalaguttapally, Karimnagar Dist.
Pin Code: 505001. (M) 9247112600.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT : HAYATHNAGAR.
O.S.No. 448 OF 2023

BETWEEN:
Smt. Bussu Bhagya Laxmi and Others ..Plaintiffs
AND
The Tahasildar, Hayathnagar Mandal & Another ..Defendants

To,
ALL CONCERNED (Defendant No.2)

Whereas the above named Plaintiffs have filed the above suit, against the above Defendants for the Decree and Judgement to declare the Plaintiffs are the Legal heirs and the successors of Late Bussu Jagath Reddy, who died intestate and consequentially declare that the Plaintiffs are the absolute owners and possessors of the suit schedule Property of the deceased, Late Sri. Bussu Jagath Reddy, and if any objections regarding the above Subject matter, has to be appeared in the above O.S before the Hon'ble court and the same is posted on 03-08-2023 for your appearance. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer in relating to the said O.S.No. 448 of 2023 on 03-08-2023, at 10.30 A.M. Take notice in default of your appearance and to file W.S, the O.S. will be heard and determined in your absence.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Plot No. 34/part, admeasuring 150 Sq. Yds or equivalent to 125.4 Sq. Mtrs., in Survey No. 223 and 224, situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Under L.B.Nagar Municipality, Ranga Reddy District, Telangana State and bounded by:NORTH : Plot No. 35 SOUTH : Part of Plot No. 34, EAST : Plot No. 24, WEST : 30' Wide Road

(By the Order of the Court)
M/s. MARUVADA NAGARAJU, K. RAGHAVENDRA
Advocates
#H.No. 18-1-317/A/39, Shivaji Nagar,
Uppuguda, Hyderabad-500053
Cell No. 7674020304.

IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 628 OF 2017
IN
O.S.NO. 106 OF 2014

Between:
Vasam Koteshwari .... Petitioner/Plaintiff
AND
R.Yadagiri and Another .... Respondents/Defendants

To
R2. R. Shiva kumar, S/o. Yadagiri, aged about 34 years, Occ: Buisiness, R/o H.No:3-6-114, SBH Colony, L.B Nagar, Ranga Reddy District.

NOTICE

That the above case is filed by the Petitioner/Plaintiff against the respondents/ defendants for Cancellation of Registered Agreement of Sale cum Irrevocable GPA with possession Vide Doc No. 5747/2013, dated 12-04-2013 of SRO-Yadagirigutta and also Perpetual Injunction in respect of the suit schedule property situated at Gundlapally Village, Yadagirigutta Mandal, Yadadri-Bhuvanagiri District. The above said case is coming for your appearance and the matter is posted on 01-08-2023. If you fail to appear on 01-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
G HARI KRISHNA GOUD
ADVOCATES: BHONGIR
Cell: 9391099207
8499947666.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT AND SESSION JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
G.W.O.P.NO. 51 OF 2023

Between:
1. Sri.M.Praveen Reddy, S/o.M.Gopal Reddy,Aged: about 49 Years, Occupation: Business, R/o.H.No.6-3-347/25/B/402, Aditya Serenade Dwarakapuri Colony Panjagutta Near Sai Baba Temple Erramanzil, Hyedarabad -500082
2. M.Akshara Reddy D/o. M. Praveen Reddy Aged about 15 years, Occ: Student R/o.H.No.6-3-347/25/B/402, Aditya Serenade Dwarakapuri Colony Panjagutta Near Sai Baba Temple Erramanzil, Hyedarabad -500082 ...Petitioners

AND

All Concerned ...Respondents

NOTICE

That the above Petition is under filed U/sec. 8(2) of Hindu Minority and Guardian Ship Act 1956, R/w Sec. 29 of Guardians and wards Act 1890 this petition by granting permission to the petitioner to enter into registered development agreement with the prospective developers and to sell the allotted share of the Ward in the prospective development agreement in the petitioner schedule property belonging to his minor daughter namely M. Akshara Reddy and above case is posted on 14.08.2023 for appearance if any person interested to contest the case, they may appear by person or through their advocate on the said day at 10:30 AM before the Hon'ble Court If you fail to appear the case will be decided as per law. Hence the Notice.

[By Order of the Court]
A. VENU GOPAL REDDY
ADVOCATE
Office at H.No. 3-6-305,
Avanthinagar Colony, Basheerbagh,
Hyderabad- 500029 (T.S.)
Cell No. 9948292662

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S. No. 3624 of 2023

Between :
1. M V R Dayakar S/o M L N Rao, Aged About: 66 Years, Occ: Retd Govt. Emplyee, R/o. Plot No, 40, P&T Colony, New Bakaram, Gandhi Nagar, Hyderabad, T.S. 500080
2. Mallavarapu Tripura Sundari W/o. Sivaraju Venkata Rangarao,D/o M L N Rao, Aged About: 65 Years, Occ: Doctor, R/o. H. No. 40-1/1-14ABC.Sivananda Street, Labbipet, Vijaywada, A.P.
3. Kotharu Nalini W/o. K. V. Narayana, D/o M L N Rao, Aged About: 63 Years, Occ: House Hold, R/o. Plot No. 93,Kalyan nagar, Phase 3, Sanath Nagar Post, Balanagar, Rangareddy, T.S. 500018
4. M. Vijayalaxmi W/o. Ponnada Ravi Kishore,D/o M L N Rao, Aged About: 58 Years,Occ: House Hold, R/o. H. No. 1-3-183/40/22/5, F F201, Swarna Laxmi Nillayam,New Bakaram, Hyd, T.S. 500080 ... Plaintiffs

A N D

1. The Tahsildar/M.R.O. Musheerabad Mandal, Hyderabad.
2. All Concerned ... Defendants

To,
ALL CONCERNED ...Defendant No.2

It is informed to the general public the above plaintiffs are filed a suit for Declaration declaring them as a legal heirs of Late Mallavarapu Lakshmi Narasimha Rao, and Late. M. Swarna who died on 05.06.2017 and 28.02.2014 respectively, Suit is filed before the Hon'ble X Junior Civil Judge, C.C.C. at Hyderabad, if anyone having any objections in the above suit appear before this Hon'ble Court on 24-08-2023 personally or through an advocate along with relevant documents, failing which the matter will be decided on merits.

//By order of the Hon'ble Court//
Syed Shafiullah Quadri
Bushra Fatima
Advocate & Associates
Office at: Flat No. 308,Lenaine Estate, Abids, Hyderabad, T.S.
Cell No. 9182728104a

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, AT: MALKAJGIRI, MEDCHAL MALKAJGIRI DISTRICT
O.S.NO. 499 OF 2023

Between:
T. VENKATA PRASANNA GOPAL AND 2 OTHERS ..PLAINTIFFS
AND
All Concerned AND ANOTHER ..DEFENDANTS

To
All concerned Defendant No.1

Take notice that the above named plaintiffs have instituted the above suit against you to declare that the Plaintiffs are the only surviving legal heirs of Late Sri. T. Sri Rama Chandra Murthy who died intestate on 27-03-2003 and Consequently to further declare that the Plaintiffs are the absolute owners of the plaint schedule property by way of intestate succession. The suit schedule property i.e. the land admeasuring 188.0 Sq yds. Or 157 sq mtrs. on plot No.233 in Survey No. 361/1, 362, 365, 368/1, 368/2 situated at Moula Ali, Malkajgiri, Hyderabad, Telangana bounded on: North: 30-0 Road, South: Plot No.234, East:30.0 Wide Road, West: Plot NO.233. (PART) by way of intestate succession. You are hereby summoned to appear before this Hon'ble court in person on the 08.08.2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By order of the Court//
P.VENU GOPAL
Advocate
H.No.5-7-68,
Plot No. 207-209/B,
B.N.REDDY NAGAR,
Vanasthalipuram,
Hyderabad-500070
Cell:9849367961, 8885414354

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE-CUM-SESSIONS JUDGE, AT : MEDAK
I.A.No.239 of 2023
in
A.S.No. 10 of 2016

Between:
Y. Ganesh ....Petitioner/Appellant
And
Y. Ushamma (Died) and others ....Respondents/Respondents

To,
1.Y. Radha, D/o. Late Narsing Rao aged about 43 years, Occ: Govt. Employee, R/o. 10-88, Kalkinagar, Kamareddy Town, Kamareddy District ....Defendant No.3
2.Y. Venkat, S/o. Late Mallaiah, aged about 65 years,R/o.17/116/2, New Venkateshwara Nagar,Tukaramgate, Secunderabad - 500 017 ...Defendant No.5

Please take notice that the above suit is posted on 08.08.2023 for your appearance before the Honourable Principal District Judge-Cum-Sessions Judge, At Medak in I.A.No.239 of 2023 in A.S.No.10 of 2016. You are hereby directed to present in person or through an Counsel/Advocate before the Honourable Principal District Judge-Cum-Sessions Judge, At Medak when the matter is called for on 08.08.2023. If you fail to present and represent the matter in the above suit then the Honourable Court will pass orders setting you exparte.

T. RAJALINGAM BALLB
ADVOCATE
Address: 12-14-449, Isskabavi, Dr. Ambedkar Nagar, (Lalapet), Post. Moula Ali, Hyderabad-500040
Office: 10-5-482/3/A, Srinivase Medical Hall Upstair, Thukaram Gate, Secunderabad- 500017.

IN THE COURT OF HON'BLE IInd ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICTS AT: MALKAJGIRI
O.S.No. 416 of 2023

BETWEEN:
Smt. N Malathi W/o Late R Narayana Swamy, ...PLAINTIFF
AND
1. The Tahsildar, Malkajgiri Mandal, Neredmet, Malkajgiri, Hyderabad.
2. ALL CONCERNED - DEFENDANTS

To
The All concerned.

Please take notice that the Plaintiff above named has filed suit for declaration of legal heirs of Late Narayana Swamy vide in its OS No. 416 of 2023 on the file of Hon'ble IInd Addl. Junior Civil Judge, MEDCHAL MALKAJGIRI DISTRICT declaring the plaintiff as legal heirs of Late Narayana Swamy if any person or persons having any claim or objection May appear before the above Court on 08/08/2023 in person or through Advocate By 10.30 AM orelse the matter will be decided as per Law.

(By the order of the court)
M. Uday Kumar
Advocate
Off: 4/1, Amaravathi Apts,Malkajgiri X Roads,Hyderabad-47.
H.No. 15-17/56/2, Venkatadri Nogar, Mirjalguda, Malkajgiri Hyderabad-47
Cell: 9848629511

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSIONS JUDGE :: R.R. DISTRICT :: AT: KUKATPALLY
O.S. NO. 385 OF 2022

BETWEEN :
R. Vadendra Rao ... Plaintiff
AND
Tahsildar, Serilingampally Mandal and all concerned ... Defendant(s)

The general public are hereby informed that the Plaintiff R.Vadendra Rao filed the above suit for declaring him as legal heir of R.Gururaja Rao s/o R.Vadendra Rao which stands posted on 07-08-2023 for appearance of defendant(s). All that plot no.261, in survey nos.11/8, 11/9, 11/10 and 11/11, part of survey no.1, admeasuring 417 sq. yds or 348.65 sq. mts, situated at khanamet village, R.R District, and bounded by North: Open space, South: plot no. 262, East: plot no. 268 and West: 30'-" wide road and in case of any grievances and objections from anybody, against the claims of R.Vadendra Rao, they may appear before the above Hon'ble Court, in the above case, on said date of hearing, either in person or through advocate.

// by order of the court//
A.RAJESHWAR REDDY
Advocate
Counsel for Petitioner/Plaintiff
Off # H.No.5-35/97/A,
Beside Ganesh Weigh Bridge,
Near Kukatpally Courts,
Prashanth Nagar, Kukatpally,
Hyderabad – 500 072.
Ph : 9849065066.

IN THE COURT OF THE VI ADDL., SENIOR CIVIL JUDGE, VIJAYAWADA.
O.S.No. 197 of 2019

Between:
1. Chodavarapu Subba Rao S/o Ch. S. M. Sarma.
2. Smt. Chodavarapu Lakshmi, W/o Ch. Subba Rao. ... ... Petitioners /Plaintiffs.
And
1. Smt. Malladi Neelima, W/o late. Malladi Seetaramaiah.
And Seven others., ... Respondents/ Defendants.

To:
Respondents :
2. Malladi Vaishnavi, D/o Malladi Seetaramaiah,Hindu, aged about 21 years, Student,
3. Malladi Krishna Priya, D/o late Malladi Seetaramaiah,Hindu, aged about 17 years, Being Minor,
Rep by her mother cum natural guardian, Smt. Malladi Neelima the First plaintiff herein. Address for the above 2 and 3: Resident of Flat No. 42042,Janapriya Apartmnets, Attapur Inner Ring Road,Hyderguda, Hyderabad-500048.

NOTICE

Please take notice that the plaintiff have instituted the above suit against the defendants seeking for the relief of declaration and other reliefs. Due to the demise of the 4th defendant in the suit the plaitniffs have filed three Petitions vide I.A.Nos.750/22, 751/22 and 752/22 for condonation of delay, Abetment set a side and to impleaed Legal Representatives of Deceased 4 th defendant respectively, as defendants 6 and 7 in the main suit.
The Hon'ble Court has sent notices number of times to you , but you did not receive the notice . Hence as per orders of the Hon 'ble court notice is send to you through this paper Publication . Hence you are here by directed to appear before the Hon'ble Court on 04-08-2023 (Friday) without fail, else the matter will be decised at your absence as per law.

// By Order //
Date of Hearing : 04-08-2023
at 10-30 A.M. Hyderabad,

By:
Sri. L.L.Narasimham
Advocate,
Bhavanipuram, Vijayawada-12
(Advocate for Plaintiff)
94903 66665.

నాలుగో వార్డులో పర్యటించిన లాస్య నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె మాజీ కార్పొరేటర్ లాస్య నందిత శుక్రవారం పలు వార్డుల్లో పర్యటించారు. 4వ వార్డు పరిధిలోని ఎల్ఐసీ, సిండికేట్ బ్యాంక్ కాలనీలు, మారేడపల్లి ప్రధాన రోడ్డు ప్రాంతాలలో పర్యటించారు. వర్షం వల్ల తలెత్తినసమస్యలను పరిశీలించి అధికారులు దృష్టికి తీసుకుపోయారు. రోడ్లపై గుంతలు, పలు ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై రావటం వంటి సమస్యలను పర్యటనలో గుర్తించిన ట్లు తెలిపారు. అనంతరం విషయాన్ని బోర్డు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో అన్నపూర్ణ, రవి, రత్నం, నందు, బాలయ్య, భూషణం, ఎల్ఐసీ కాలనీ అధ్యక్షుడు దుబ్బాక కృష్ణారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

డీసీకి వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా ఉప్పల్ డీసీగా అరుణ కుమార్ విధులు నిర్వహించి బదిలీ అయ్యారు. శుక్రవారం వీడ్కోలు కార్యక్రమంలో నిర్వహించారు. శుక్రవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కరేణి చేతన హరీష్, స్థానిక ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకటరావులు వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అరుణ కుమారి డివిజన్‌లో అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డీసీగా విచ్చేసిన శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలియజేసి డివిజన్‌ను మరింత అభివృద్ధి పరిచేందుకు సహకరించాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, పూజారి సోమయ్య గౌడ్ పాల్గొన్నారు.

వరదల్లో మునిగిన ప్రాంతాలను పునరుద్ధరించాలి

- వరద లాంటి పరిస్థితికి కారణం బిఆర్ఎస్ చేసిన విపత్తే
- వరద బాధితులకు రూ.15 వేలు నష్టపరిహారం అందించాలి
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

విశ్వనగరం నిర్మించామని గొప్పలు చెప్పుకుంటూ దీర్ఘకాలిక వరదలను తట్టుకునే ప్రణాళికను అభివృద్ధి చేయకుండా గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో వరద లాంటి పరిస్థితి కల్పించడం బీఆర్ఎస్ చేసిన విపత్తు అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ దుయ్య బట్టారు. నగరంలో చాలా బస్తీలు, కాలనీలలో ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, ముఖ్యంగా మురికి వాడల్లోని పేదలు నిరాశ్రయులుగా మిగిలారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వరద బాధితులకు రూ.15 వేల నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, వరద బాధితుల కుటుంబానికి రూ.15 వేల నష్టపరిహారం అందించిలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ అధ్యక్షులు ఏ.రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి డాక్టర్.కోట నీలిమ పాల్గొన్నారు. జీహెచ్ఎంసి కార్యాలయంలోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించిన కోట నీలిమ, ఇతర కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ భారీ వర్షాలతో వరదలు వచ్చి ఇళ్లలోకి నీరు, ధ్వంసమైన రోడ్లు, గుంతలు, ఉప్పొంగుతున్న నాలాలు, మ్యాన్ హెూల్ లతో సాధారణ జన జీవనాన్ని దెబ్బతీసి ప్రజలకు తీవ్ర ఇబ్బ ందులు కలిగిస్తున్నాయని ఆరోపించారు. వరద పరిస్థితిని నియంత్రించడంలో జీహెచ్ఎంసి పుర్తిగా వైఫల్యం చెందిందని ఆమె ఆరోపించారు. భయంకరమైన రోడ్లు, నాలాలు, మ్యాన్ హెూల్ లు ప్రజల ప్రాణాలు తీసు కుంటున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వరదల కారణంగా గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో నివసిస్తున్న చాలా మంది పేదలు నష్టపోయారని, ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి వరద బాధిత కుటుంబాలకు, వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన దినసరి, అసంఘటిత కార్మికులకు రూ.15 వేలు పరిహారం ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఘోరంగా విఫలం

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో రుతుపవనాల ప్రేరేపిత విపత్తులు నియంత్రిం చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్రం వరద నీటిలో మునిగిపోతున్న, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తా రు.గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురు స్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో వరద నీరు విధ్వంసం సృష్టిస్తూ జిల్లాలలో ప్రాణ నష్టంతో పాటు పంట నష్టం, పశువులు, ఇళ్లు, ఇతర ఆస్తులను కోల్పో తున్న, పట్టణాలలో రోడ్ల ధ్వంసం, ఇళ్లలోకి వరదనీరు చేరి, ప్రమాదాలు, నష్టాలు జరుగుతున్న ప్రభుత్వం న ష్ట నివారణ చర్యలు చేపట్టాక, పరిహారం అందించక కేవలం సమీక్షా సమావేశాలు జరుపుతూ కాలం వెళ్లదీయడం విచా రకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌ను అభివృద్ధి చేయడం లో సీఎం కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారని, డల్లాస్‌గా అభివృద్ధి చేస్తానని, అలాగే ఆదాయంతో సంబంధం లేకుండా వరంగల్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల వార్షిక నిధిని అందజేస్తామని ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని అయన ప్రశ్నించారు. వరదల కారణంగా వరంగల్, హనుమకొండ నగరాలు నేడు పూర్తిగా జలమయమై ప్రజల జీవితాలు అతలాకుతలమై ప్రజల బ్రతుకులు ఛిద్రమైయ్యాయని, ప్రజలను సహాయక శిబిరాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నష్టపోయిన సాధారణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టి, పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో రైతులు, సాధారణ ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులు, నష్టాలను అంచనా వేయడానికి ఆప్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు భూక్య శోభన్ నేతృత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బృందం పర్యటిస్తుందని దిడ్డి సుధాకర్ వెల్లడించారు.

సైలెంట్ కిల్లర్‌గా మారుతున్న హెపటైటిస్

- వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో అవగాహన



నవతెలంగా-బేగంపేట్

ఎలాంటి లక్షణాలు లేకుండా చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న హెపటైటిస్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కిమ్స్ సన్‌షైన్, సికింద్రాబాద్ ఆస్పత్రి కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంట్రాల జిస్ట్ డాక్టర్ అభిలాష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడంతో పాటు హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బారిన పడకుండా జాగ్రత్త ఉండాలని ఆయన తెలిపారు. శుక్రవారం వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా హాస్పిటల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అభిలాష్ మాట్లాడుతూ హెపటైటిస్ తీవ్రమైన లివర్ సంబంధ సమస్య అని, ముఖ్యంగా ఇది 5 రకాలుగా ఉంటుందని, వీటిలో హెపటైటిస్ బి, సి, ముఖ్యమైనవిగా చెప్పారు. వీటి వల్ల లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్‌లు తలెత్తుతాయని, హెపటైటిస్ -బికి వ్యాక్సిన్ ఉందని, 2002 తరువాత పుట్టిన వారంతా వ్యాక్సిన్ తీసుకోవాలని, నేషనల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఈ వ్యాక్సిన్‌ను అందరూ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హెపటైటిస్ బి తల్లి నుంచి బిడ్డకు, సెక్స్‌వల్, ఇంజక్షన్లు, సేవింగ్ కిట్స్, ట్యాటూస్ వంటి వాటి వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. హెపటైటిస్ సోకిన వారికి చాలా వరకు ఎలాంటి లక్షణాలు లేకుండా ఉండటం వల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. తరచూ స్క్రీనింగ్, ఎల్ఎఫ్‌టి వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా హెపటైటిస్ బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు డాక్టర్ హరీష్ రెడ్డి, పృధ్వీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత ప్రజలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- వరద ముంపు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ కమిషనర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పర్యటన



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, ఉన్నతాధికారులతో అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. నల్లకుంట డివిజన్ రత్నానగర్ వద్ద నిర్మిస్తున్న రీటైనింగ్ వాల్ పనులను, అనంతరం అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లో జరుగుతున్న ఎస్ఎన్‌డీపీ నాలా పనులను అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి పరిశీలించి, పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్ణీత గడువులోగా పనులను పూర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ జియాఉద్దిన్, ఎస్ఎన్‌డీపీ సీఈ కిషోర్, జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, ఏఎమ్‌హెచ్‌ఓ జ్యోతి బాయి, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, నాయకులు మహేష్ ముదిరాజ్, రంగు సతీష్ గౌడ్, ప్రవీణ్ పటేల్, రంగు ఉదయ్ కిరణ్ గౌడ్,నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల ప్రముత్తంగా ఉండాలి

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ప్రియాంక



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వాతావరణ మార్పుల కారణంగా, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొగ్గులకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ప్రియాంక అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల కారణంగా కండ్ల కలక వ్యాధి రోగులు వస్తున్నారని వారికి మందులు అందిస్తున్నామనానరు. కండ్లు ఎర్రగా మారడం. దురద.కండ్ల కలక గుర్తించి వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. కండ్ల కలక వచ్చిన వారు వాడిన వస్తువులను వేరేవరు వాడొద్దని సూచించారు.తమ ఆరోగ్య కేంద్ర పరిధిలో రెండు డెంగ్యూ కేసులు వచ్చాయని దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆశా వర్కర్లతో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. హెల్త్ క్యాంప్ నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు డిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎక్కువగా విటమిన్‌లు ఉండే గుడ్లు, క్యారెట్, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాల న్నారు. ప్రతిమంగళవారం తమ ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు బెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, పలు రకాల క్యాన్సర్లు నెలసరి ఇబ్బందులు, పలువైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నామన్నారు. చికిత్స అవసరమైన వారికి ఆయా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తామన్నారు.

వర్షాల వల్ల ఇబ్బందులు లేకుండా చర్యలు

- డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆదేశాలు

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పరిధిలో తాజా వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు అన్నారు. శుక్రవారం సితాఫల మండీలోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో డిప్యూటి స్పీకర్ పద్మారావు ఆధ్వర్యంలో అధికా రులు, ప్రజాప్రతినిధు లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో లాలాపేట,లక్ష్మీనగర్, చిలకలగుడా, మొహమ్మద్ గుడా, ఇందిరానగర్ కాలనీ, కౌసర్ మస్జిద్, అంబర్ నగర్ , ఫ్రైడే మార్కెట్,షాబాజ్ గుడా ప్రాంతాల్లో నాలాల వద్ద కల్వర్టుల పునర్నిర్మాణం, నాలా విస్తరణ పనులను గడచిన ఏడేళ్ల కాలంలో పూర్తి చేశామని, ఫలితంగా బస్తీలు ముంపునకు గురయ్యే పరిస్థితి తొలగిపోయిందని తెలి పారు.తాజాగా అడ్డగుట్టలో వరద నీటి కాలువల పునర్నిర్మాణానికి రూ.67 లక్షలు, తార్నాకకు రూ.కోటీ పది లక్షలు, మెట్టుగూడాకు రూ.57లక్షలు, బౌద్ధనగర్‌కు రూ.నాలుగున్నార కోట్ల మేరకు నిధులను మంజూరుచేశామని, రూ.ఏడున్నర కోట్ల ఖర్చుతో చేపట్టిన ఈ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమి షనర్ సుధాంశు, జలమండలి డీజీఎ లు వై. కృష్ణ, సరిత, విద్యుత్ ఏడీఈ మహేష్, కార్పొరేటర్లు సామల హేమ, రాసు రి సునీత, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ లతో పాటు అధికారులు, నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వ్యాక్సిన్లతోనే హెపటైటిస్ వ్యాధి నివారణ



- జాగ్రత్తలు తీసుకోకుంటే కాలేయ మార్పిడి
- విరించి ఆస్పత్రి వైద్య నిపుణులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

హెపటైటిస్ తీవ్రమైన లివర్ సంబంధ సమస్యని, వీటి వల్ల లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్‌లు తలెత్తే ప్రమాదం ఉందని, హెపటైటిస్ -బికి వ్యాక్సిన్ ఒక్కటే మార్గ మని, 2002 తరువాత పుటిన వారంతా ఈ వ్యాక్సిన్ తప్పని సరిగా తీసుకోవాలని విరించి ఆస్పత్రి వైద్య నిపుణులు హెచ్చరించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరం, అవగాహన నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు రోగులు ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకు న్నారు. ఈ సందర్భంగా సీఈవో డా.సాయి రవిశంకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరపు వరల్డ్ హెపటైటిస్ డే ను ఒక జీవితం ఒక కాలేయం అన్న నినాదంతో నిర్వహిస్తున్నారని, ఈ నినాదమే మనకు లివర్, కాలేయం ప్రాధాన్యతను తెలుపుతుందని, మనిషి కాలేయాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ముఖ్యంగా కాలేయానికి పెద్ద ప్రమా దకారిగా మారిన హెపటైటిస్ వైరస్ వలన వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ప్రజలందరూ ఎంతో ప్రాధాన్యత కలిగిన కాలే యం పై అవగాహన కలిపించుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏటా జూలై 28న ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ హెపటైటిస్‌డేను నిర్వహిస్తారని, ప్రాణాంతకమైన హెపటైటిస్ వ్యాధి, దానికి కారణమైన హెపటైటిస్ వైరస్‌పై అవగాహన కలిపించే కార్యక్రమాలను ప్రభు త్వాలు, వైద్య సంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తాయన్నారు. సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటీరియాలజిస్టు డా.లతా ప్రసాద్ మాట్లాడుతూ హైపటైటిస్ వ్యాధి నివారణకు వ్యాక్సిన్లు ఎంతో కాలంగా అందుబాటులో ఉన్నాయని, దీని కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. సరైన సమయంలో ఈవ్యాక్సిన్లను అందరూ తీసుకో వాలని తద్వారాఈ వ్యాధి బారిన పడకుండా చూడవచ్చు న్నారు. కడుపులో ఏదైనా ఇబ్బంది అనిపిస్తే వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించి సరైన మందులతో నివారించవచ్చు అని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్, గ్యాస్ట్రో సర్జన్ డా.సురేష్ చంద్ర, మాట్లాడుతూ కాలేయ కణజాలం దెబ్బ తినడం లేదా కాలేయం గట్టిపడడం అంటే లివర్ కిరోసిస్‌తో పాటూ లివర్ క్యాన్సర్ వ్యాధులు హెపటైటిస్ బి,సి వైరస్‌లతో ఏర్పడే తీవ్రమైన జబ్బులని వివరించారు. ఇలాంటి పరిస్థితులలో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోవడం మినహా మరో మార్గం లేదని అది అంత సులభం కాదని తెలిపారు. ఈ కార్యక్రమాలలో న్యూరో సర్జన్, విరించి ఆస్పత్రి డా.ఎం.ఆర్.సి.నాయుడు, సీనియర్ కన్సల్టెంట్, పలువురు వైద్యులు, పారా మెడికల్, నర్సింగ్ సిబ్బంది, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ సర్కిల్లో పురాతన భవనాలకు నోటీసులు



నవతెలంగాణ-బేగంపేట్

గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో జీహెచ్ఎంసీ బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఏసీపీ క్రిష్టఫర్ ఆధ్వర్యంలో సిబ్బంది కాలనీలు, బస్తీల్లో తిరుగుతూ శిథిల భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలను గుర్తించే పనిలో ఉన్నట్లు, అలాంటి భవనాల్లో నివసిస్తున్న వారిని వెంటనే ఖాళీ చేయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బేగంపేట, రాంగోపాల్ పేట్, మోండా, బన్సీలాల్ పేట్ తదితర ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఇప్పటి వరకు సుమారు 60 భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. గతంలో ఇలాంటి భవనాలు కూలిపోయి పలువురు మరణించడం, గాయాల పాలుకావడం వంటి సంఘటనలు ఎన్నో జరిగాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని అందులో నివాసం ఉండే వాళ్లని మొదట ఖాళీ చేయిస్తున్నామన్నారు. ఖాళీ చేయించి అటు తర్వాత వారే వాటిని కులగొట్టుకునేలా నోటీసులు జారీ చేస్తున్నారు. కూలగొట్టలేని పక్షంలో అధికారులే వాటినికూల్చి దానికి సంబంధించిన డబ్బును యజ మాని నుంచి వసూళ్లు చేస్తారు. ఎవరైనా నోటీసులు ఇచ్చినా ఖాళీచేయని పక్షంలో వారిని బల వంతంగా అందులో నుంచి తరలిస్తామని అధికా రులు తెలుపుతున్నారు.

రాంగోపాల్ డివిజన్‌లో కార్పొరేటర్ చీర సుచిత్ర పర్యటన



నవతెలంగాణ-బేగంపేట్

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాంగోపాల్‌పేట్ ఈ నేపథ్యంలో డివిజన్ కార్పొరేటర్ చీర సచిత్ర శ్రీకాంత్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ శుక్రవారం రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటించారు. చుట్టాల బస్తీ దగ్గర ఉన్న చెత్తను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జనరల్ సెక్రెటరీ సింగల్లపురం నరేష్ , సాయికుమార్, సప్ప నరేందర్ పాల్, బస్తీవాసులు పాల్గొన్నారు.

బీసీబంధు, మైనారిటీ రుణాలు అందజేయాలని వినతి



నవతెలంగాణ-బేగంపేట్

బీసీబంధు, మైనారిటీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జి నందకిషోర్ వ్యాస్ బిలాల్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కోరారు. శుక్రవారం మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

ముంపు ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటన



నవతెలంగాణ-అంబర్‌పేట

నగర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, కనీస సౌకర్యాలు కల్పించలేని బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం అంబర్‌పేట పటేల్ నగర్ నుండి ముసారంబాగ్ బ్రిడ్జ్ వరకు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిందని, ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలందరూ వరదలతో ఇబ్బంది పడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా చిన్న పాటి వర్షానికే హైదరాబాద్ దగ్గర ప్రజలు ఉలిక్కిపడే పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరం చేస్తామని ఇస్తాంబుల్‌గా మారుస్తామని డల్లాస్ చేస్తామని వాషింగ్టన్ చేస్తామని అనేక రకాల ప్రకటనలు చేసినప్పటికీ కింది స్థాయిలో ఏ రకమైన మార్పు లేదని అన్నారు. ట్యాంక్ బండ్లో మురికి నీరు తీసేసి కొబ్బరి నీళ్ళు నింపుతానని చెప్పిన హామీ నుంచి మొదలుకొని మంచినీటి సమస్య ఓట్ల సమస్య వీధి దీపాలనుండి ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేనటువంటి అన్ని సమస్యలు నగరంలో ఉన్నాయన్నారు. పాత బస్తీవాసులపై ప్రభుత్వం కుట్రపూరితంగా కక్షగట్టి నట్లు వ్యవహరి స్తుందని విమర్శించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, గంధమాల ఆనంద్ గౌడ్,శ్యామ్ రాజ్, అజయ్ కుమార్, యశ్వంత్,ఆర్ కృష్ణా ముదిరాజ్, తిరుపతి గుప్తా, ఎమ్మెస్ రెడ్డి, శ్రవణ్ కుమార్, మనోజ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి

- అదనపు డీజీపీ సౌమ్య మిశ్రా
- తీజ్, రక్షాబంధన్ 3 రోజుల మేళా ప్రారంభం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందిం చాలని తెలంగాణ అదనపు డీజీపీ సౌమ్య మిశ్రా అన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదర్‌గూడలోని ఎంఎఫ్ గార్డెన్‌లో తీజ్, రక్షా బంధన్ పండుగల సందర్భంగా ప్రజలు షాపింగ్ కోసం ఈ నెల 28, 29, 30 తేదీలలో మూడు రోజుల మహిళా జాగృతి మేళాను మహిళా జాగృతి అధ్యక్షురాలు సంగీత భూతాడతో కలిసి సౌమ్య మిశ్రా ప్రారంభించారు. ఈ జాగృతి తీజ్ మేళా ఉదయం 11నుండి రాత్రి9 వరకు ఉంటుందని నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా జాగృతి అధ్యక్షురాలు సంగీత భూతాడ మాట్లాడుతూ మేళాలో ఉత్సవాలు, గృహావసరాల కోసం ప్రజలు ఒకే వేదికపై షాపింగ్ చేయడానికి వీలుగా ఎగ్జిబిషన్‌లో డిజైనర్ చీరలు, డిజైనర్ స్టేషనరీ, జైపూర్ ఆభరణాలు, క్రాఫ్టులు, అనుకరణ ఆభరణాల నుండి మృదువైన బొమ్మలు, షోపీస్‌లు, గృహోపకరణాలు, టపాకాయల వరకు వివిధ వస్తువులను విక్రయించే వంద స్టాల్స్ అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. దాదాపు 100 స్టాల్స్‌లో అన్ని రకాల అంజు, బట్లో, ఉన్న తదితర డిజైన్‌లు అందుబాటులో ఉంచామన్నారు. చిన్న వ్యాపారవేత్తలకు, ముఖ్యంగా మహిళలకు వేదిక కల్పించడమే తమ ప్రాథమిక నినాదమని సంస్థ కార్యదర్శి మీనా కస్లీవాల్ అన్నారు.

జాన్‌కుమార్ మృతదేహానికి పలువురు సంతాపం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సి.హాస్టల్లో కిచెన్‌మేట్‌గా పని చేస్తున్న ఓయూ అవుట్ సోర్సింగ్ వర్కర్ జాన్ కుమార్,(35) మరణించిన విషయం తెలిసిందే. జాన్ భౌతికాయానికి ఉస్మానియా యూనివర్సిటీ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ నేతృత్వంలో యూనియన్ నాయకులు అందరూ పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుం బానికి కాంట్రాక్టర్ తో మాట్లాడి దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేలు జాన్ కుమార్ భార్యకి అందజేశారు. జాన్ కుటుంబానికి అండగా ఉండాలని వారి కుటుం బంలోని ఒకరికి ఉద్యోగం కల్పించి,జాన్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఓయూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ యూనియన్, (సీఐటీయూ)అధ్యక్షులు టి.మహేందర్ డిమాండ్ చేశారు. ఓయూయూనియన్(సీఐటీయూ),ఎంఐకుటుం బానికి అండగా ఉంటుందని, ఒకరికి ఉద్యోగం వచ్చే విధంగా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి, వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని వారికి భరోసా ఇచ్చినట్లు తెలిపారు. అంత్యక్రియలలో పాల్గొన్న వారిలో యూనియన్ జనరల్ సెక్రెటరీ సీతారాం,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు,ఉపాధ్యక్షులు , అనసూయ ,శ్రీను, నాగరాజు, లక్ష్మణ్ గౌడ్, నరేష్,సహాయ కార్యదర్శులు,శ్యామల శివ, అంజమ్మ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-ముషీరాబాద్

అత్తింటి వేధింపులు భరించలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం బోలకూరు చెందిన అబ్దుల్ సమ్మర్, హలియా బేగం దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. రెండవ కుమార్తె ఫాతిమ (22) అదే ప్రాంతానికి చెందిన గుల్షన్ నగర్‌లో నివసించే మహ్మద్ ఫిరోజ్‌కు ఇచ్చి ఏడాది క్రితం వివాహం జరిపించారు. గత కొన్ని నెలలుగా ఫాతమను భర్త వేధింపులకు గురిచేస్తున్నట్టు తెలిపారు. ఆమెకు పిల్లలు పుట్టరని, తాను మరో వివాహం చేసుకుంటానని మానసికంగా వేధించేవాడు. వివాహ సమయంలో ఆమెకు పుట్టింటి వారు పెట్టిన బంగారు ఆభరణాలు ఇవ్వాలని, వాటితో వ్యాపారం చేసుకుంటానని తరచు గొడవ పడేవాడు. అతనికి తోడు అత్త, బావ మరుదులు ఆజామ్ ఫారూర్ బర్సాన్‌తో పాటు ఆడపడచులు సభా, మెరాజ్ నాకులు మానసికంగా వేధించేవారు. భర్తతో గొడవ పడి కొన్ని సార్లు పుట్టింటికి వెళ్లినట్లు పెద్ద సమక్షంలో పంచా యితీ పెట్టి మళ్లీ తిరిగి పం పించినట్లు తెలి పారు. అత్తిం టికి రావటంతో వేధింపులు భరించలేక శుక్రవారం ఉద యం నాల్గవ అంతస్తు భవనం నుంచి దూకింది. తలకు తీవ్ర గాయమై అక్కడకక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం ఈ ఘటనకు కారకుడైన భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

కార్వీ గ్రూపుపై మరో కేసు నమోదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

రుణం తీసుకుని దానిని వేరే అవసరాలకు బదిలీ చేసి మోసం చేసిన కార్వీ గ్రూపుపై హైదరాబాద్ సీసీఎస్ మరో కేసు నమోదు చేశారు. లక్ష్మీ నివాస్ బ్యాంక్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కార్వీ గ్రూప్ సంస్థపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ఈ కార్వీ సంస్థపై కేసు నమోదు కావడంతో పోలీసులు సంస్థ ఎండిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. లక్ష్మీ విలాస్ బ్యాంకు నుండి కార్వీ గ్రూప్స్ రూ.75 కోట్ల రుణం తీసుకుంది. తమ వద్ద తీసుకున్న రుణాన్ని కార్వీ సంస్థ నిర్వాహకులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ లక్ష్మీ విలాస్ బ్యాంక్ కోర్టును ఆశ్రయించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. 2017లో కార్వీ రియాల్టీకిఈ రుణాన్ని మం జూరు చేసింది. తీసుకున్న రుణాన్ని నిర్వాహకులు కార్వీ రియాల్టీ నుండి కార్వీ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్‌కు బదిలీ చేయడం, ఈ విషయం కాస్త వెలుగులోకి రావడంతో విషయం తెలుసుకున్న బ్యాంక్ అధికారులు వెంటనే తాము ఇచ్చిన రుణాలను దుర్వినియోగం చేశారంటూ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు రిఫరెన్స్‌తో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కార్వీ గ్రూప్స్‌పై కేసు నమోదు చేశారు. దాదాపు 18 మందిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఐద్వా అదాలత్



అనుమానమే అసలు సమస్య...

అనుమానం ఎంతటి గొప్ప అనుబంధాన్నైనా విచ్ఛిన్నం చేయడం ఖాయం. ఒక్కసారి అది మెదడులోకి దూరిందా... ఇక దాని నుండి బయట పడడం చాలా కష్టం. అంతటి భయంకరమైన అనుమానం వల్ల ఇద్దరి జీవితాలే కాదు కుటుంబాలే నాశనం అవుతాయి. అలాంటి సమస్యతోనే అనిత ఇబ్బంది పడతుంది. తన వాళ్ళను కూడా ఇబ్బంది పెడుతుంది. అసలు ఆమె సమస్య ఏంటో, దాని నుండి ఎలా బయటపడిందో ఈవారం ఐద్వా అదాలత్‌లో తెలుసుకుందాం.

రాహుల్‌కు 42 ఏండ్లు ఉంటాయి. మా ఆఫీసు లోపలికి వస్తూనే 'ఇక్కడ మహిళలకు మాత్రమే న్యాయం చేస్తారా? పురుషులకు కూడా న్యాయం చేస్తారా? మీరు నా సమస్యకు పరిష్కారం చూపించగలరా' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. అతని ఆవేదన అర్థం చేసుకున్న మేము 'ముందు మీ సమస్య ఏంటో చెప్పండి' అని ప్రశాంతంగా అడిగితే...

నాకు ఒక షాప్ ఉంది. అందులో పాలు, పెరుగు, నెయ్యితో పాటు పాలతో తయారైన ఉత్పత్తులు అమ్ముతుంటాము. షాపులో నాతో పాటు ఇంకో పది మంది వర్కర్లు ఉంటారు. నా భార్య అనిత. అయితే అనితతో నాది రెండో వివాహం. ఒక కొడుకు పుట్టిన తర్వాత నా భార్య అనారోగ్యంతో చనిపోయింది. అనితకు కూడా అంతకు ముందే పెండ్లయింది. ఒక పాప వుంది. తను ఐదేండ్ల కిందట మా షాపులో పనికి చేరింది. మా ఇద్దరికీ నచ్చి పెండ్లి చేసుకున్నాం. ఇప్పటికి మా పెండ్లయి 15 ఏండ్లు అయ్యింది.

పెండ్లప్పుడే నేను అనితతో 'మనిద్దరం పిల్లల్ని చాలా బాగా చూసుకోవాలి. నీ బాబు, నా పాప అని కాకుండా బాబును నువ్వు సొంత తల్లిలా చూసుకోవాలి, నేను పాపను సొంత తండ్రిలా చూసుకుంటాను. వారిద్దరి మధ్య ఎప్పుడూ ఎలాంటి బేధం చూపించకూడదు. పిల్లలు చిన్నవారు కాబట్టి ఇప్పటి నుండే వారిద్దరు సొంత అన్నాచెల్లిగా ఉండేలా చూసుకుందాం' అని చెప్పాను. దానికి అనిత కూడా ఒప్పుకుంది.

ఏడాది వరకు అంతా బాగానే ఉంది. ఆ తర్వాత అనిత 'నాకు ఒక కొడుకు కావాలి. మనకు ఓ అబ్బాయి ఉంటే బాగుంటుంది' అంది. దానికి నేను 'మనకు పాప, బాబు ఇద్దరూ ఉన్నారు. ఇక పిల్లలు వద్దు, పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయించుకో. నువ్వు చేయించుకోకపోతే నేనే చేయించుకుంటాను' అని కచ్చితంగా చెప్పాను. అనిత కూడా దానికి సరే అంది. కానీ బాబును బాగా ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టింది. నేను ఇంట్లో లేనప్పుడు బాబును కొట్టడం, అన్నం పెట్టకపోవడం 'ఇంట్లో నుండి వెళ్ళిపో, నీ వల్ల మేము సంతోషంగా ఉండలేకపోతున్నాం' అంటూ తిట్టేది.

ఈ విషయాలన్నీ బాబు నాకు చెప్పుకొని చాలా బాధపడేవాడు. దాంతో నేను అనితతో 'ఎందుకలా ప్రవర్తిస్తున్నావు, బాబుతో నీకేంటి ఇబ్బంది. నేను పాపను బాగానే చూసుకుంటున్నాను కదా! మంచి స్కూల్‌లో చేర్పించాను. తన పేరు మీద పొలం కొన్నాను. ఐదు తులాల వరకు బంగారం కూడా కొన్నాను. పాపకు నేనేం తక్కువ చేశాను' అని అడిగాను. అయినా ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పూ లేదు. దాంతో బాబును నేను హాస్టల్లో చేర్పించాను. ఇంట్లో పరిస్థితి నచ్చకపోవడంతో వాడు కూడా హాస్టల్లో వుండేందుకు సిద్ధపడ్డాడు. సెలవులు వచ్చినపుడు మాత్రమే ఇంటికి వచ్చేవాడు. అయినా అనిత బాబును ఒక్కసారి కూడా దగ్గరికి తీసుకునేది కాదు.



బాబు ఇప్పుడు డిగ్రీ చేస్తున్నాడు. ఖాళీగా ఉన్నప్పుడు నాతో పాటు షాప్‌లో కూర్చుంటాడు. నా పనిలో సాయం చేస్తున్నాడు. బాబు ఇంత పెద్దవాడు అయినా అనిత ప్రవర్తనలో మాత్రం మార్పు లేదు. ఎప్పుడూ తిడుతూ వాడి స్నేహితుల ముందే అవమానిస్తుంది. ఎలా పడితే అలా మాట్లాడుతుంది. పిల్లలిద్దరూ ప్రేమగా ఉన్నా భరించలేదు. పాపను బాబుతో అస్సలు మాట్లాడనివ్వదు.

ఇప్పుడు బాబు నన్ను వదిలేసి వెళ్ళిపోతా అంటున్నాడు. అమ్మా, చెల్లితో నువ్వు సంతోషంగా ఉండు. నేను వేరేగా ఉంటాను అంటున్నాడు. అనితకు, ఆమె పాపకు మంచి జీవితం ఇవ్వాలని, నా కొడుక్కి ఓ తల్లి దొరుకుతుందని ఆమెను పెండ్లి చేసుకున్నాను. కానీ ఇప్పుడు ఇలా నా బాబును నా నుండి దూరం చేస్తుంది. నా సమస్యకు పరిష్కారం చూపించండి' అంటూ బాధ పడ్డాడు.

మేము అనితకు ఫోన్ చేసి పిలిపించి 'రాహుల్ ఎప్పుడైనా పాపను పరాయిదానిలా చూశాడా' అని అడిగితే 'ఆయన నన్నూ, పాపను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. చాలా బాగా చూసుకుంటాడు. మా పాప పేరుతో పొలం, ఎల్‌ఐసీ, బంగారం కూడా కొన్నాడు. బాబు కూడా పాపను బాగానే చూసుకుంటాడు. పాప కూడా నాతో కంటే వాళ్ళతో ఉంటేనే సంతోషంగా ఉంటుంది.

నా కూతురు నన్ను కాదని వాళ్ళతోనే ఉంటే నా పరిస్థితి ఏంటి? మళ్ళీ ఒంటరిగా మిగిలిపోతాను. పాప కూడా బాబు ఎలా చెబితే అలా వింటుంది. తనకు ఏం కావాలన్నా వాడే తీసుకొస్తాడు. రాహుల్ కూడా బాబు కంటే పాపనే బాగా చూసుకుంటాడు. అయినా నాకు ఎక్కడో అనుమానం. సొంత వాళ్ళు కాకపోయినా ఇంత ప్రేమగా ఉంటున్నారు. చివరకు నా పాపకు ప్రేమ మాత్రమే మిగిల్చి ఆస్తి ఇవ్వరేమో అని అనుమానం. ఆ భయంతోనే బాబును తిడుతుంటాను' అన్నది.

ఆమె మనులో ఉన్న అనుమానాలను రాహుల్‌కు, బాబుకు చెబితే 'నేను చిన్నప్పటి నుండి ఎప్పుడూ వాళ్ళను వేరుగా చూడలేదు. తనను నా సొంత తల్లిలాగే అనుకున్నాను. నా చెల్లికి ఆస్తి ఇవ్వకుండా ఎందుకు ఉంటాను. తనను అమ్మ నుండి ఎందుకు దూరం చేస్తాము. అందరం కలిసి హాయిగా ఉండాలని నా కోరిక. నేను అమ్మను, చెల్లిని ఎప్పుడూ పరాయి వాళ్ళని అనుకోలేదు. ఆస్తి రాసి ఇస్తే అమ్మకు నమ్మకం వుంటుందంటే మేము ఇప్పుడే ఆస్తి మొత్తం చెల్లికి రాసి ఇస్తాం' అన్నాడు ఆ బాబు.

ఇదంతా వింటున్న అనిత నోరు విప్పలేక పోయింది. కన్నీళ్ల పెట్టుకుంది. దాంతో మేము 'అనిత నువ్వు పెద్ద తప్పు చేస్తున్నావు. ఈ రోజుల్లో సొంత అన్నదమ్ములే చెల్లెళ్ళను పట్టించుకోవడం లేదు. అలాంటిది ఈ అబ్బాయి నీ బిడ్డను ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాడు. ఆ విషయం నీకూ తెలుసు. ఇలాంటి వాళ్ళు నీ జీవితంలో ఉండడం నీకు దొరికిన మంచి అవకాశం. లేని పోని అనుమానాలతో నిన్ను ప్రేమించే వాళ్ళను దూరం చేసుకోకు' అని నచ్చజెప్పాము. అలా వరుసగా 12 వారాల పాటు మా ఆఫీసుకు పిలిచి ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చాము. ఇప్పుడు అనితలో చాలా మార్పు వచ్చింది. 'మేడమ్ ఇన్ని రోజులు బాబును అనవసరంగా ఇబ్బంది పెట్టాను. నా ప్రవర్తనతో ఆయన్ని కూడా చాలా బాధపెట్టాను. ఇక నుండి బాబును మంచిగా చూసుకుంటాను. ఇన్ని రోజులు నేను చేసిన పొరపాటును సరిదిద్దుకుంటాను' అన్నది. రాహుల్ కూడా భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు రాకుండా తన ఆస్తి మొత్తం రెండు భాగాలు చేసి పాపకు, బాబుకు వచ్చేలా వీలునామా రాయించాడు.

> 'అనిత నువ్వు పెద్ద తప్పు చేస్తున్నావు. ఈ రోజుల్లో సొంత అన్నదమ్ములే చెల్లెళ్ళను పట్టించుకోవడం లేదు. అలాంటిది ఈ అబ్బాయి నీ బిడ్డను ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాడు. ఆ విషయం నీకూ తెలుసు. ఇలాంటి వాళ్ళు నీ జీవితంలో ఉండడం నీకు దొరికిన మంచి అవకాశం. లేని పోని అనుమానాలతో నిన్ను ప్రేమించే వాళ్ళను దూరం చేసుకోకు'

– వై. వరలక్ష్మి, 9948794051

పిల్లల ఎదుగుదలకు సమస్యలు...

చాలా మంది దంపతులు పిల్లలను తమవెంటే బెడ్‌పైనే పడుకోబెట్టుకుంటారు. ఇలా పిల్లలను పడుకోబెట్టుకోవడం మన దేశంలో చాలా కామన్. వారికి 10-12 ఏండ్లు వచ్చేంత వరకు ఇదే ధోరణి ఉంటుంది. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.. దంపతుల మధ్య సాన్నిహిత్యం తగ్గడంతో పాటు పిల్లల ఎదుగుదలపై, వారిలో స్వతంత్ర భావాలు రేకెత్తడంపై ప్రభావం పడుతుందని అంటున్నారు నిపుణులు.

దంపతుల మధ్య సమస్యలు

పిల్లలతో కలిసి పడుకునే దంపతుల్లో సాన్నిహిత్యం రోజురోజుకూ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలతో కలిసి పడుకోవడం వల్ల దంపతులకు ఏకాంత సమయం దొరకదు. ఏదైనా మాట్లాడుకోవాలనుకున్నా పిల్లలు పక్కనే ఉంటారు. దీని వల్ల దాంపత్యబంధంలో సాన్నిహిత్యం తగ్గిపోతుంది. సంసార జీవితంలో క్రమంగా కలతలు వస్తాయి. అదే పిల్లలను విడిగా పడుకోబెట్టడం వల్ల దంపతులు ఏకాంతంగా ఉంటారు. మంచీ చెడు మాట్లాడుకోవడానికి చాలా సమయం దొరుకుతుంది.

పిల్లలకు ప్రత్యేక గది

మూడు నెలల వయస్సు వచ్చినప్పటి నుంచే వారిని బెడ్‌కు దూరంగా ఉయ్యాల క్రిబ్ వేసి అందులో పడుకోబెట్టాలి. ఏడాది వయసు వచ్చే వరకు ఇలాగే పడుకోబెట్టాలి. ఏడాది వయసు దాటిన తర్వాత క్రమంగా వారికి ప్రత్యేక గది అలవాటు చేయాలి. రాత్రంతా ప్రత్యేక గదిలో పడుకోబెట్టడం కాకుండా.. కొన్ని గంటల చొప్పున సమయం పెంచుతూ పోవాలి. అలాగే ప్రత్యేక గదిలో పడుకోబెట్టినప్పటికీ వారిని మధ్యమధ్యలో గమనిస్తూ ఉండాలి. వారి అవసరాలు తీరుస్తూ ఉండాలి. కెమెరాలు, బేబీ మానిటర్ లాంటివి అమర్చుకోవాలి. ఇలా చేయడం వల్ల వారిని ప్రత్యేక గదికి అలవాటు చేయడంతో పాటు వాళ్లెలా పడుకుంటారోనన్న భయమూ ఉండదు.

జాగ్రత్తలు

వాల్ పెయింటింగ్స్, వాల్ హ్యాంగింగ్స్, థీమ్ బెడ్, బొమ్మలు, ఇతర అలంకరణ వస్తువులతో వారి గదిని అలంకరించాలి. కొంత వయస్సు వచ్చిన తర్వాత వారి గదిలో వస్తువులను వారే సర్దుకునేలా అలవాటు చేయాలి. అలాగే పిల్లలు భయపెట్టే కథలు వినిపించడం, హారర్ సినిమాలు చూడటంలాంటివి చేస్తే వాళ్ళు ఒంటరిగా పడుకోవడానికి భయపడతారు. కాబట్టి అలాంటి వాటికి పిల్లలను దూరంగా ఉంచాలి. ఎప్పుడైనా పిల్లలు ఒంటరిగా పడుకోవడానికి ఇష్టపడక పోయినా, భయపడినా ఆ సమయంలో వారితో కలిసి కాసేపు పడుకోవాలి. చుట్టాలు, అతిథులు ఇంటికి వచ్చినప్పుడు పిల్లలను మీతో పడుకోబెట్టుకుని వారికి పిల్లల గదిని కేటాయించాలి. అంతే తప్ప కొత్తవారితో పిల్లలను పడుకోమని బలవంత పెట్టవద్దు. అలాగే పిల్లలు అభద్రతా భావానికి లోనుకాకుండా వారితో స్నేహంగా మెలగాలి. ఏదైనా సమస్య ఉంటే నిర్మొహమాటంగా చెప్పే పరిస్థితి వారికి కల్పించాలి. అలాగే వారి గదిలో ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు లేకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే.



ఆగస్టు 25, 26 తేదీల్లో 'ఇండియా' కూటమి భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్షాల కూటమి ఇండియా తదుపరి సమావేశం ముంబయిలో జరగనుంది. ఆగస్టు 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ సమావేశం జరగనుంది. తొలి సమావేశం పాట్నాలో, రెండో సమావేశం బెంగళూరులో జరిగింది. మూడో సమావేశం ముంబయిలో జరగనుంది. కాంగ్రెస్ ఆతిథ్యంలో జులై 17, 18 తేదీల్లో జరిగిన బెంగళూరు సమావేశంలోనే కూటమి పేరును ఖరారు చేశారు. ఈ సమావేశానికి 26 ప్రతిపక్ష పార్టీలు హాజరయ్యాయి. జూన్ 23న పాట్నాలో నితీశ్ కుమార్ ఆతిథ్యం ఇచ్చిన ప్రతిపక్షాల సమావేశానికి 15 పార్టీలు హాజరయ్యాయి. ముంబయిలో జరుగనున్న ఇండియా కూటమి సమావేశానికి శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో కో-ఆర్డినేషన్ కమిటీ, జాయింట్ సెక్రెటేరియట్, ఇతర ప్యానల్స్‌ను ఖరారు చేసే అవకాశం ఉంది. కనీస ఉమ్మడి కార్యక్రమంపై కసరత్తు చేయడం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు సంయుక్త ఆందోళనా కార్యక్రమాలను ఖరారు చేయడం వంటివి సమావేశాల ప్రధాన ఎజెండాగా ఉన్నాయి.

11 మంది సభ్యులతో సమన్వయ కమిటీ

ముంబయి సమావేశంలో 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. ప్రచార నిర్వహణ, సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించడం వంటి కార్యక్రమాల కోసం సెంట్రల్ సెక్రటేరియట్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సమన్వయ కమిటీల్లో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. అలాగే కూటమి కన్వీనర్‌ను కూడా ముంబయి సమావేశంలో ఎన్నుకుంటారు.

మణిపూర్‌కు 20 మంది ఎంపీల బృందం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హింసాత్మకంగా దెబ్బతిన్న ఈశాన్య మణిపూర్‌లోని పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఇండియా కూటమి ఎంపీల బృందం నేడు, రేపు మణిపూర్‌లో పర్యటించనున్నది. ఈ బృందంలో 16 పార్టీల నుంచి 20 మంది ఎంపీలు ఉన్నారు. అధిర్ రంజన్ చౌదరి, గౌరవ్ గొగోయ్, ఫూలో దేవి నేతమ్ (కాంగ్రెస్), లాలన్ సింగ్, అనిల్ ప్రసాద్ హెగ్డే (జేడీయూ), సుస్మితా దేవ్ (టీఎంసీ), కనిమొళి (డీఎంకే), ఎఎ రహీం (సీపీఐ(ఎం), సంతోష్ కుమార్ (సీపీఐ), మనోజ్ కుమార్ ఝూ (ఆర్జేడీ), జావేద్ అలీ ఖాన్ (ఎస్పీ), పి.పి మహ్మద్ ఫైజల్ (ఎన్సీపీ), ఈ.టి మహ్మద్ బషీర్ (ఎన్సీపీ), ఎన్‌కె ప్రేమ్ చంద్రన్ (ఆర్ఎస్పీ), సుశీల్ గుప్తా (ఆప్), అరవింద్ సావంత్ (శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)), రవి కుమార్, తిరుమావళవన్ (వీసీకే), జయంత్ చౌదరి (ఆర్ఎల్డీ), మహువా మజీ (జేఎంఎం)లు మణిపూర్‌లో పర్యటించనున్నారు. రెండు రోజుల పాటు సహాయక శిబిరాలు, హింసాత్మక ప్రాంతాలకు ఎంపీలు వెళ్లి బాధితులతో పాటు వివిధ వర్గాల ప్రజలను కలుసుకుంటారు. లోయ, కొండ రెండు ప్రాంతాల్లో బృందం పర్యటించనుంది. ఇప్పటికే మణిపూర్‌ను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో, ఎంపీలు హైబీ ఈడెన్, డిన్ కురియాకోస్, టీఎంసీ ఎంపీ డెరిక్ ఓబ్రెయిన్ నేతృత్వంలో టీఎంసీ ప్రతినిధి బృందం, సీపీఐ(ఎం),సీపీఐ ఎంపీలు జాన్ బ్రిట్టాస్, బికాష్ రంజన్ భట్టాచార్య, బినయ్ విశ్వం, సంతోష్ కుమార్, సుబ్బరామన్ బృందం, కేరళ కాంగ్రెస్ ఎంపీ జోషి కె. మణి నేతృత్వంలో కేరళ కాంగ్రెస్ బృందంతో పాటు వివిధ ప్రజా సంఘాలు సందర్శించాయి.

ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు, ప్రభుత్వ చర్యలపై మంత్రి వర్గం సమీక్షించనున్నది. రాష్ట్రంలో వ్యవసాయ సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో.. అకాల వర్షాల వల్ల వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులను అంచనా వేస్తూ అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై మంత్రి వర్గం చర్చించనున్నది. రాష్ట్రంలో ఉధృతంగా కురిసిన వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపోవడం, రవాణా మార్గాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నది. అందుకు యుద్ధప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై కేబినెట్ చర్చించనున్నది. అదే సందర్భంలో ఆర్టీసీ సంస్థకు సంబంధించిన అంశాలపై మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకోనున్నది. ఆర్టీసీ ఉద్యోగులకు జీతభత్యాల పెంపు తదితర అంశాలపై చర్చించి కేబినెట్ తగు నిర్ణయం తీసుకోనున్నది.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 3 ఉదయం 11.30 గంటలకు ప్రారంభం కానున్నట్టు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి నరసింహాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చర్చ లేదు...ఓటింగ్ లేదు

(మొదటిపేజీ తరువాయి)

మిడ్‌వైఫరీ కమిషన్ బిల్లును, నేషనల్ డెంటల్ కమిషన్ బిల్లును వెంట వెంటనే చర్చకు పెట్టడం, ఆమోదించుకోవడం క్షణాల్లోనే జరిగింది. ఈ మూడు బిల్లులను మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు. ఈ బిల్లుల ఆమోదంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఎటువంటి చర్చ, ఓటింగ్ లేకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా బిల్లులు ఆమోదించుకుంటున్నారని ధ్వజమెత్తాయి. అలాగే అవిశ్వాస తీర్మానం పెండింగ్‌లో ఉన్నప్పుడు, ఎటువంటి విధానపరమైన అంశాలు అనుమతించకూడదని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

రాజ్యసభలో...

రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, టీఎంసీ, ఎస్పీ, ఆప్, ఎన్సీపీ, డీఎంకే తదితర ప్రతిపక్ష పార్టీలకు చెందిన 47 మంది ఎంపిలు రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అయితే సభ ప్రారంభమైన వెంటనే ఇద్దరు సభ్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది. పదవీ విరమణ చేస్తున్న బీజేపీ ఎంపీ వినయ్ దినుర్ టెండూల్కర్‌కు వీడ్కోలు పలికింది. అనంతరం రూల్ 267 ప్రకారం నోటీసులిచ్చిన ఎంపీల పేర్లను రాజ్యసభ ఛైర్మెన్ జగదీప్ ధన్కర్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా స్వల్ప కాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. వరుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతి రోజూ రూల్ 267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏండ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో ఈ సభకు తెలుసునని చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనదని, ఎంపీలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారని చెప్పారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదని తెలిపారు.

ధన్కర్ వర్సెస్ డెరిక్

డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ, "ఇదంతా మాకు తెలుసు" అన్నారు. ఈ సమావేశాలు ప్రాంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. జగదీప్ ధన్కర్ ప్రతిస్పందిస్తూ "దీని గురించి మీకు తెలుసునని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు. మీరు వింటే, మీకు అర్థమవుతుంది" అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధన్కర్ కోరారు. "మిస్టర్ డెరెక్ ఒబ్రెయిన్, నాటకీయ ప్రదర్శనలు చేయడం మీకు అలవాటుగా మారింది. ప్రతిసారీ మీరు లేచి నిలబడతారు. అది మీ విశేష అధికారంగా భావిస్తారు. సభాపతి స్థానాన్ని గౌరవించడం మీ కనీస కర్తవ్యం. నేను ఏం చెప్పినా, మీరు లేచి, నాటక ప్రదర్శనలు చేస్తారు" అని మండిపడ్డారు. ఛైర్మెన్ వ్యాఖ్యలపై స్పందించిన ఒబ్రెయిన్, ఆయన ముందు ఉన్న బల్లపై గట్టిగా కొడుతూ, తాను నిబంధనలకు అనుగుణంగానే ప్రవర్తిస్తున్నానని చెప్పారు. దీనికి ధన్కర్ స్పందిస్తూ "బల్ల మీద కొట్టకండి. ఇది రంగస్థలం కాదు. మేం దీనిని సహించం, ఐయామ్ సారీ" అన్నారు. ఒబ్రెయిన్ ఏదో చెప్పబోతుండగా, ధన్కర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. "దీనిని మేం భరించలేం" అని అంటూ సభ నుంచి వెళ్లిపోయారు.

వచ్చే వారం ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు

అత్యంత వివాదాస్పదమైన ఢిల్లీ సర్వీసెస్ బిల్లు వచ్చే వారం పార్లమెంట్‌కు రాబోతోంది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా మద్దతును కూడగట్టేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రయత్నాలు చేశారు. ఈ బిల్లుకు మద్దతిస్తామని వైసీపీ ఇప్పటికే ప్రకటించగా, దీనిని వ్యతిరేకిస్తామని బీఆర్ఎస్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంటులో ప్రవేశపెడతామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్ రాజ్యసభలోనూ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్‌సభలోనూ శుక్రవారం తెలిపారు.

కృత్రిమ మేధతో మహిళా ఉద్యోగులకే ప్రమాదం

- యూఎస్‌లో 1.2 కోట్ల ఉద్యోగాలపై ప్రభావం
- నల్లజాతీయులకు ప్రతికూలతనే



వాషింగ్టన్ : ఆటోమేషన్, కృత్రిమ మేధా (ఏఐ) వల్ల పురుషుల కంటే మహిళలే ఎక్కువ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని మెకెన్సీ అండ్ కో ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2030 చివరి నాటికి అమెరికా ఆర్థిక వ్యవస్థలో కార్మికుల మార్కెట్‌ను విశ్లేషించిన కన్సల్టెంట్ సంస్థ మెకెన్సీ అండ్ కో పరిశోధన విభాగం ఓ రిపోర్ట్‌ను వెల్లడించింది. వచ్చే ఏడేండ్లలో పురుషుల కంటే స్త్రీలు కొత్త వృత్తిలోకి వెళ్లాల్సిన అవసరం 1.5 రెట్లు ఎక్కువగా ఉందని పేర్కొంది. ఆటోమేషన్ ద్వారా ఎక్కువగా ఆఫీస్ సపోర్ట్ సహా కస్టమర్ సర్వీస్ రంగాల్లోని ఎక్కువగా ప్రమాదాన్ని ఎదుర్కోనున్నారని నివేదిక పేర్కొంది. ఆహారం, ఉత్పత్తి కార్మికులకు డిమాండ్ తగ్గిపోవడంతో నల్లజాతీయులు, హిస్పానిక్‌లు కూడా ప్రతికూలతలను చవి చూడనున్నారు.

"2030 నాటికి యూఎస్‌లో కనీసం 1.2 కోట్ల మంది కార్మికులు వృత్తులను మార్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఆటోమేషన్, ఎఐతో తక్కువ వేతన కార్మికులు అత్యధికంగా ప్రభావితం కానున్నారు. వారు అత్యధిక వేతన స్థానాల్లో ఉన్నవారి కంటే 14 రెట్లు ఎక్కువగా వృత్తులను మార్చుకోవాల్సి ఉంటుంది. చాలా మందికి అదనపు నైపుణ్యాలు అవసరం." అని మెకెన్సీ అండ్ కో ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్వెలిన్ ఎల్లింగ్‌రూడ్ పేర్కొన్నారు. "లాయర్లు, ఉపాధ్యాయుల నుంచి ఆర్థిక సలహాదారులు, ఆర్కిటెక్ట్‌లు ఇతర వైట్ కాలర్ కార్మికుల వరకు అందరూ ఏఐ ప్రమాదాన్ని చవి చూడనున్నారు. ఇది పెద్ద సంఖ్యలో ఉపాధిని నాశనం చేయనుంది. కృత్రిమ మేధా దాదాపు ప్రతి ఉద్యోగాన్ని మార్చబోతోంది." అని ఆ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామి మైఖేల్ చుయ్ అన్నారు. చమురు, గ్యాస్ ఉత్పత్తి, ఆటోమోటివ్ తయారీలో పనిచేసే కార్మికులు గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను అంతం చేసే ప్రక్రియలో భాగంగా 35 లక్షల మంది ఉద్యోగాలు పోవచ్చని ఆ రిపోర్ట్ పేర్కొంది. ఏఐ దుష్ప్రభావాలు అంతిమంగా అన్ని దేశాలపై పడనున్నాయని నిపుణులు హెచ్చరిస్తునే ఉన్న విషయం తెలిసిందే.

ఉపాధి నిధుల కోతపై అభ్యంతరం

న్యూఢిల్లీ: ఉపాధి హామీ (ఎంజీఎన్ఆర్ఈజీఏ)కి కేటాయింపులు తగ్గించడంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌పై పార్లమెంటరీ కమిటీ మండిపడింది. ఇది గ్రామీణ ఉపాధి పథకం కింద జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. కేటాయింపులో కోత వెనుక కారణాన్ని వివరించనందుకు ప్యానెల్ గ్రామీణాభివద్ధి శాఖను ప్రశ్నించింది. కేంద్రం 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ. 60,000 కోట్లతో ఎంజీఎన్ఆర్ఈజీఏకి ఈ సంవత్సరం బడ్జెట్‌లో కోత పెట్టింది. గత ఆర్థిక సంవత్సరంలో ఎంజీఎన్ఆర్ఈజీఏ కోసం కేంద్రం రూ.73,000 కోట్లు కేటాయించింది. అయితే, బడ్జెట్‌లో సవరించిన అంచనాల ప్రకారం ఖర్చు రూ.89,400 కోట్లుగా ఉండటం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరపు సవరించిన అంచనాల దశ నుంచి రూ. 29,400 కోట్లు బాగా తగ్గినట్టు ప్యానెల్ పేర్కొన్నది. ఉపాధి హామీ పథకం కింద జనవరి 25 నాటికి కేంద్రం రూ.6,231 కోట్ల వేతనాలు, రూ.7,616 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్స్ పెండింగ్‌లో ఉందని గురువారం లోక్‌సభలో సమర్పించిన నివేదికలో పార్లమెంటరీ కమిటీ ఎత్తిచూపింది. "2020-21, 2021-22, 2022-23 సంవత్సరాలలో సవరించిన అంచనాల దశలో పథకం చూపిన పెరిగిన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదిత డిమాండ్ రూ. 98,000 కోట్లుగా పరిగణించబడుతుంది. ఉపాధి హామీ కింద ఉద్యోగాల కోసం డిమాండ్‌కు సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితిని వాస్తవికంగా అంచనా వేయడమే కాకుండా ఉపాధి హామీకి పెరిగిన కేటాయింపుల కోసం కమిటీ గట్టిగా సిఫారసు చేసింది" అని ప్యానెల్ వివరించింది. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిన ఉపాధి హామీ పథకంపై కేంద్రం చిన్న చూపు చూస్తున్నదని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటికేడు పథకానికి జరుపుతున్న కేటాయింపుల్లోని కోతలే ఇందుకు నిదర్శనమన్నారు. మొత్తానికి మాత్రం పథకాన్ని నీరు గార్చే ప్రయత్నాన్ని మోడీ సర్కారు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీ దేశానికే ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

సృష్టిస్తోంద న్నారు. ఇప్పుడు దేశంలో కొత్తగా ఉమ్మడి పౌరస్మృతి తీసుకొచ్చి మత తగాదాలకు కుట్ర చేస్తున్నదని అన్నారు. వివాహాల్లో, ఆచార సంప్రదాయాల్లో భిన్నత్వం ఉన్న అన్ని మతాలు.. ఒకే విధమైన పద్ధతి పాటించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళలకు, పురుషుల మధ్య సమానత్వం తీసుకు రావాలని హితవు పలికారు. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ ఓట్ల కోసం ఉమ్మడి పౌరస్మృతి పేరుతో హిందువులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. శాస్త్రీయ పాఠ్యాంశాలైన డార్విన్ జీవపరిణామ క్రమ సిద్ధాంతంతో పాటు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పాఠ్యాంశాలనూ పుస్తకాల నుంచి తొలగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటిపై పోరాడుతూనే రాజకీయంగా బీజేపీని ఒంటరిని చేసి గద్దె దించాలని, అందుకు కేంద్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీ వ్యతిరేక పార్టీలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిందని, దాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పట్ల బీఆర్ఎస్ మొండి వైఖరి వహిస్తే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్న నిరుపేదలపై రాష్ట్ర ప్రభుత్వం పాశవికంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లస్థలాలు ఇచ్చి, పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భూ పోరాటాల ద్వారా ఇండ్లస్థలాలను సాధించుకుంటామని తెలిపారు. వరద ముంపుతో సర్వ కోల్పోయిన ప్రజలను ఆదుకోవాలని కోరారు. భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, పార్టీ సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్, సత్యపాల్ రెడ్డి, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, భూక్య చందు నాయక్, చుంచు రాజు, జోగు ప్రకాష్, బూడిద గోపి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి గ్రామాల్లో గంగదేవిపల్లి మోడల్

(మొదటిపేజీ తరువాయి)

కాన్సెప్ట్‌లోనే నిర్మించామని తెలిపారు. గ్రీన్‌బిల్డింగ్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన గ్రీన్ ప్రాపర్టీ షోను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానసపుత్రిక హరితహారంతో తెలంగాణలో గ్రీన్ కవర్ 33 శాతానికి పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఐఐ-ఐజీబీసీకి పూర్తి సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో గ్రీన్ బిల్డింగ్‌కు అనేక రికార్డులున్నాయని తెలిపారు. నేడు దేశంలో గ్రీన్ ఇండ్లు పెరుగుతున్నాయని చెప్పారు. సీఐఐ-ఐజీబీసీ హైదరాబాద్‌లో 10.27 బిలియన్ చదరపు అడుగుల్లో నిర్మాణాలు పూర్తిచేసిందన్నారు. కొత్త సచివాలయ భవనం, టీ-హబ్, టీ-వర్క్స్, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, కొత్త కలెక్టరేట్ భవనాలు, ఆస్పత్రులు, హెల్త్‌కేర్ క్యాంపస్‌లు, ఇండస్ట్రియల్ పార్కులు, ఐటీ టవర్లలో పచ్చదనాన్ని అమలు చేయడంతో తెలంగాణ పచ్చని బాటలో నడుస్తోందని చెప్పారు. భవనాలు, క్యాంపస్‌లు మాత్రమే కాకుండా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ పట్టణాల్లో ఐజీబీసీ ద్వారా గ్రీన్ సిటీస్ రేటింగ్ పెరుగుతోందని వివరించారు.నగరాలేగాక రాష్ట్రంలోని చాలా గ్రామాల్లోనూ గ్రీన్ బిల్డింగ్ సూత్రాలను అవలంబించాలని కోరుకుంటున్నామని చెప్పారు.

గ్రామీణ విద్యుద్దీకరణ, పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, మున్సిపల్ వ్యర్థాల నిర్వహణను మెరుగుపర్చడానికి, గ్రామాలు పచ్చగా మారడానికి వీలుగా పటిష్టమైన మౌలిక సదుపాయాల కల్పనపై తమ ప్రభుత్వం దష్టి పెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, సైదిరెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మెన్, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ హైదరాబాద్ చాప్టర్ ఛైర్మెన్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన్డే సిరీస్‌పై టీమ్ ఇండియా కన్నేసింది. స్పిన్ మాయతో తొలి వన్డేలో ఏకపక్ష విజయం నమోదు చేసిన రోహిత్‌సేన.. నేడు కరీబియన్లపై మరో విజయంతో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవాలని చూస్తుంది. 2023 వన్డే వరల్డ్‌కప్‌కు దూరమైన వెస్టిండీస్‌కు సిరీస్‌లో ఎటువంటి ప్రేరణ కనిపించటం లేదు. ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఆకర్షించేందుకైనా.. కరీబియన్ కుర్రాళ్లు మెరుగైన ప్రదర్శన చేస్తారేమో చూడాలి. భారత్, వెస్టిండీస్ రెండో వన్డే పోరు నేడు.



సిరీస్‌పై కన్నేసి!

- 2-0 పై రోహిత్‌సేన గురి
- కరీబియన్ శిబిరంలో సమం ఆశలు
- విండీస్‌తో భారత్ రెండో వన్డే నేడు

రాత్రి 7 నుంచి డిడి స్పోర్ట్స్‌లో

నవతెలంగాణ-బ్రిడ్జిటౌన్

కుర్రాళ్లకు అవకాశం

2023 ప్రపంచకప్ సన్నద్ధతకు వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ ఉపకరిస్తుందని భావించినా.. పరిస్థితులు ఆశించిన స్థాయిలో లేవు. ఆధునిక క్రికెట్ ప్రమాణాలను కరీబియన్లు ఏమాత్రం అందుకోలేకపోతున్నారు. విండీస్‌తో వన్డే సిరీస్ ప్రదర్శన, ఫలితాలు రోహిత్‌సేనకు పెద్దగా ఉపకరించే అవకాశం కనిపించటం లేదు. దీంతో కరీబియన్లతో వన్డే సమరంలో యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వాలనే ఆలోచన తెరపైకి వచ్చింది. తొలి వన్డేలోనూ రోహిత్, ద్రవిడ్ ద్వయం ఇదే ఫార్ములా పాటించింది. ఓపెనర్‌గా ఇషాన్ కిషన్‌కు అవకాశం కల్పించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా ముందుకొచ్చారు. ఈ ఫార్మాట్‌లో నిలకడ సాధించని సూర్యకుమార్ యాదవ్ మళ్లీ విరాట్ కంటే ముందుగానే బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫామ్‌లో లేని, అవకాశాలు లభించని క్రికెటర్లకు విండీస్‌తో సిరీస్‌లో చాన్స్ ఇవ్వాలని రోహిత్ భావిస్తున్నాడు. భారత జట్టును ఢీకొట్టే సత్తా, సామర్థ్యం కరీబియన్ శిబిరంలో కనిపించటం లేదు. పేసర్ మహ్మద్ సిరాజ్ దూరమైనా.. తొలి వన్డేలో మనోళ్లు మెరుగ్గా రాణించారు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా జోడీ మరోసారి కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి నేటి మ్యాచ్‌లోనూ చివరగా బ్యాటింగ్‌కు వచ్చే వీలుంది. ఇషాన్ కిషన్ అర్థ సెంచరీతో రాణించటంతో సంజు శాంసన్‌కు అవకాశం దక్కటం కష్టమే.

కాస్త పోటీ ఇస్తారా?

కరీబియన్ క్రికెట్ తిరోగమనంలో పయనిస్తోంది. టెస్టుల్లో ప్రాధాన్యత కోల్పోయిన విండీస్.. తాజాగా 50 ఓవర్ల ఫార్మాట్‌లోనూ దారుణ స్థితికి చేరుకుంది. ప్రతిభావంతులైన కుర్రాళ్లు జట్టులో నిలిచినా.. జట్టుగా కరీబియన్లకు ఓ ప్రేరణ లేకుండా పోయింది. బ్రాండన్ కింగ్, కైల్ మేయర్స్, అతానేజ్, హోప్, పావెల్, షెఫర్డ్‌లు ఇప్పటికే సత్తా చాటిన క్రికెటర్లు. ఫ్రాంచైజీ క్రికెట్‌లో దుమ్మురేపిన రికార్డుంది. కానీ జట్టుగా వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నప్పుడు.. అంచనాలను అందుకోలేకపోతున్నారు. తొలి వన్డేలోనూ ఓ దశలో మెరుగ్గానే ఆడినా.. స్పిన్ మాయకు విలవిల్లాడారు. సిరీస్ చేజార్చుకునే ప్రమాదం నేపథ్యంలో కరీబియన్ కుర్రాళ్లు కనీస పోటీ ఇవ్వటంపైనా ఫోకస్ పెడతారా? చూడాలి.



పిచ్, వాతావరణం

కెన్సింగ్టన్ ఓవల్ తొలి వన్డేలో స్పిన్‌కు గొప్పగా సహకరించింది. సహజసిద్ధంగా ఇక్కడ పేసర్లకు వికెట్ పడగొట్టే అవకాశాలు అధికం. మణికట్టు స్పిన్‌కు అనుకూలత కనిపించినా.. తొలి వన్డేలో బంతి మరీ ఎక్కువ తిరిగింది!. నేడు రెండో వన్డేకు వర్షం సూచనలు కనిపిస్తున్నాయి. 50 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. తొలి వన్డేలో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 50 ఓవర్ల ఆట సాగలేదు. మరి రెండో వన్డేలోనైనా వంద ఓవర్ల ఆట చూస్తామా? ఆసక్తికరం.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్ కుమార్.

వెస్టిండీస్ : బ్రాండన్ కింగ్, కైల్ మేయర్స్, అలిక్ అతానేజ్, షాయ్ హోప్, షిమ్రోన్ హెట్‌మయర్, రోవ్‌మాన్ పావెల్, రోమారియో షెఫర్డ్, డొమినిక్ డ్రేక్స్, యానిక్, మోతీ, జేడేన్ సీల్స్.



నాకు అది మామూలే!

- బెంచ్‌కు పరిమితం కావటంపై కుల్దీప్ యాదవ్

బ్రిడ్జిటౌన్ (వెస్టిండీస్)

పిచ్ స్వభావం, పరిస్థితులు సహా తుది జట్టు కూర్పు కాంబినేషన్ల కోసం బెంచ్‌కు పరిమితం కావటం అలవాటైందని చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అన్నాడు. వెస్టిండీస్‌తో తొలి వన్డేలో 3 ఓవర్లలోనే నాలుగు వికెట్ల మాయజాల ప్రదర్శన చేసిన కుల్దీప్ యాదవ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. పరిస్థితులు, కూర్పు కారణంగా దక్కని అవకాశాలపై ఆవేదన చెందకుండా, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటమే నా లక్ష్యమని కుల్దీప్ అన్నాడు. తొలి వన్డేలో భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందిన అనంతరం కుల్దీప్ యాదవ్ మాట్లాడాడు.

వికెట్ కాదు లెంగ్త్‌పైనే ధ్యాస

'చాలా సందర్భాల్లో నాకు తుది జట్టులో చోటు దక్కదు. ఎందుకంటే పరిస్థితులు, కాంబినేషన్లు కుదరటం లేదు. ఇది నాకు మామూలు విషయంగా మారింది. నేను ఆరేండ్లుగా జట్టుకు ఆడుతున్నాను. ఇవన్నీ నాకు సాధారణంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు నా దృష్టి వికెట్ల వేటపై లేదు. ఏ లెంగ్త్‌లో ఏ లైన్‌లో బంతులు సంధించాలనే ప్రక్రియపైనే పూర్తి ఫోకస్ నిలిపాను. గాయం నుంచి కోలుకుని పునరాగమనం చేసిన తర్వాత ఏడాదిన్నరగా మంచి లెంగ్త్‌లతో బౌలింగ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. లెంగ్త్ విషయంలో ఎంతో నిలకడ సాధించాలని అనుకుంటున్నాను. వికెట్ల విషయానికొస్తే.. ఓ సారి దక్కుతాయి, మరోసారి నిరాశ ఎదురైతుంది. పరిస్థితులు సైతం ఎంతో కీలకం. ప్రత్యర్థి జట్టు వేగంగా 4-5 వికెట్లు చేజార్చుకున్నప్పుడు మాత్రమే వైవిధ్యం చూపించేందుకు ప్రయత్నిస్తాను. భారత క్రికెట్‌లో పోటీతత్వం ఎప్పుడూ ఉంటుంది. చాహల్‌తో పోటీ నన్ను మరింత ప్రేరణకు గురి చేస్తుంది. నా వరకు ప్రక్రియ అత్యంత ప్రధానం. చాహల్‌కు, నాకు మంచి సమన్వయం ఉంది. కాంబినేషన్లు ముఖ్యమైనవి మాకు తెలుసు. నేను ఆడినప్పుడు ఉత్తమ ప్రదర్శన చేయాలని చాహల్ కోరుకుంటాడు. నేనూ అంతే. చాహల్ తుది జట్టులో నిలిచినప్పుడు నా అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకుంటాను. కుల్‌చా కాంబినేషన్ బాగా పని చేయడానికి మేమిద్దరం ఒకరికొకరు మద్దతుగా నిలువటమేనని' కుల్దీప్ యాదవ్ అన్నాడు. నేషనల్ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేషన్‌లో ఉన్న సమయంలో, ప్రస్తుతం జట్టులో కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ సహా విరాట్ కోహ్లి మద్దతు మైదానంలో మెరుగైన ప్రదర్శన చేయటంలో కీలక భూమిక పోషించిందని కుల్దీప్ తెలిపాడు.

సెమీస్‌లో లక్ష్యసేన్

- క్వార్టర్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి
- హెచ్.ఎస్ ప్రణయ్‌కి తప్పని భంగపాటు

జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్

టోక్యో (జపాన్) : భారత యువ షట్లర్ లక్ష్యసేన్ హ్యాట్రిక్ కొట్టాడు. వరుసగా మూడో డబ్ల్యూబీఎఫ్ టూర్ సిరీస్ సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో జపాన్ కుర్రాడు కోకి వాటనబెపై వరుస గేముల్లో గెలుపొందాడు. 21-15, 21-19తో లోకల్ షట్లర్‌ను చిత్తు చేసిన లక్ష్యసేన్ మెన్స్ సింగిల్స్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. కెనడా ఓపెన్, యుఎస్ ఓపెన్‌లో సెమీస్‌కు చేరిన లక్ష్యసేన్.. తాజాగా మూడో టోర్నీలోనూ సెమీఫైనల్లో ప్రవేశించి సత్తా చాటాడు. కొరియా ఓపెన్ చాంపియన్స్ సాత్విక్, చిరాగ్ జోడీ సహా సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం పాలయ్యారు.

హ్యాట్రిక్ సేన్! : వరల్డ్ నం.33 జపాన్ షట్లర్‌ను లక్ష్యసేన్ చిత్తు చేశాడు. 47 నిమిషాల్లోనే క్వార్టర్స్ మ్యాచ్‌లో గెలుపొందిన లక్ష్యసేన్ నేడు సెమీఫైనల్లో ఐదో సీడ్ ఇండోనేషియా షట్లర్ జొనాథన్ క్రిస్టీతో తలపడనున్నాడు. తొలి గేమ్ ఆరంభంలో జపాన్ షట్లర్ నుంచి లక్ష్యసేన్‌కు పోటీ ఎదురైంది. కానీ 11-7తో విరామ సమయానికి సేన్ ముందంజ వేశాడు. ద్వితీయార్థంలో లోకల్ ప్లేయర్ పెద్దగా ప్రతిఘటించలేదు. రెండో గేమ్‌లో కోకి పుంజుకున్నాడు. 11-6తో విరామ సమయానికి ఆధిక్యంలో నిలిచాడు. 16-10తో రెండో గేమ్‌ను సొంతం చేసుకున్నట్టే కనిపించాడు. కానీ చివర్లో అసమాన ప్రదర్శన చేసిన లక్ష్యసేన్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి అంతరాన్ని కుదించాడు. 17-17తో స్కోర్లు సమం చేశాడు. 19-18తో కోకి ముందంజ వేసినా.. చివర్లో వరుసగా మూడు పాయింట్లు కొల్లగొట్టి 21-19తో రెండో గేమ్‌ను, సెమీఫైనల్స్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు.



పురుషుల డబుల్స్‌లో మూడో సీడ్ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు పరాజయం పాలయ్యారు. చైనీస్ తైపీ జోడీ చేతిలో మూడు గేముల్లో ఓటమి చెందారు. 15-21, 25-23, 16-21తో మనోళ్లు వెనుకంజ వేశారు. మెన్స్ సింగిల్స్‌లో ఎనిమిదో సీడ్ హెచ్.ఎస్ ప్రణయ్ సైతం మూడు గేముల పోరాటంలో తలొంచాడు. టాప్ సీడ్ విక్టర్ అక్సెల్సన్ (డెన్మార్క్)తో క్వార్టర్స్ పోరులో 21-19, 18-21, 8-21తో ప్రణయ్ పోరాడి ఓడాడు.



ప్రొ పంజా లీగ్ షురూ

ఆరంభ మ్యాచ్‌లో కిరాక్ హైదరాబాద్‌కు నిరాశ

న్యూఢిల్లీ : ప్రొ పంజా లీగ్ (ఆర్మ్ రెజ్లింగ్) తొలి సీజన్ శుక్రవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా మొదలైంది. కేంద్ర మంత్రి, మాజీ క్రీడాశాఖ మంత్రి కిరణ్ రిజిజు పోటీలను అధికారికంగా ఆరంభించారు. ప్రొ పంజా లీగ్ నిర్వాహకులు ప్రీతీ జింఘానియా, పర్వీన్ దబాస్ సహా ఫ్రాంచైజీ యజమానులు ఆరంభ వేడుకల్లో పాల్గొన్నారు. తొలి రోజు పోటీల్లో తెలుగు జట్టు కిరాక్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. లూథియాన లయన్స్‌తో పోరులో అండర్ కార్డ్ మ్యాచుల్లో మూడింటా పరాజయాలు చవిచూసిన కిరాక్ హైదరాబాద్..మెయిన్ కార్డ్ మ్యాచుల్లో మెప్పించింది. హైదరాబాద్ ఆర్మ్ రెజ్లర్ అక్సర్ అలీ 3-1తో తేజాస్‌పై సులువుగా గెలుపొందాడు. కానీ స్టీవ్ థామస్, షోయబ్ అక్తర్‌లు తమ మ్యాచులను 1-2తో చేజార్చుకున్నారు. కిరాక్ హైదరాబాద్ తన తర్వాతి మ్యాచ్‌లో ఆదివారం బరోడా బాద్‌షాస్‌తో పోటీపడనుంది. ఆరు జట్లు పోటీపడుతున్న ప్రొ పంజా లీగ్ తొలి సీజన్ ఫైనల్స్ ఆగస్టు 13న జరుగనున్నాయి. లీగ్ దశలో డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచులు ముగిసిన అనంతరం పాయింట్ల పట్టికలో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

హర్మన్ ఎందుకలా చేశావ్?!

భారత కెప్టెన్‌తో చర్చించనున్న బిన్ని, లక్ష్మణ్



న్యూఢిల్లీ : భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ క్రమశిక్షణ గీత దాటడంతో ఐసీసీ రెండు మ్యాచుల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్, భారత్ వన్డే సిరీస్ 1-1తో డ్రా అయ్యింది. మూడో వన్డే టైగా ముగిసింది. ఇరు జట్ల గ్రూపు ఫోటో సమయంలో హర్మన్‌ప్రీత్ కౌర్ సహనం కోల్పోయింది. 'మీ కోసం మ్యాచ్‌ను టై చేసిన అంపైర్లను సైతం పిలవండి' అని వ్యాఖ్యానించింది. హర్మన్ వ్యాఖ్యలతో బంగ్లాదేశ్ కెప్టెన్ తన జట్టుతో డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లిపోయింది. ఫీల్డ్ అంపైర్ల నిర్ణయాలు ఎలాగున్నా.. హర్మన్‌ప్రీత్ కౌర్ అలా ప్రవర్తించకుండా ఉండాల్సిందని భారత మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. మీర్పూర్ ఘటనపై హర్మన్‌ప్రీత్ కౌర్‌తో బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్ని, ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ మాట్లాడతారని బోర్డు కార్యదర్శి జై షా తెలిపారు. హర్మన్ అలా ఎందుకు సహనం కోల్పోయారో ఇద్దరు జెంటిల్‌మెన్ క్రికెటర్లు అడిగి తెలుసుకుంటారు. రిఫరీ నిర్ణయాన్ని బోర్డు సవాల్ చేయటం లేదు.అందుకు సమయం సైతం మించిపోయిందని షా అన్నారు. రెండు మ్యాచుల సస్పెన్షన్‌తో హర్మన్‌ప్రీత్ కౌర్ ఆసియా క్రీడల్లో ఆడేది అనుమానంగా మారింది.

నవచిత్రం



దుల్కర్ సల్మాన్

లక్కీ భాస్కర్

దుల్కర్ సల్మాన్, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రానికి 'లక్కీ భాస్కర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. 'నమ్మశక్యం కాని విధంగా ఉన్నత శిఖరాలకు చేరిన ఒక సాధారణ మనిషి కథ'గా ఈ చిత్రం తెరకెక్కుతోందని, సినిమా ప్రేమికులకు థియేటర్‌లలో గొప్ప అనుభూతిని కలిగించే చిత్రమవుతుందని టైటిల్ ప్రకటన సందర్భంగా చిత్ర నిర్మాతలు తెలిపారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: వెంకీ అట్లూరి, సంగీతం: జి.వి. ప్రకాష్ కుమార్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్ డైరెక్టర్: వినీష్ బంగ్లాన్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య.

మెప్పించే ఎంటర్‌టైనర్

డైరెక్టర్ కె. విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న యూత్ ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'. పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ నాయికగా నటిస్తోంది. రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు.



శివాని రాజశేఖర్, శ్రీకమల్

'ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇదొక హిలేరియస్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ అని టీజర్ భరోసా ఇచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఆకు పాకు' అనే పాటని మేకర్స్ విడుదల చేశారు. మణిశర్మ ఈ పాటని క్యాచీ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం మరో ఆకర్షణగా నిలిచింది. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా పాడిన ఈ పాటలో లీడ్ పెయిర్ కంగారు పడుతూ పరుగులు తీయడం థ్రిల్లింగ్‌గా ఉంది' అని చిత్ర బృందం తెలిపింది. మురళీ శర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్, బిత్తిరి సత్తి తదితరులు నటిస్తున్నారు.

విజువల్ ట్రీట్‌గా

ఖుషి.. టైటిల్ సాంగ్



సమంత, విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న పాన్ ఇండియన్ చిత్రం 'ఖుషి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి థర్డ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు.

"ఖుషి..' అంటూ సాగే ఈ టైటిల్ సాంగ్ ఇప్పుడు శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పాటకు శివ నిర్వాణ సాహిత్యం అందించారు. సంగీత దర్శకుడు హిషామ్ అబ్దుల్ వాహబ్ స్వయంగా ఆలపించారు. అంతేకాకుండా ఆయన అందించిన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. ఇక ఇందులో విజువల్స్ మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ మెలోడీ సాంగ్ యూట్యూబ్‌లో ట్రెండింగ్ అవుతుందనడంతో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ 'నా రోజా నువ్వే' వంద మిలియన్ల వ్యూస్‌ను క్రాస్ చేసింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో ట్రెండ్ అవుతూనే ఉంది. రెండో పాట 'ఆరాధ్య' సైతం శ్రోతలను కట్టి పడేసింది. ఇప్పుడు ఈ మూడో పాట 'ఖుషి' కూడా చార్ట్‌బస్టర్ అయ్యేలా కనిపిస్తోంది అని చిత్ర యూనిట్ పేర్కొంది.

ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 1న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నారు.

పదవుల కోసం కాదు పటిష్టమైన పరిశ్రమ కోసం..



దిల్‌రాజు

'ఫిల్మ్ ఛాంబర్‌కి సంబంధించిన అన్నీ సెక్టార్‌లను అభివృద్ధి చేసి, ఇండస్ట్రీ మొత్తాన్ని ఫిల్మ్ ఛాంబర్ అనే గొడుగు కిందకి తీసుకు వచ్చి, ఇండస్ట్రీని పటిష్ట పరుచుకోవాలని, ఒక మంచి గౌరవ ప్రదమైన ఛాంబర్‌గా మన ఫిల్మ్ ఛాంబర్‌ని నిలబెట్టాలనేది మా ప్రయత్నం' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు. ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, 'ఇన్సూరెన్స్ కార్డ్ తీసుకురావడంతో కొంచెం ఆలస్యం అయింది. అయినా చివరికి నాలుగు లక్షల ఇన్సూరెన్స్‌ని తీసుకు వచ్చాం. అలాగే ఇంతకు ముందు ఉన్న దాని కన్నా పెన్షన్‌ని పెంచాం. అలాగే మిగతా హామీలు కూడా నెరవేర్చడానికి ఉన్న ఫండ్‌ని డిస్టర్బ్ చేయకుండా, కొత్త ఫండ్‌ని ఎలా రైజ్ చేయాలి, ఇన్ని ఏళ్లుగా ఉన్న సిస్టమ్‌ని కాకుండా ఒక కొత్త సిస్టమ్‌తో మెరుగైన విధానాన్ని ఎలా తీసుకురావాలి అనే చర్చలు జరుగుతున్నాయి. పదవి కోసం అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయాల్సిన అవసరం మాకు లేదు. యుఎఫ్‌ఓ, క్యూబ్ సిస్టమ్‌ల సమస్య ఎప్పటి నుంచో ఉన్న సమస్య. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నాం. ఇప్పుడు ఉన్న మా ప్యానెల్‌లో రెగ్యులర్‌గా పెద్ద సినిమాలు చేసే రన్నింగ్ ప్రొడ్యూసర్స్ 70%, రెగ్యులర్‌గా చిన్న సినిమాలు నిర్మిస్తున్న ప్రొడ్యూసర్స్ 30% ఉన్నారు. అలాగే అనుభవజ్ఞులైన ప్రొడ్యూసర్స్ అందుబాటులో ఉంటారనే మా ప్యానెల్‌లో మోహన్ వడ్లపట్ల, బెక్కం వేణుగోపాల్, వై రాజీవ్ రెడ్డి, సతీష్ వేగేశ్న, నక్కా రాహుల్ యాదవ్, మోహన్ గౌడ్, పి.ఎల్.కె రెడ్డి, జె.సాంబశివరావ్ మరియు పద్మినీ నాగుల పల్లి వంటి వాళ్లని తీసుకున్నాం. మేము నెరవేర్చలేని హామీలు ఇవ్వము. ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చి తీరుతాం. అలాగే కౌన్సిల్ బైలా మారిన మరుక్షణం, కౌన్సిల్‌లో గిల్డ్‌ని మెర్జ్ చేస్తాం. నమ్మకంతో మమ్మల్ని గెలిపించండి' అని తెలిపారు.

వైవిధ్యభరిత ప్రేమకథ

'ఓ అమ్మాయి అబ్బాయి మనస్ఫూర్తిగా ప్రేమించుకుంటారు. వారి మధ్య అంతరాలు వారి ప్రేమకు అడ్డంకిగా ఎలా మారింది? దాన్ని వారెలా దాటి ముందుకెళ్లారు.. వారి ప్రేమ సక్సెస్ అయ్యిందా? లేదా అనే విషయం తెలుసుకోవాలంటే 'మాధవే మధుసూదనా' సినిమా చూడాలంటున్నారు దర్శక, నిర్మాత బొమ్మ దేవర రామచంద్ర రావు. బొమ్మ దేవర శ్రీదేవి సమర్పణలో సాయి రత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మ దేవర, రిషిక లోక్రే జంటగా బొమ్మ దేవర రామచంద్ర రావు దర్శక, నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతున్న చిత్రం 'మాధవే మధుసూదనా'. ఈ చిత్ర టీజర్‌ను గురవారం విష్ణు మంచు విడుదల చేశారు. ఈ సందర్భంగా విష్ణు మంచు మాట్లాడుతూ, 'సినీ ఇండస్ట్రీలో ఓ యాక్టర్‌కి, మేకప్ మేన్‌కి ఉన్న బంధం భార్యాభర్తల్లాంటిది. ఓ రైటర్‌గా, డైరెక్టర్‌గా, నిర్మాతగా సినిమా చేయటం అంత సామాన్యమైన విషయం కాదు. చంద్ర మంచి మనసుకి అంతా మంచే జరుగుతుంది' అని అన్నారు.



తేజ్ బొమ్మదేవర, మంచు విష్ణు, రిషిక లోక్రే

భిన్న జోనర్ సినిమా

వి.కె.మూవీస్ పతాకంపై యుజిటిస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో అశ్విన్ కామరాజ్ కొప్పల దర్శకత్వంలో ఉమాశంకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'వృషభ'. నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి కథ అందించిన ఈ చిత్రంలో జీవన్, అలేఖ్య హీరో, హీరోయిన్‌లు. ఇటీవల ఫిలిం ఛాంబర్‌లో ఈ చిత్ర ట్రైలర్, పోస్టర్‌లాంచ్ కార్యక్రమం జరిగింది. సి.కల్యాణ్ ట్రైలర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ, 'ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఈ సినిమాలో శివుడి పాత్ర చాలా ఉన్నట్టుగా ట్రైలర్ చూస్తే అనిపిస్తోంది. మంచి ఎమోషన్ ఉంది. చక్కటి లోకేషన్స్‌లో తీశారు. నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి భవిష్యత్తులో నిర్మాతగా, కథకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, 'మంచి కంటెంట్‌తో, డిఫరెంట్ జోనర్‌ను టచ్ చేశాం. డివోషనల్‌గా వెళుతూనే పశువులకు, మనుషులకు మధ్య ఎంత బాండింగ్ ఉంటుంది అనేది చూపించే ప్రయత్నం చేశాం. ఈ సినిమా 1966-1990 మధ్య జరిగే కథ. ట్రైలర్ బాగుందని అందరూ మెచ్చుకుంటున్నారు. సినిమాలో ఇంకా అద్భుతాలు ఉన్నాయి' అని తెలిపారు. 'దాదాపు 70 శాతం చిత్రీకరణ అయిపోయింది. ఇంకా ఫైనల్ షెడ్యూల్ బ్యాలెన్స్ ఉంది. ఆగస్టులో అది కూడా పూర్తి చేస్తాం. మా హీరో జీవన్‌రెడ్డి ఈ సినిమా కోసం చాలా సాహసాలు చేశారు. మురళీమోహన్ ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. అలేఖ్య కూడా చాలా బాగా చేసింది. సినిమా బాగా వస్తోంది' అని నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి అన్నారు.

ప్రతి ఒక్కరూ కనెక్ట్ అవుతారు..

'సినిమా బండి' ఫేమ్ వికాస్ వశిష్ట హీరోగా మోక్ష, కుషిత కళ్లపు హీరోయిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వంలో ఎమ్.సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'నీతోనే నేను'. ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మాత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, 'నేను ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేశాను. రామ్ అనే పాత్ర కూడా గవర్నమెంట్ టీచర్. అందులోని లోపాలను సరిదిద్దేక్రమంలో జరిగే కథే నీతోనే నేను. ఈ పాత్రకు హీరో వంద శాతం న్యాయం చేశారు. సీత పాత్రలో మోక్ష చక్కగా నటించారు. ఆయేష క్యారెక్టర్‌కు కుషిత న్యాయం చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కార్తీక్ సంగీతం అద్భుతంగా ఉంటుంది. మా సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'ఇంత మంచి సినిమాను ఇచ్చిన నిర్మాత సుధాకర్ రెడ్డికి థ్యాంక్స్. నెల రోజుల్లో చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ప్రతీ ఒక్కరికీ ఈ చిత్రం కనెక్ట్ అవుతుంది' అని హీరో వికాస్ వశిష్ట చెప్పారు.



మోక్ష, వికాస్ వశిష్ట, కుషిత

డైరెక్టర్ అంజి రామ్ మాట్లాడుతూ, 'నిర్మాత సుధాకర్ రెడ్డి వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. సాంగ్స్, కొరియోగ్రఫీ ఇలా అన్నీ బాగుంటాయి' అని తెలిపారు. "లక్కీ లక్ష్మణ్' సినిమా తరువాత ఇలాంటి మంచి కథ రావడం ఆనందంగా ఉంది' అని హీరోయిన్ మోక్ష అన్నారు. మరో హీరోయిన్ కుషిత మాట్లాడుతూ, "ఇదొక మంచి లవ్ స్టోరీ. అన్నీ ఎమోషన్స్ ఉంటాయి' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ

ఊర్లు మునిగినా ప్రభుత్వం పట్టించుకోదా? : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఊర్లు మునిగినా,ఇండ్లు కూలినా.. ఈ ప్రభుత్వానికి ప్రజల బాధ పట్టటం లేదని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనం వరదల్లో కొట్టుకుపోతున్నా..సీఎం బైటకి రావటం లేదని విమర్శించారు. వానలు వెలిశాక చుట్టం చూపుగా గాలిమోటార్లో తిరగటం ఆయనకు ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు. నష్టపరిహారమంటూ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం తప్పితే..వాస్తవంగా బాధితులను ఆదుకున్నది లేదని తెలిపారు. ఓట్ల కోసం డల్లాస్,ఇస్తాంబుల్, లండన్ అంటూ కల్లబొల్లి మాటలు చెప్పటం పరిపాటిగా మారిందని విమర్శించారు. వరదల్లో వరంగల్ మునక్కుండా మూడేండ్ల కింద మాస్టర్ ప్లాన్ అని చెప్పినా ఎందుకు ఫైల్ కదల్లేదని ప్రశ్నించారు. వెయ్యి కోట్లతో భద్రాచలం కరకట్ట అని చెప్పి, ఆ హామీని సైతం గోదాట్లోనే కలిపాడని విమర్శించారు. ఏడాదిగా గేట్లు మొరాయించినా కడెం ప్రాజెక్టును పట్టించుకోలేదని తెలిపారు. చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలనీ, కూలిన ఇండ్ల స్థానంలో పక్కా ఇండ్లు కట్టించాలని షర్మిల డిమాండ్ చేశారు.

వరద బాధితులను ఆదుకోవాలి

- బాధిత రైతులకు పరిహారమివ్వాలి :టీడీపీ

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ప్రజా జీవనం అస్తవ్యస్తమై నిరాశ్రయులైన వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజా జీవనం స్తంభించిందనీ, అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇండ్లు కూలిపోయి తీవ్ర ఆస్తి నష్టం జరి గిందన్నారు. రోడ్లు కోసుకుపోయి రవాణాకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అన్నారు. భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణ శాఖ ముందుగా హెచ్చరించినా లోతట్టు ప్రాంతాల ప్రజ లను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి మోరంచ వాగు పోటెత్తడంతో మోరంచ గ్రామం నీట మునిగి, గ్రామంలో ఉన్న ఇండ్లలోని వెయ్యి మంది భవనాలపై ఎక్కి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఆదుకునే వారి కోసం బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారన్నారు. గత సంవత్సరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరదలకు అత లాకుతలమైనా ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. ప్రాజెక్టులు, రోడ్ల గురించి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

శాంతియుత నిరసనలపై పెరూ పోలీసుల అణచివేత చర్యలు

లిమా : పెరూ కాంగ్రెస్ కొత్త డైరెక్టర్ల బోర్డు ఎన్నికకు వ్యతిరేకంగా శాంతియుతంగా జరుగుతున్న నిరసనలపై పెరూ పోలీసులు గురువారం దారుణంగా అణచివేత చర్యలు చేపట్టారు. బోర్డుకు ఎన్నికైన సభ్యుల్లో ఒకరు అవినీతి ఆరోపణలపై దర్యాప్తును ఎదుర్కొంటున్నారు. ఆయనపై 50కి పైగా పన్ను ఎగవేత ఆరోపణలు వున్నాయి. ఈ విషయమై లిమాలోని పార్లమెంట్ భవనం వెలుపల ఆందోళనకారులు కూర్చుని శాంతియుతంగా నిరసన తెలియచేస్తుండగా, పోలీసులు వచ్చి వారిపై దాడి చేశారు. అధ్యక్షురాలు దినా బొలూర్టె ఆదేశాల మేరకు భద్రతా బలగాలు 50మందికి పైగా కాల్చి చంపిన నేపథ్యంలో దానిపై న్యాయం చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన సామాజిక సంస్థల ప్రతినిధి బృందాలు కూడా ఈ నిరసనల్లో పాల్గొన్నాయి. గతేడాది డిసెంబరులో అసెంబ్లీ జరిపిన కుట్రలో అప్పటి అధ్యక్షుడు పెడ్రో కేస్టిలో పదవి నుండి తొలగించబడి జైలు పాలవడంతో బొలూర్టె అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికీ పెరూ అధికారుల చెరలోనే కేస్టిలో వున్నారు. పెరూ అసెంబ్లీ నామినేట్ చేసిన తర్వాత 2023-24 సంవత్సరానికి కాంగ్రెస్ అధ్యక్షుడిగా అలయన్స్ ఫర్ ప్రోగ్రెస్ చట్టసభ్యుడు అలెజండ్రో సోటో ఎన్నికయ్యారు. అయితే అవినీతి ఆరోపణలపై సోటో దర్యాప్తును ఎదుర్కొంటున్నాడు.

క్రీడా స్ఫూర్తితో అంతర్జాతీయ సవాళ్ళను ఎదుర్కొనాలి

- చెంగ్డూలో విదేశీ నేతలతో జిన్‌పింగ్ బిజీ బిజీ....

బీజింగ్ : క్రీడా కార్యక్రమాల్లో చూపే స్ఫూర్తినే అంతర్జాతీయ సవాళ్ళను సంఘీభావంతో తట్టుకుని నిలబడడంలో కూడా ప్రదర్శించాలని జిన్‌పింగ్ కోరారు. అందరినీ కలుపుకుని పోయే స్ఫూర్తితో ముందుకు సాగుతూ దేశాలు సామరస్యాన్ని పెంపొందించుకునేందుకు, పరస్పర మార్పిడులను పెంచుకునేందుకు కృషి చేయాలని కోరారు.

31వ ఫిసు వరల్డ్ యూనివర్శిటీ గేమ్స్ ప్రారంభం సందర్భంగా వాయవ్య చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూలో ఒకపక్క యువ క్రీడాకారులు పోటీ పడుతుండగా, మరో పక్క చైనా విదేశీ నేతలతో తన దౌత్య చర్యలు ఆరంభించింది. పేద, వర్ధమాన దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా ఎలా పెంపొందించుకోవాలి, సంఘీభావాన్ని ఎలా బలోపేతం చేసుకోవాలనే అంశాలపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ విదేశీ నేతలతో చర్చించారు. వచ్చిన విదేశీ నేతలను సాదరంగా స్వాగతించిన అనంతరం వారితో చర్చలు జరిపారు.

శుక్రవారం చెంగ్డూ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిన్‌పింగ్ హాజరయ్యారు. ఆయనతో పాటూ గుయానా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ, జార్జియా ప్రధాని ఇర్కలీ, ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడొడొ, బురుండి, మారిటానియా అధ్యక్షులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు సమావేశంలో జిన్‌పింగ్ మాట్లాడారు. వరల్డ్ యూనివర్శిటీ గేమ్స్ అనేవి ఎప్పుడూ యువతకు, సంఘీభావానికి, స్నేహ బంధానికి ప్రతీక వంటివని వ్యాఖ్యానించారు. గురు, శుక్రవారాల్లో పలువురు విదేశీ నేతతో జిన్‌పింగ్ విడివిడిగా సమావేశాలు జరిపారు. ఆచరణాత్మక సహకారాన్ని గురించి చర్చించారు. భవిష్యత్ తరాలకు మెరుగైన భవితవ్యం గల సమాజ నిర్మాణానికి పాటు పడాలని కోరారు.

ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడొడొతో జరిపిన సమావేశంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ, వ్యూహాత్మక సహకారాన్ని పెంచుకునేందుకు ఈ పర్యటన ఒక మంచి అవకాశమని అన్నారు.

సాంప్రదాయ స్నేహ బంధానికి చైనా అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అలాగే ప్రపంచ పేద, వర్ధమాన దేశాలతో ఆచరణాత్మక సహకారం, సంఘీభావాన్ని కోరుకుంటోందని, విదేశీ నేతలతో జిన్‌పింగ్ సమావేశాల ద్వారా ఈ విషయం స్పష్టమవుతోందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుంది

- నైజర్ అధ్యక్షుడి వ్యాఖ్య

నియామె : దేశంలో ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుందని నైజర్ అధ్యక్షుడు ప్రకటించారు. ఎంతగానో కష్టపడి సాధించుకున్నవన్నీ కచ్చితంగా రక్షించబడతాయని గురువారం ఉదయమే ట్వీట్ చేశారు. నైజీరియన్లందరూ ప్రజాస్వామ్యాన్ని ప్రేమిస్తారని వ్యాఖ్యానించారు. విదేశాంగ మంత్రి హసౌమి మసూదు కూడా ఇదే తరహాలో ప్రకటన చేశారు. ప్రజాస్వామిక కాముకులైన నైజీరియన్లు ఒక తాటిపై నిలబడి ఈ కుట్రను ఖండించాలని కోరారు. అధ్యక్షుడిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ లక్ష్యాల సాధనకు చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు.

బుధవారం కుట్రకు పాల్పడిన సైనికులు అధ్యక్షుడిని బంధించారు. ఆయన దగ్గర నుండి తాము అధికారాన్ని చేజిక్కించుకున్నామని ప్రకటించారు. ఇదిలా వుండగా, అధ్యక్ష భవనంలో నెలకొన్న పరిస్థితులపై రాజధాని నియామె ప్రజలకు ఏమీ పట్టినట్లు లేదు. వారు తమ రోజువారీ కార్యకలాపాల్లో తలమునకలై వున్నారు. అయితే దేశం ఎవరి అధీనంలో వుంది, ఎవరి వైపు మెజారిటీ మద్దతు వుందన్న అంశాల్లో స్పష్టత లేదు. రక్తపాతానికి దారి తీసే ఘర్షణలను నివారించేందుకు గానూ కుట్రకు తాను మద్దతునిస్తున్నానని సైనిక కమాండ్ విభాగం ట్వీట్ చేసింది. అయితే ఆ ప్రకటన వాస్తవమా కాదా అని నిర్ధారించడం సాధ్యం కాలేదు. ఇదిలా వుండగా, నైజర్ అధ్యక్షుడు మహ్మద్ బజూమ్‌కు పలు రాజకీయ పార్టీల మద్దతు వున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ కుట్ర ప్రయత్నం ఆత్మహత్యా సదృశ్యమైనదని, పిచ్చితనంతో కూడినదని పలు పార్టీలు ఖండించాయి. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన చేశాయి.

ప్రొఫెసర్ హౌజింగ్‌కు విద్యావేత్తల సంఘీభావం

32 మంది స్వదేశీ, విదేశీ విద్యావేత్తల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ: మణిపూర్ ఘటనపై మాట్లాడి క్రిమినల్ కేసును ఎదుర్కొంటున్న ప్రొఫెసర్ ఖమ్ ఖాన్ సువాన్ హౌజింగ్‌కు విద్యావేత్తల నుంచి మద్దతు లభించింది. ఆయనకు సంఘీభావంగా భారత్‌తో పాటు విదేశాలలోని విశ్వవిద్యాలయాలకు చెందిన 32 మంది విద్యావేత్తల బృందం ఒక ప్రకటన విడుదల చేసింది. హౌజింగ్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

హౌజింగ్‌కు వ్యతిరేకంగా మెయిటీ ట్రైబ్స్ యూనియన్ (ఎంటీయూ) సభ్యుడు మణిహార్ మొయిరంగ్థెమ్ సింగ్ అతనిపై చేసిన ఫిర్యాదు చేశారు. దీనిపై చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అషేమ్ తరుణకుమారి దేవి విచారణ జరిపారు. అనంతరం ఈనెల 6న ఇంఫాల్ ఈస్ట్ జిల్లా కోర్టు హౌజింగ్‌కు సమన్లు జారీ చేసింది. మణిపూర్‌లో కొనసాగుతున్న జాతి సంఘర్షణ గురించి హౌజింగ్ ఒక ఇంటర్వ్యూలో మణిపూర్ అంశంపై వ్యాఖ్యలు చేశారు.

అయితే, హౌజింగ్‌పై చర్యను విద్యావేత్తలు తప్పుబడుతూ ఒక సంయుక్త ప్రకటనను వారు విడుదల చేశారు. అందులో వారు తమ ఆందోళనను వెలిబుచ్చారు. "ప్రొఫెసర్ హౌజింగ్‌కు రెండు దశాబ్దాలకు పైగా ఈశాన్య భారతదేశంలోని సమాఖ్య వాదం, జాతి సంఘర్షణలు, జాతీయవాదం, పౌర జీవితం, అంతర్-జాతి సంబంధాలు, భారతదేశంలోని రాజకీయ ప్రక్రియలపై నిష్కళంకమైన పరిశోధనలు చేశారు. అతను దేశంలో, విదేశాలలో అత్యంత ప్రసిద్ధ పత్రికలలో ప్రచురించిన విస్తృతంగా ఉదహరించబడిన రచయిత. అంతేకాకుండా, అతను ఈ ప్రాంతంలోని అనేక తరాల యువతకు మార్గ దర్శకత్వం వహించాడు. భారతదేశం అంతటా యువ పరిశోధకులను ప్రేరేపించాడు. పరిశోధన పట్ల అతని నిబద్ధత ప్రశంసనీయం. అతను విద్యా సంఘంలో చాలా గౌరవనీయమైన సభ్యుడు. అతని అభిప్రాయాలు విద్యాసంస్థలకు వెలుపల ఉన్న వ్యక్తులచే నేరపూరితంగా పరిగణించబడటం చాలా దురదృష్టకరం. ప్రజా క్షేత్రంలో తమ అభిప్రాయాలను పంచుకునే విద్యావేత్తలపై క్రిమినల్ ఫిర్యాదుల దాఖలు ప్రమాదకరమైన దృష్టాంతాన్ని ఏర్పరుస్తాయి. ఇది ప్రసంగం, ఆలోచన, ప్రజాస్వామ్య అభిప్రాయాల మార్పిడికి అనవసరమైన సెన్సార్‌షిప్‌కు మార్గం కల్పిస్తుంది. ఈశాన్య భారతదేశంలోని సమస్యల గురించి పని చేసే, రాసే నిపుణులుగా, ఇటువంటి చర్యలు విద్యాసంబంధ పరిశోధనలకు సురక్షితమైన స్థలాలను నాశనం చేయడంతో సమానమని మేము భావిస్తున్నాము. ఇది మన తోటివారిలోనే కాదు.. తర్వాతి తరం వారిలో కూడా మేధోపరమైన ఎదుగుదలకు, ఆలోచనల మార్పిడికి ఆటంకం కలిగిస్తుంది" అని ఆ ప్రకటనలో 32 మంది విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

డల్లాస్‌కాదు.. హైదరాబాద్ కల్లాస్

జనం చస్తున్నా కేసీఆర్‌కు పట్టదా? : డీకే

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

హైదరాబాద్‌ను డల్లాస్ చేస్తానన్న టీఆర్ఎస్ ప్రభుత్వం..చివరకు దాన్ని కల్లాస్‌గా మార్చిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. వరదలు ముంచెత్తుతున్నా, జనం చస్తున్నా సీఎం కేసీఆర్‌కు పట్టదా? అని ప్రశ్నించారు. భూపాలపల్లి, ములుగు, వరంగల్, జనగామ ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయనీ, ప్రజల కష్టాలు చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఎకరాల్లో పంట నీట మునిగిందనీ, 40 వేల కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయని వాపోయారు. జంపన్న వాగులో 8 మంది మతదేహాలు లభ్యమయ్యాయన్నారు. భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినా రాష్ట్ర సర్కారు పట్టించుకోలేదన్నారు. వర్షాలతో రాష్ట్రం అతలాకుతలమవుతుంటే బావ బామ్మర్దులిద్దరూ ఎన్నికల కసరత్తులో బిజీగా ఉన్నారని విమర్శించారు.

సీఎం కేసీఆర్ వెంటనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సీఎం కేసీఆర్ పర్యటించి బాధిత కుటుంబాలకు భరోసానివ్వాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, సర్వం కోల్పోయిన వారికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. నీట మునిగిన ప్రాంతాల పరిశీలనకు వెళ్లిన బూర నర్సయ్య గౌడ్‌ను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడాన్ని తప్పుబట్టారు. హైదరాబాద్‌లో పెద్ద భవంతుల నిర్మాణం జరిగిందంటే అందులో కేసీఆర్ కుటుంబానికి భాగస్వామ్యం ఉన్నట్లేనని ఆరోపించారు.

బీమా కొరేగావ్ కేసు

- వెర్నాన్ గోన్సాల్వేస్, అరుణ్ ఫెరీరాలకు బెయిల్

న్యూఢిల్లీ : బీమా కొరేగావ్ కేసులో నిందితులు వెర్నాన్ గోన్సాల్వేస్, అరుణ్ ఫెరీరాలకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఈ నిందితులిద్దరూ ఐదేళ్ల నుంచి జైలులో ఉన్నారని, వీరిపై నమోదైన అభియోగాలు తీవ్రంగా ఉన్నా.. బెయిల్‌కు అర్హమైనవే అని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ సుధాన్షు ధులియాతో కూడిన ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. వెర్నాన్ గోన్సాల్వేస్, అరుణ్ ఫెరీరా 2018 ఆగస్టు నుంచి జైలులో ఉన్నారు. వీరిపై చట్ట వ్యతిరేక కార్యక్రమాలు (నిరోధక) చట్టం (ఉపా) 1967 కింద అభియోగాలు నమోదయ్యాయి. నిందితులు ఐదేళ్ల నుంచి జైలులో ఉన్న పరిగణనలోకి తీసుకుని బెయిల్ విజ్ఞప్తిని అంగీకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అభియోగాలు తీవ్రంగా ఉన్నా. ఆ కారణంతో బెయిల్‌ను నిరాకరించకూడదని స్పష్టం చేసింది. ఎన్ఐఎ చేసిన అభియోగాలను ప్రస్తావిస్తూ.. కేసు తీర్పు వచ్చే వరకూ నిందితులకు నిరంతర నిర్బంధాన్ని సమర్థించలేమని తెలిపింది. అలాగే బెయిల్ మంజూరు చేస్తూ కొన్ని షరతులను విధించింది. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా నిందితులు మహారాష్ట్ర విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అలాగే పాస్‌పోర్టులను అప్పగించాలని, చిరునామాలను ఎన్ఐఎ విచారణ అధికారికి తెలియచేయాలని పేర్కొంది. నిందితులిద్దరికీ మొబైల్ ఫోన్లు ఇవ్వబడుతుందని, ఈ ఫోన్లు ఎల్లప్పుడూ ఆన్ చేసి ఉంచాలని, లోకేషన్ స్టేటస్‌ను 24 గంటలూ యాక్టివ్‌గా ఉంచాలని ఆదేశించింది.2017 డిసెంబరు 31న పూణేలో జరిగిన ఎల్గార్ పరిషత్ సమావేశం, మరుసటి రోజున బీమా-కొరేగావ్ యుద్ధ స్మారకం వద్ద అల్లర్ల నేపథ్యంలో

ఈ కేసు నమోదయింది. వెర్నాన్ గోన్సాల్వేస్, అరుణ్ ఫెరీరాల తోపాటు సుధా భరద్వాజ్, పి.వరవరరావు, గౌతమ్ నవ్లఖాలపై అభియోగాలు మోపి పుణే పోలీసులు అరెస్టు చేశారు.

వచ్చే వారంలో పార్లమెంట్‌కు ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు

- విప్‌లు జారీ చేసిన పార్టీలు, అనారోగ్యంతో ఉన్న ఎంపిలకు అంబులెన్స్‌లు

న్యూఢిల్లీ : అత్యంత వివాదాస్పదమైన ఢిల్లీ సర్వీసెస్ బిల్లును వచ్చే వారంలో పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు పోరాటానికి సిద్ధమయ్యాయి. తమ ఎంపిలకు విప్‌లు జారీ చేశాయి. తమ సభ్యుల 100 శాతం హాజరు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాయి. అనారోగ్యంతో ఉన్న ఎంపిల కోసం అంబులెన్సులు కూడా ఏర్పాటు చేస్తున్నాయి. అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ వీల్‌చైర్‌లో సభకు వచ్చే అవకాశం ఉందని, అస్వస్థతకు గురైనా జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ కూడా సభకు వచ్చే అవకాశముందని సమాచారం. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న మరో ఎంపి బశిష్ట నారాయణ సింగ్ (75 ఏళ్లు, జెడి(యు)) కూడా అంబులెన్స్‌లో పార్లమెంట్‌కు వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా మద్దతును కూడగట్టేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు మద్దతిస్తామని వైసిపి ఇప్పటికే ప్రకటించగా, దీనిని వ్యతిరేకిస్తామని బిఆర్ఎస్ తెలిపింది.

మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతే లక్ష్యం

- ఎఫ్‌టీసీసీఐ, వీఎస్‌టీ సంయుక్త కార్యక్రమంలో
- అధ్యక్షులు మీలా జయదేవ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్థానికంగా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారతే తమ లక్ష్యమని ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షులు మీలా జయదేవ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎఫ్‌టీసీసీఐ, వీఎస్‌టీ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన సాధికారత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల సీజన్‌లోనూ దఢ సంకల్పంతో 180 మంది మహిళలు హాజరయ్యారని తెలిపారు. ఇది సంకల్పం, సాధికారతకు సంబంధించిన స్ఫూర్తిదాయక కథగా మారిన విశేషమైన ఘటనగా అభివర్ణించారు. సీఎస్ఆర్‌లో భాగంగా వీఎస్‌టీ వ్యవస్థాపక ప్రయాణంలో మహిళలకు మద్దతు, సాధికారత కోసం ఎఫ్‌టీసీసీఐతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. వీఎస్‌టీ పరిశ్రమల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం, అడ్డంకులను ఛేదించి, విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలు, విజ్ఞానంతో మహిళలను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మహిళలకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం, వనరులతో వారి వ్యవస్థాపక ప్రయాణంలో రాణించడానికి, వారి కమ్యూనిటీల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా రూపొందించామని తెలిపారు.

కువైట్‌లో ఐదుగురికి ఉరి

కువైట్ సిటీ : కువైట్ ప్రభుత్వం గురువారం ఐదుగురిని ఉరి తీసింది. కువైట్‌లో మసీదుపై జరిగిన ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ఆత్మాహుతి దాడితో ప్రమేయమున్న నేరస్తుడు కూడా ఈ ఐదుగురిలో వున్నాడని పబ్లిక్ ప్రాసిక్యూషన్ తెలిపింది. ఈ దాడిలో 26మంది చనిపోయారు. పొరుగున వున్న సౌదీ అరేబియాతో పోలిస్తే కువైట్‌లో పలువురిని ఒకేసారి ఉరి తీయడం చాలా అరుదు. ఐదేళ్ళపాటు విధించిన మారిటోరియాన్ని ఎత్తివేసిన తర్వాత గతేడాది నవంబరులో ఏడుగురిని ఉరి తీశారు ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఈ మరణ శిక్షలు అమలయ్యాయి. కువైట్ సెంట్రల్ జైల్లో ఐదుగురి మరణ శిక్ష అమలును పర్యవేక్షించినట్లు పబ్లిక్ ప్రాసిక్యూషన్ ఒక ప్రకటనలో తెలిపింది. వీరిలో చాలామది హత్యలకు పాల్పడినవారే. 2015లో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా నగరంలోని షియా మసీదుపై బాంబు దాడి జరిగింది. ఆ దాడి కేసులో ప్రధాన దోషి అబ్దుల్ రహమాన్ సాబా సాద్ ఈ ఐదుగురిలో వున్నాడు. కువైట్ చరిత్రలోనే అత్యంత దారుణమైన దాడి ఇది. ఆత్మాహుతి దాడికి పాల్పడిన బాంబర్‌ను మసీదు వరకు తీసుకెళ్ళిన, సౌదీ సరిహద్దు సమీపం నుండి పేలుడు పదార్థాల బెల్ట్‌ను తీసుకువచ్చిన వ్యక్తి అబ్దుల్ రహమాన్. కువైట్‌లో మరణ శిక్షల అమల్లో కలతపెట్టే పెరుగుదలకు ఇది మరో ఉదాహరణ అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వ్యాఖ్యానించింది. ఈ ప్రాంతంలో ఉరి శిక్షలు చాలా సర్వ సాధారణం. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాల్లో ఎక్కువ. ఈ ఏడాదిలోనే సౌదీలో ఇప్పటివరకు 74మందిని ఉరి తీశారు. ఇంకా 64మంది ఆ జాబితాలో వున్నారు.

ఉక్రెయిన్ గెలుస్తుందనుకోవటం 'పిచ్చితననానికి నిర్వచనం' : యూఎస్‌ఏ టుడే



ప్రపంచ గమనం

న్యూయార్క్ : ఉక్రెయిన్ గెలుపులేని సమరంలో చిక్కుకుంది. ఉక్రెయిన్‌కు నిరంతరాయంగా ఆయుధ సరఫరా చేస్తూ అది రష్యాను ఓడిస్తుందని ఎదురు చూడటం అమెరికా, నాటో దేశాల 'వ్యూహాత్మక వెర్రితనం' అని యూఎస్ఏ టుడే పలువురు విదేశాంగ విధాన నిష్ణాతుల అభిప్రాయాలను ఉటంకిస్తూ పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధరంగంలో విజయపరంపరను కొనసాగిస్తున్నదనీ, రష్యాపైన 'గెలిచేదాకా' ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున సైనిక సహాయం, ఆర్థిక మద్దతు ఉంటుందని బైడెన్ ప్రగల్భాల గురించి పశ్చిమ దేశాల మీడియా చేసే ప్రచారానికి ఇటువంటి రిపోర్ట్ భిన్నమైంది.

ఉక్రెయిన్ అధ్యక్షుడు, వ్లదీమీర్ జెలెన్‌స్కీ పశ్చిమ దేశాల శ్రేయోభిలాషుల విశ్వాసం కోల్పో తున్నాడని వాషింగ్టన్‌లోని అట్లాంటిక్ కౌన్సిల్ థింక్ ట్యాంక్‌లో సీనియర్ ఫెల్లోగా పనిచేస్తున్న జార్జిటౌన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సీన్ మెక్ ఫేట్ యూఎస్ఏ టుడే వార్తాపత్రికకు చెప్పాడు. జెలెన్ స్కీ బడాయిలతో నాటో నిరాశకు గురవుతున్నదనీ, దాతలు నిస్పృహకు లోనవుతున్నారని ప్రొఫెసర్ సీన్ మెక్ ఫేట్ అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో గెలవగలదనే నమ్మకంతో వేలకువేల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలను సరఫరా చేయటమంటే అది 'వ్యూహా త్మక వెర్రితనానికి నిర్వచనం' అవుతుందని ఆయన చెప్పాడు.

ఉక్రెయిన్ యుద్ధంలో అనిశ్చితి అనివార్యమని, ఎందుకంటే పశ్చిమ దేశాల రాజకీయ, మీడియా కథనాలకు భిన్నంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనే ఆలోచనే రష్యా అధ్యక్షుడు వ్లదీమీర్ పుతిన్‌కు లేదని వాయుసేన వెటరన్, విదేశాంగ విధానంపైన గతంలో అమెరికా విదేశాంగ శాఖకు సలహాదారుగా వున్న స్టీవెన్ మైయర్స్ యూఎస్ఏ టుడేకు చెప్పారు. ఉక్రెయిన్‌ను ఆక్రమించి పశ్చిమ దిశగా తన దురాక్రమణను సాగించాలనే ప్రణాళికతో పుతిన్ ఉన్నందున ఎటువంటి పరిస్థితులలోనైనా ఉక్రెయిన్‌కు మద్దతునివ్వాలని నాటో దేశాలు వాదిస్తున్నాయి. అయితే రష్యా అలాంటిదేమీ లేదని నిరూపించిందని మైయర్స్ అన్నాడు. రష్యా సైనిక ఎత్తుగడలు ఒక దేశాన్ని ఆక్రమించటానికి ఉద్దేశింపబడినట్టుగా లేవని, పుతిన్‌కు కావలసింది ఉక్రెయిన్ నాటోలో చేరకుండా చూడటమేనని ఆయన యుఎస్ఏ టుడేకి చెప్పారు.

అనేక నెలలపాటు అన్నివిధాలుగా ఉక్రెయిన్ సైన్యాన్ని సంసిద్ధం చేశాక జూన్ లో మొదలైన ఎదురుదాడిని తిప్పికొట్టే క్రమంలో రష్యా చేతుల్లో ఉక్రెయిన్ సైనికులు వేలాదిమంది హతులవుతున్నప్పటికీ, పశ్చిమ దేశాలు సరఫరా చేసిన ఆయుధాలు ధ్వంసం అవుతున్నప్పటికీ అమెరికా రక్షణ అధికారులు ఉక్రెయిన్ రష్యాను ఓడించగలదని బీరాలు పలకటం ఆపటంలేదు.

పరిస్థితిలో అనిశ్చితి ఏమీలేదని అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ ఒక పత్రికా సమా వేశంలో చెప్పారు. అయితే ఉక్రెయిన్ సైన్యం 'అనుకున్నంత వేగంగా, అనుకున్నంత దూరం' వెళ్ళటం లేదని ఆయన అన్నాడు.

మహారాష్ట్ర అతలాకుతలం

- రెడ్ అలెర్ట్ జారీ

ముంబయి: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మహారాష్ట్ర అతలాకుతలం అవుతోంది. రాజధాని ముంబయితో పాటు పూణె, నాగ్‌పూర్, షోలాపూర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. గడిచిన 24 గంటల్లో ముంబయి శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. శుక్రవారం కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నదని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని బీఎంసీ హెచ్చరించింది. గత 24 గంటల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో 153.5 మి.మీ, బైకుల్లాలో 119 మి.మీ, బాంద్రాలో 106 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండి అధికారులు తెలిపారు.

'వందేభారత్'లో ఫుడ్ ఆర్డర్..

- ప్రయాణికుడు షాక్

భోపాల్ : వందేభారత్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తికి ఇటీవల షాకింగ్ అనుభవం ఎదురైంది. రైల్లో తనకు ఇచ్చిన చపాతీల్లో బొద్దింక కనబడటంతో తీవ్ర ఆగ్రహానికి గురైన అతడు సోషల్ మీడియాలో ఐఆర్‌సీటీసీకి ఫిర్యాదు చేశాడు. జూలై 24న భోపాల్ నుంచి గ్వాలియర్ వెళుతున్న రైల్లో ఈ ఘటన వెలుగు చూసింది. తనకిచ్చిన ఆహారం పార్శిల్‌లోని చపాతీపై బొద్దింకను సుబోధ్ పహలాజన్ గుర్తించాడు. వెంటనే దాన్ని ఫొటో తీసి నెట్టింట్లో షేర్ చేస్తూ ఐఆర్సీటీసీకి ఫిర్యాదు చేశారు. "వందేభారత్ రైల్లో నాకు ఇచ్చిన ఫుడ్‌లో బొద్దింక కనిపించింది" అని ట్వీట్ చేశారు. ఈ ఫిర్యాదుపై రైల్వే శాఖ వెంటనే స్పందించింది. ప్రయాణికుడికి క్షమాపణలు చెప్పిన రైల్వే శాఖ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. పీఎన్ఆర్ నెంబర్, ఇతర వివరాలను నేరుగా మెసేజ్ చేస్తే తగు చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

రాత్రికి రాత్రి లక్షాధికారులైన పదకొండు మంది మహిళలు..

తిరువనంతపురం : కేరళకు చెందిన పదకొండు మంది మహిళలను అదృష్టం అనూహ్యంగా వరించింది. రాత్రికి రాత్రి వారందరూ లక్షాధి కారులయ్యారు. రూ.250ల లాటరీ టిక్కెట్టును వీరు కొనుగోలుచేయగా... రూ.10 కోట్లు గెలుచుకున్నారు. పరప్పనన్‌గడీ మున్సిపాలిటీకి చెందిన హరిత కర్మ సేనకు చెందిన ఈ మహిళలు స్థానికంగా నాన్ బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ ప్లాంట్‌కు తరలిస్తుంటారు. అలా వచ్చే కొద్ది పాటి ఆదాయమే వారి జీవనాధారం, వారి కుటుంబాలకున్న ఏకైక ఆదాయ వనరు. ఇటీవల టిక్కెట్టు కొనుక్కునే సమయానికి వారి వద్ద కనీసం పాతిక రూపాయలు కూడా లేని పరిస్థితి. దీంతో, కొందరు అప్పు చేసి మరీ మొత్తం రూ.250తో ఓ లాటరీ టిక్కెట్టు కొనుక్కున్నారు. బుధవారం కేరళ లాటరీ డిపార్టుమెంటు లాటరీ నిర్వహించగా వీరికి రూ.10 కోట్ల విలువైన మాననూన్ బంపర్ లాటరీ దక్కింది. దీంతో, ఆ మహిళల ఆనందానికి అంతేలేకుండా పోయింది. తాము జీవితంలో చాలా కష్టాలు పడుతున్నామనీ, ఈ డబ్బుతో కొంతమేర సమస్యలు తీరుతాయని హర్షం వ్యక్తం చేశారు.

పడవ బోల్తా పడి 30 మంది మృతి

ఫిలిప్పైన్స్ : ఫిలిప్పైన్స్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 30 మంది దుర్మరణం చెందారు. రైజాల్ ప్రావిన్స్‌లో ఓ ప్రయాణికుల పడవ బోల్తా పడటంతో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదంలో మరో 40 మందిని సహాయక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. తుపాను గాలులకు పడవ ఊగిపోయిందనీ, ఈ క్రమంలో భయపడిన ప్రయాణికులు.. పడవలో ఓ వైపుకు రావడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఘటన సమయంలో పడవలో ఎంతమంది ఉన్నారనేది తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గురైన పడవ ఫిలిప్పైన్స్‌లోని అతిపెద్ద సరస్సు లాగునాలో ప్రయాణిస్తోంది. గురువారం బినన్గొనన్ నుంచి తాలిమ్ ద్వీపానికి ఈ పడవ బయలుదేరింది. అయితే, ఫిలిప్పైన్స్ తీరంలో ఇప్పటికే డోక్సురి అనే టైఫున్ అల్లకల్లోలం సష్టిస్తోంది. ఫలితంగా బలమైన గాలులు వీస్తున్నాయి.

సిరియాలో భారీ బాంబు పేలుడు..

- పలువురి మృతి

డమాస్కస్ : సిరియా రాజధాని డమాస్కస్ బాంబు పేలుడుతో దద్దరిల్లింది. సయ్యదా జీనాబ్ ప్రార్థనా మందిరం బయట జరిగిన ఈ దాడిలో పలువురు మృతి చెందగా అనేకమంది గాయపడ్డారు. పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్టు ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. పేలుడు సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించాయి. సహాయక కార్యక్రమాలు చేపట్టాయి. పేలుడులో ఎంతమంది మరణించారన్న దానిపై కచ్చితమైన సమాచారం లేదు. ప్రార్థనా మందిరం వద్ద పేలుడు జరగడం ఈ వారంలో ఇది రెండోసారి. తాజా పేలుడుకు ఇప్పటి వరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించలేదు.

పూణె ఎక్స్‌ప్రెస్ హైవేపై విరిగిపడిన కొండచరియలు

ముంబయి : భారీ వర్షాలతో మహారాష్ట్ర రాజధాని ముంబై తడిసిముద్దవుతున్నది. మహారాష్ట్రతో పాటు గుజరాత్‌లోనూ కుండపోతతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఇక ముంబయి - పూణె ఎక్స్‌ప్రెస్ వే కంషెట్ టన్నెల్ వద్ద గురువారం రాత్రి కొండచరియలు విరిగిపడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు శిథిలాలను తొలగిస్తున్నారు. ముంబయిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రహదారులు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొరుగున థానే, రాయ్‌గఢ్ జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదవుతున్నది.

హయర్ ఆఫీసులపై ఐటీ దాడులు

న్యూఢిల్లీ: చైనాకు చెందిన ప్రముఖ గృహోపకరణాల తయారీ సంస్థ హయర్ కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేస్తున్నారు. ఢిల్లీ, ముంబయి, నోయిడా, పూణెతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న ఇతర ప్రాంతాల్లోని హయర్ ఆఫీసుల్లో తనిఖీలు చేస్తున్నారు. చైనాకు చెందిన ఈ సంస్థ పెద్ద మొత్తంలో పన్నులు ఎగ్గొడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కంపెనీ కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

మరో ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

శ్రీహరికోట : చంద్రయాన్-3 ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టిన భారత అంతరిక్ష పరిశధనా సంస్థ ఇస్రో ఇప్పుడు మరో ప్రయోగానికి సిద్ధమవుతున్నది. ఈ నెల 30వ తేదీ ఉదయం 6.30 గంటలకు పీఎస్ఎల్‌వీ-సీ56ను ప్రయోగించనున్నది. ఈ ప్రయోగం ద్వారా 422 కిలోల బరువు కలిగిన ఏడు సింగపూర్‌కు చెందిన ఉపగ్రహాలను ఇస్రో రోదసిలోకి ప్రయోగించనున్నది. ఇప్పటికే అన్ని దశలను అనుసంధానం చేసి పూర్తి స్థాయి రాకెట్‌ను మొబైల్ సర్వీస్ టవర్ వద్దకు తీసుకొచ్చారు. రాకెట్ శిఖర భాగాన ఏడు శాటిలైట్లను అమర్చి, హీట్ షీల్డ్ ను క్లోజ్ చేసే ప్రక్రియను పూర్తి చేశారు.

ఉక్రెయిన్ గోధుమల ఎగుమతులకు సబ్సిడీ ఇవ్వలేం

- చేతులెత్తేసిన యురోపియన్ యూనియన్

బ్రస్సెల్స్ : ఉక్రెయిన్ గోధుమల ఎగుమతులకు సబ్సిడీ ఇవ్వడానికి యురోపియన్ కమిషన్ తిరస్కరించింది. తమ వద్ద అంత డబ్బు లేదని తెలిపింది. అయితే ఈ ఆలోచనను కొంతమంది ఇయు సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. రష్యాపై యుద్ధం జరుపుతున్న ఉక్రెయిన్‌కు మద్దతుగా ఉక్రెయిన్ ఉత్పత్తులపై టారిఫ్‌లను, కోటాలను ఇయు గతేడాది తొలగించింది. ఉక్రెయిన్ గోధుమలను నల్ల సముద్రం గుండా తీసుకెళ్లే వాణిజ్యపరమైన నౌకలకు భద్రతాపరమైన హామీలివ్వడానికి గతేడాది జులైలో రష్యా అంగీకరించింది. కానీ ఈ నెల ప్రారంభంలో ఈ ఒప్పందం కుప్పకూలింది. తమ స్వంత ఆహార, ఎరువుల వాణిజ్యంపై ఆంక్షల విషయంలో రష్యాకు ముందుగా హామీ ఇచ్చిన రీతిలో ఉపశమనం లభించకపోవడంతో ఒప్పందం అమలును నిలుపుచేసినట్లు ప్రకటించింది.